Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 10 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, సోమవారం 06-01-2025 పేజీలు : 12 వెల : 2/-



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా “సత్యమేవ జయతే” తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375




## జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోంది

- ఏ రంగంలో ఎంత ఎత్తుకు ఎదిగినా సొంత భాషను మర్చిపోరాదని సూచన
- ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణను తీర్చిదిద్దుతాం
- తెలంగాణ-ఏపీ కలిసి ప్రపంచంతో పోటీ పడాలి
- హైదరాబాదులో ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** హైదరాబాదులో జరుగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ మహాసభలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. దేశంలో హిందీ తర్వాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగు అని పేర్కొన్నారు. తెలుగుభాష ఉనికిని, మనుగడను, మన సంప్రదాయాన్ని కోల్పోకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోందని, ఈ విషయంలో అందరూ ఆలోచించాలని అన్నారు. “గతంలో దేశ రాజకీయాల్లో ఎందరో తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారు. నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, కాకా వెంకటస్వామి, జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు వంటి నేతలు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు.

రాజకీయం, సినీ, వాణిజ్య రంగాల్లో రాణించినప్పటికీ మన భాషను మర్చిపోరాదు. పరభాషా జ్ఞానం సంపాదిస్తే మంచిదే... కానీ సొంత భాషను గౌరవించాలి. తెలుగు భాషను గౌరవించే క్రమంలో, ఇటీవల రైతు రుణమాఫీ జీవోను తెలుగులోనే ఇచ్చాం. అలాగే, న్యాయస్థానాల్లో తీర్పుల ప్రతులు తెలుగులో ఉంటే ఎంతోమందికి ఉపయుక్తంగా ఉంటుంది” అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. “తెలంగాణ, ఏపీ... రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు వెళ్లాలి. తెలంగాణ రైజింగ్ నినాదంతో, అభివృద్ధి ప్రణాళికలతో తెలంగాణలో ముందుకు వెళుతున్నాం. ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. విదేశాల్లో స్థిరపడిన తెలుగువారు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. పెట్టుబడులతో వచ్చేవారికి సింగిల్ విండో అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది” అని వివరించారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ప్రపంచ తెలుగు సమాఖ్య సదస్సు ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మొదటి ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాద్‌లో నిర్వహిస్తే 12వ మహాసభలు హైదరాబాద్‌లోనిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. నందమూరి తారకరావు గారి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ సంస్థ చాలా గొప్పదన్నారు. విదేశాలకు వెళ్లిన వారంతా ఒకే వేదికపైకి రావడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగు రెండో స్థానంలో ఉందని సీఎం రేవంత్ అన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశాల్లో 18 కోట్ల మంది తెలుగు వారున్నారు అని అన్నారు. ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోవిడ్ సమయంలో తెలుగు వారి సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసిపోయిందని వివరించారు. నేడు జాతీయ రాజకీయాల్లోనూ తెలుగువారి పాత్ర ఎంతో కీలకమైందన్నారు. రాజీవ్ గాంధీ తన ప్రధానిగా ఉన్న సమయంలో భారతదేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేశారు. చంద్రబాబు ఐటీని మన తెలుగువారికి తీసుకొచ్చి అభివృద్ధికి తోడ్పడ్డారు అని పేర్కొన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు పరస్పరం

మిగతా 2లో



## బిజెపి ఢిల్లీలో అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగవు

- అవినీతిని పార్టీ నిర్మూలిస్తుంది
- కేంద్రంపై పోరుతో ఢిల్లీ ఆప్ ప్రభుత్వం ఒక దశాబ్దాన్ని వ్యర్థం చేసింది
- భావి నగరంగా దేశ రాజధానిని మార్చే అవకాశం బిజెపికి ఇవ్వండి
- ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

**న్యూఢిల్లీ :** ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం కేంద్రంపై పోరుతో ఒక దశాబ్దాన్ని వ్యర్థం చేసిందని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఆరోపించారు. దేశ రాజధానిని భవిష్యత్ నగరంగా మార్చే అవకాశాన్ని బిజెపికి ఇవ్వాలని ప్రజలకు ప్రధాని మోడీ విజ్ఞప్తి చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చినట్లయితే సార్వత్రిక సంక్షేమ పథకం దేనినీ ఆపివేయదని కూడా ప్రధాని హామీ ఇచ్చారు. అయితే, ఆ పథకాల అమలులో అవినీతిని పార్టీ ప్రభుత్వం నిర్మూలిస్తుందని మోడీ స్పష్టం చేశారు. రోహిణి ప్రాంతంలో ఒక ర్యాలీలో ప్రసంగించిన మోడీ ఆప్ ప్రభుత్వాన్ని ఢిల్లీకి వాటిల్లిన ‘ఆపద’గా అభివర్ణించారు. బిజెపి మార్పును తీసుకువస్తుందని ఆయన ప్రకటించారు. ‘ఢిల్లీలో ఈ ఆపద నుంచి విముక్తి కలిగినప్పుడే డబుల్ ఇంజన్ అభివృద్ధి చోటు చేసుకుంటుంది’ అని మోడీ అన్నారు. కేంద్రం ఢిల్లీలో రహదారులను అభివృద్ధి చేస్తోందని, మెట్రో నెట్‌వర్క్‌ను విస్తరిస్తోందని, నమో భారత్

మిగతా 2లో



## చలి వణికిస్తుండటంతో మళ్లీ జ్వరాలు

- పెరుగుతున్న జలుబు, దగ్గు జ్వరాలు,
- ఇన్ఫ్లుయెంజా బాధితులు
- ఆసుపత్రులకు క్యూ కడుతున్న జనం
- పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో చలి తీవ్రత మళ్లీ పెరుగుతోంది. హైదరాబాద్ సహా నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో ఇంకా తగ్గే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ చెబుతోంది. వాతావరణంలో మార్పులు.. చలి తీవ్రత వల్ల రాష్ట్రంలో మళ్లీ జలుబు, దగ్గు జ్వరాలు, సీజనల్ ఇన్ఫ్లుయెంజా కేసులతో బాధితులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. గతం కొన్ని రోజులుగా ఎక్కడ చూసినా దగ్గు, జలుబు, తుమ్ములు, ఫ్లూ సమస్యలతో బాధపడుతున్నవారే ఎక్కువగా కనిపిస్తున్నారు. రాష్ట్రంలో క్రమంగా చలి పెరుగుతుంటే, మరోవైపు జ్వరాలు దడపుటిస్తున్నాయి. ఇక్కడా, అక్కడా అని తేడా లేకుండా ఇంటింటా జ్వరాలతో జనం సతమతమవుతున్నారు. ఇంట్లో ఒకరికి జ్వరం వస్తే కుటుంబ సభ్యులందరినీ చుట్టుముట్టేస్తోంది. చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా,

మిగతా 2లో

## అంతర్జాతీయ విద్యార్థులకు 2 ప్రత్యేక కేటగరీ వీసాలు

- ఇస్టూడెంట్ వీసా, ఇస్టూడెంట్ఎక్స్ వీసాలు ప్రారంభించిన ప్రభుత్వం





**న్యూఢిల్లీ :** దేశంలోని విద్యా సంస్థల్లో ఉన్నత విద్య అభ్యసించాలని భావిస్తున్న అంతర్జాతీయ విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం రెండు ప్రత్యేక కేటగరీ వీసాలు ప్రారంభించింది. ‘ఇస్టూడెంట్ వీసా’ను, ‘ఇస్టూడెంట్ఎక్స్’ వీసాను కేంద్ర హెూమ్ మంత్రిత్వశాఖ ప్రవేశపెట్టిందని, అభ్యర్థులు అందరూ ప్రభుత్వం ప్రారంభించిన ‘స్టడీ ఇన్ ఇండియా’ (ఎస్ఐఐ) పోర్టల్‌ను ఉపయోగించవలసి ఉంటుందని అధికారులు తెలియజేశారు. ఎస్ఐఐ పోర్టల్‌లో నమోదు చేసుకున్న అర్హులైన విదేశీ విద్యార్థులు ఇవిద్యార్థి వీసా సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చునని, ఇవిద్యార్థి వీసాలు ఉన్నవారిపై ఆధారపడినవారికి ఇవిద్యార్థిఎక్స్’ వీసా ఆఫర్ చేస్తున్నారని వారు తెలిపారు. భారత్‌లో

మిగతా 2లో

## లాలూ ఆఫర్‌ను లెక్క చేయని నితీశ్

- పొరపాటున ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్నా: జెడి (యు) సుప్రీమో వ్యాఖ్య



**పాట్నా :** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆదివారం తన బద్ధ శత్రువు లాలూ ప్రసాద్ యాదవ్ సారథ్యంలోని ఆర్‌జెడి ఆఫర్‌ను అలక్ష్యం చేశారు. ‘అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయని’ ప్రతిపక్షంతో ‘పొరపాటున’ పొత్తులు పెట్టుకున్నానని నితీశ్ వ్యాఖ్యానించారు. బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎలో తిరిగి చేరిన తమ పూర్వపు మిత్ర పక్షానికి ఆర్‌జెడి తన ‘తలుపులు బార్లా తెరచి ఉంచింది’ అని బీహార్ మాజీ ముఖ్యమంత్రి కూడా అయిన లాలూ ప్రసాద్ ప్రకటించిన కొన్ని రోజుల తరువాత జెడి (యు)

మిగతా 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- నలుగురు మావోయిస్టులు మృతి-
- కొనసాగుతున్న గాలింపు చర్యలు..
- మావోయిస్ట్‌ల ఏరివేత దిశగా..



2



## అమెరికాపై పంజా విసరనున్న ‘ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర మంచు తుపాను’

- భారీ మంచు తుపాను ముంగిట అమెరికా
- వారం రోజుల పాటు తుపాను కొనసాగుతుందన్న వాతావరణ సంస్థలు
- దాదాపు 6 కోట్ల మందిపై ప్రభావం
- అమెరికాలోని పలు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ

2

## గుండె కోతగా రైతు భరోసా - ఇది కాంగ్రెస్ నయ వంచన : హరీశ్ రావు

2

**సత్యమేవ జయతే బార్‌కోడ్**

మిగతా 2లో

# జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లుతోంది: సీఎం రేవంత్ రెడ్డి






పోటీ పడటం కాదని.. రెండు రాష్ట్రాలు కలిసి ప్రపంచంతో పోటీ పడాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తెలుగు రాష్ట్రాలు కూర్చుని మాట్లాడుకుందాం. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను కూడా చర్చించి పరిష్కరించుకుంటుంటాం.. అలాంటిది రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు పరిష్కరించుకోలేమా అని అన్నారు. గతంలో దేశ రాజకీయాల్లో ఎంతోమంది తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారని, నీలం సంజీవరెడ్డి గారు, పీవీ నరసింహారావు గారు, ఎన్టీఆర్ గారు, కాకా వెంకటస్వామి గారు, జైపాల్ రెడ్డి గారు, వెంకయ్య నాయుడు గారి లాంటి వారు ఆనాడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర వహించారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు గుర్తుచేశారు. రాజకీయం, సినీ, వాణిజ్య రంగాల్లో ఎంతస్థాయిలో రాణించినప్పటికీ మన భాషను మరిచిపోవద్దని, పరభాషా జ్ఞానం సంపాదించాలి కానీ, మన భాషను గౌరవించాలని అన్నారు.
తెలుగు భాషను గౌరవిస్తూ ఈ మధ్య కాలంలో రైతులు రుణమాఫీ విషయంలో జీవోను తెలుగులో ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ జీవోలను తెలుగులో ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయస్థానాల్లోనూ తీర్పు ప్రతులు తెలుగులో ఉంటే ఎంతోమందికి ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. హైదరాబాద్ నగరానికి మౌలిక సదుపాయాల కల్పనలో గతంలో చంద్రబాబు నాయుడు గారు, వైఎస్ రాజశేఖర రెడ్డి గారి లాంటి ముఖ్యమంత్రులు చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ, తెలంగాణ రైజింగ్ నినాదంతో 2050 అభివృద్ధి ప్రణాళికలతో తెలంగాణలో ముందుకు వెళుతున్నామని, ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వివిధ దేశాల్లో స్థిరపడిన తెలుగువారు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. పెట్టుబడులకు సింగిల్ విండో పర్మిషన్స్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు. ఈ సదస్సులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారు, సమాఖ్య అధ్యక్షురాలు వీఎల్ ఇందిరా దత్ గారు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# బిజెపి ఢిల్లీలో అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగవు

ప్రాంతీయ సత్వర రవాణా వ్యవస్థను ప్రారంభిస్తున్నదని, భారీ ఆసుపత్రులను నడుపుతోందని ప్రధాని తెలియజేశారు. 'అయితే. ఏదైనా మెట్రో స్టేషన్‌లో నుంచి మీరు బయటకు అడుగు పెట్టిన మరుక్షణం గుంతల రోడ్లను, పొంగి ప్రవహిస్తున్న మురుగు నీటిని చూస్తారు. కొన్ని ప్రాంతాలు ఎటువంటివి అంటే తుదకు క్యాబ్, ఆటో డ్రైవర్లు కూడా సుదీర్ఘ ట్రాఫిక్ జామ్‌ల కారణంగా తమ వాహనాలు నడపడానికి నిరాకరిస్తుంటారు' అని ఆయన చెప్పారు. 'గడచిన పది సంవత్సరాల్లో ఢిల్లీ ఒక ఆపదకు తక్కువ కాని రాష్ట్ర ప్రభుత్వాన్ని చూసింది.ఢిల్లీ వాసులు దీనిని గ్రహించారు. 'ఆపదను సహించబోం, మార్పు తీసుకువస్తాం' అనే నినాదం మాత్రమే ఢిల్లీలో ప్రతిధ్వనిస్తోంది' అని మోడీ చెప్పారు. ఢిల్లీ ప్రజలు కొవిడ్ 19తో సతమతం అవుతున్నప్పుడు, ఆక్సిజన్, మందుల కోసం తంటాలు పడుతున్నప్పుడు 'ఆపద జనం' దృష్టి అంతా తమ 'అద్దాల మేడ' నిర్మాణంపైనే ఉందని ప్రధాని విమర్శించారు. 'వారు అద్దాల మేడ కోసం భారీ బడ్జెట్ పెట్టారు. ఇది వారి నిజం%డ% వారికి ఢిల్లీ ప్రజల గురించి పట్టదు. అందుకే మొత్తం ఢిల్లీ ఇప్పుడు 'మేము ఆపదను సహించబోం, మార్పు తీసుకువస్తాం' అని చెబుతోంది' అని మోడీ పేర్కొన్నారు. తాము అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వం కొనసాగించబోదని ఆప్ జనంలో భయాన్ని సృష్టిస్తున్నదని కూడా మోడీ ఆరోపించారు.
ఆప్ ప్రభుత్వం నిలిపివేసిన కేంద్ర పథకాలను రెట్టించిన శక్తితో బిజెపి కొత్త ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. 'మనం 21వ శతాబ్దంలో ఉన్నాం, 25 సంవత్సరాలు గడిచాయి. రెండు మూడు తరాల వారు తమ యౌవనంలోకి ప్రవేశించారు. తదుపరి 25 సంవత్సరాలు ఢిల్లీకి ఎంతో ముఖ్యమైనవి. తదుపరి 25 సంవత్సరాలు భారత్ వారి కళ్ల ముందే అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవించడం చూస్తారు. ఈ ప్రస్థానంలో మన అందరికీ పాత్ర ఉంటుంది' అని మోడీ అన్నారు. దేశ రాజధాని ఈ మహత్తర ప్రస్థానంలో భాగం కావాలని ఆయన అన్నారు. 'ఢిల్లీలో ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఆశీర్వదించారు, ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఆశీర్వదించనున్నారు. ఢిల్లీ హృదయాన్ని గెలవడానికి, ఆపద నుంచి విముక్తం చేయడానికి ఇదిసువర్ణావకాశం' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

# చలి వణికిస్తుండటంతో మళ్లీ జ్వరాలు

సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.
ఛెస్ట్, ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ఆస్పత్రుల ఓపీ విభాగానికి వచ్చే రోగుల్లో సీజన్‌కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయి. చిన్నారులపై చలి తీవ్ర ప్రభావం చూపిస్తుందని చిన్న పిల్లల వైద్యులు తెలిపారు. నీలోఫర్ సహా ఇతర పెడియాట్రిక్ విభాగాలకు వచ్చే ఓపి క్రమంగా పెరుగుతోంది.
**అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు..** వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.
వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.
**అస్తమా ఉంటే అవస్థే..** అస్తమా, న్యుమోనియా, సిఒపిడి, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఎసి గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.
**గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి...**
చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలని, మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దని, పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలని, గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలని, చలిగాలి ఉన్న సమయంలో పిల్లలు, వృద్ధులు బయట తిరగొద్దని పేర్కొంటున్నారు.
**నీరు వేడిచేసి తాగాలి..** శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలని, వెచ్చని దుస్తులు, శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దని, గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలని, ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముందని పేర్కొంటున్నారు. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దని, వేడి ఆహారం తీసుకోవాలని చెబుతున్నారు. ఇఎన్‌టి సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలని సూచిస్తున్నారు.
**జాగ్రత్తలు పాటిస్తే మేలు..** చలి కాలంలో ఆహారం, తాగే నీటి ద్వారా అంటువ్యాధులు సోకే ప్రమాదం ఎక్కువ. కాబట్టి వేడిగా ఉన్నప్పుడే ఆహారం తీసుకోవాలి. ఈ కాలంలో గోరువెచ్చని నీటిని తాగడం మంచిది. చిన్న పిల్లలపై న్యుమోనియా, ఇతర శ్వాసకోశ వ్యాధులు దాడిచేస్తాయి. నెలలు నిండని శిశువులు, అప్పుడే పుట్టిన పిల్లలను తరచూ తాకే తల్లిదండ్రులు లేదా ఇతరులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి. చేతులను సబ్బుతో కడుక్కున్న తర్వాతే పట్టుకోవాలి.
ఈ కాలంలో పొగమంచు ఎక్కువ. కాలుష్య కారకాలు గాలిలో ఎక్కువ సమయం ఉంటాయి. ఈ కారణంగా ఉదయపు నడకకు వెళ్లే వారు శ్వాసకోశ వ్యాధుల బారినపడే అవకాశాలుంటాయి. ఎండ వచ్చాక లేదా సాయంత్రం సమయాల్లో వ్యాయామం మంచిది. పిల్లలను బడికి పంపే సమయంలో ఉన్ని దుస్తులు ధరింపజేయాలి. కాచి చల్లార్చిన నీరు, పరిశుభ్రమైన ఆహారం అందించాలి.వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్నవారు, మధుమేహం, క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, అవయవ మార్పిడి చేయించుకున్న వారు చలి కాలంలో త్వరగా ఇన్‌ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఉంది. ఇలాంటి వారు వైద్యుల సలహాతో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

## అమెరికాపై పంజా విసరనున్న 'ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర మంచు తుపాను'

అమెరికాపై భారీ మంచు తుపాను పంజా విసరనుందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. ఇది ఈ దశాబ్దంలోనే అతి తీవ్ర మంచు తుపాను అని, దీని ప్రభావం 15 రాష్ట్రాలపై ఉంటుందని భావిస్తున్నారు. దాదాపు 6 కోట్ల మంది ప్రజలు ఈ ప్రమాదకర మంచు తుపాను బారినపడే అవకాశాలున్నట్టు అంచనా. దీని తీవ్రత వారం రోజుల పాటు ఉండొచ్చని ప్రైవేటు వాతావరణ సంస్థ ఆక్యువెదర్ వెల్లడించింది. 2011 తర్వాత అమెరికాలో ఇంతటి శీతల వాతావరణం ఏర్పడడం మళ్లీ ఇదే ప్రథమం అని పేర్కొంది. వాతావరణ సంస్థల హెచ్చరికలతో అమెరికాలోని పలు రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయి. కాన్సాస్, ఆర్కాన్సాస్, కెంటకీ, వర్జీనియా రాష్ట్రాల్లో ఇప్పటికే అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మిసిసిపి, ఫ్లోరిడా, ఫిలడెల్ఫియా మేరీల్యాండ్, వాషింగ్టన్, బాల్టిమోర్ ప్రభుత్వాలు కూడా మంచు తుపానుపై అప్రమత్తత ప్రకటించాయి.
25 సెంటిమీటర్ల మేర మంచు కురిసే అవకాశం ఉండడంతో రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వాతావరణ సంస్థలు తెలిపాయి. భారీ స్థాయిలో మంచు, వర్షం, అత్యంత కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోతాయని వివరించాయి.
ఈ మంచు తుపాను మధ్య అమెరికాలో మొదలవుతుందని, తూర్పు దిశగా పయనిస్తుందని అమెరికా జాతీయ వాతావరణ సంస్థ (ఎన్ డబ్ల్యూఎస్) వెల్లడించింది. మిస్సోరీ నుంచి సెంట్రల్ అట్లాంటిక్ వరకు విస్తరించి అత్యంత తీవ్ర మంచు తుపానుగా మారుతుందని పేర్కొంది.

# లాలూ ఆఫర్‌ను లెక్క చేయని నితీశ్

సుప్రీమో నితీశ్ ఆ వ్యాఖ్య చేశారు. రాష్ట్ర వ్యాప్త ప్రగతి యాత్రలో భాగంగా ఉత్తర బీహార్ జిల్లా ముజఫర్‌పూర్‌లో విలేకరులతో నితీశ్ మాట్లాడుతూ, 'మాకు ముందు అధికారంలో ఉన్నవారు ఏదైనా చేశారా? జనం సూర్యాస్తమయం తరువాత తమ ఇళ్లలో నుంచి బయటకు రావడానికి భయపడుతుండేవారు.రెండు సార్లు వారితో పొత్తు పెట్టుకోవడం ద్వారా నేను పొరపాటు చేశాను' అని పేర్కొన్నారు. 'అప్పట్లో మహిళల స్థితి ఎలా ఉండేది? ఇప్పుడు మీరు ఈ స్వయంసహాయక బృందాలను చూడగలరు. ఈ బృందాలకు జీవిక అని పేరు పెట్టాం. కేంద్రం మా మోడల్‌ను అనుసరించి అజీవిక అని నామకరణం చేసింది. ఇంతకు ముందు అటువంటి దృఢవిశ్వాసం ఉన్న గ్రామీణ మహిళలను మీరు చూశారా?' అని రాష్ట్రానికి దీర్ఘ కాలంగా సిఎంగా ఉన్న నితీశ్ అన్నారు. అయితే, లాలూ ఆఫర్‌పూ ప్రశ్నలకు నితీశ్ సమాధానం ఇవ్వలేదు.
లాలూ ఆఫర్‌ను ఆయన కుమారుడు, వారసుడు తేజస్వి యాదవ్ తేలికగా తీసిపారేయగా, మిత్ర పక్షం కాంగ్రెస్ ఆమోదించింది. ఒక సంవత్సరం లోపే జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా నితీశ్‌ను కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ప్రతిపాదించిన నేపథ్యంలో లాలూ ఆ ఆఫర్ ఇచ్చారు. కాగా, రాష్ట్ర బిజెపి నాయకులు కూడా 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ 'ముఖ్యమంత్రి' అభ్యర్థి జెడి (యు) అధ్యక్షుడు నితీశ్ అనే సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా మెజారిటీ సాధించలేకపోయిన బిజెపి కేంద్రంలో అధికారంలో కొనసాగడానికి జెడి (యు), ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టిడిపి వంటి మిత్ర పక్షాలపై ఆధారపడుతోంది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత కొనసాగుతోంది. బస్తర్ రీజియన్‌లో భద్రతబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు నక్సలైట్లు చనిపోయారు. జిల్లా రిజర్వ్ గార్డు దళానికి చెందిన ఒక హెడ్‌కానిస్టేబుల్ కూడా ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు పోలీసులు తెలిపారు. నారాయణపుర్, దంతేవాడ జిల్లా సరిహద్దుల్లోని దక్షిణ అబుజ్‌మడ్లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం భద్రతా దళాల జాయింట్ టీమ్ కూంబింగ్ చేపట్టింది. ఈ సమయంలోనే మావోయిస్టులు, పోలీసులపైకి కాల్పులకు పాల్పడ్డారు. దీనితో భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపి, నలుగురు మావోయిస్టులను హతమార్చినట్లు పోలీసులు తెలిపారు.
ఈ ఎదురు కాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ)కి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్ కూడా మృతి చెందినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలోని ఏకే-47 రైఫిల్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్), సహా పలు ఆటోమేటిక్ ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. అందుకే వారిని తుదముట్టించేందుకు భద్రతా దళాలు స్పెషల్ ఆపరేషన్స్ చేపట్టాయి. అందులో భాగంగానే భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. నవంబర్‌లోనూ సుక్మా జిల్లాలో జరిగిన భారీ ఎన్కౌంటర్లో పది మంది మావోయిస్టులు మృతిచెందారు. ఆటోమేటిక్ రైఫిల్స్ సహా పలు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదే నెలలో నారాయణపుర్‌లోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, జవాన్లకు మధ్య జరిగిన ఎదురకాల్పుల్లో ఐదుగురు నక్సలైట్లు హతమయ్యారు.
2026 నాటికి మావోయిస్టు రహిత దేశంగా భారత్..భారతదేశంలో మావోయిస్ట్‌లను పూర్తిగా అంతమొందించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది.
'మావోయిస్టు తీవ్రవాదం తుది దశకు చేరుకుందని, 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత దేశంగా మారుతుందని' కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా గతంలో పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ వ్యూహం వల్లే మావోస్టుల తీవ్రవాదం హింస 72 శాతానికి తగ్గిందని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టినట్లు అమిత్ షా తెలిపారు.





## విద్యార్థుల కోసం నిరాహార దీక్ష చేస్తున్న నేత.. ప్రశాంత్ కిశోర్ వ్యానిటీ వ్యాన్ షాక్ అవ్వాల్సిందే..!

ప్రశాంత్ కిషోర్ నిరవధిక నిరాహారదీక్ష మధ్య, నిరసన ప్రదేశంలో అతని లగ్జరీ వ్యానిటీ వ్యాన్ పార్క్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి, దాని ఉనికి గురించి సోషల్ మీడియాలో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అయితే రాజకీయ ప్రత్యర్థులు కిషోర్ పరువు తీసేందుకు వ్యానిటీ వ్యాన్‌ను ఉపయోగించుకుంటున్నారని జన్ సూరజ్ పార్టీ అధికార ప్రతినిధి వివేక్ ఆరోపించారు. న్యాయం కోసం విద్యార్థుల డిమాండ్‌లపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.%బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల వ్యూహకర్త-రాజకీయవేత్త ప్రశాంత్ కిషోర్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ఆయన విలాసవంతమైన వ్యానిటీ వ్యాన్ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో గాంధీ విగ్రహం కింద ప్రశాంత్ కిషోర్ నిరాహార దీక్ష చేస్తున్న చిత్రాలలో, అతని వెనుక ఒక వ్యానిటీ వ్యాన్ నిలబడి ఉంది. ఈ వ్యానిటీ వ్యాన్ ధర కోటి రూపాయలు పలుకుతుండడంతో సామాన్యుల్లో ఉత్సుకతతో పాటు చర్చనీయాంశంగా మారింది.జన్ సూరాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కిషోర్ పాట్నాలోని గాంధీ మైదాన్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం కింద కూర్చొని గురువారం నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. డిసెంబర్ 13న జరిగిన బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్‌సి) పరీక్షలో పేపర్ లీక్ అయిందన్న ఆరోపణల నేపథ్యంలో అనేక మంది విద్యార్థుల మద్దతుతో ఈ నిరసన చేపట్టారు. కిషోర్ నిరవధిక నిరాహారదీక్ష మధ్య, నిరసన ప్రదేశంలో అతని లగ్జరీ వ్యానిటీ వ్యాన్ పార్క్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి, దాని ఉనికి గురించి సోషల్ మీడియాలో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గాంధీ విగ్రహం వెనుక పార్క్ చేసిన కోట్ల విలువైన వ్యానిటీ వ్యాన్‌లో 5 స్టార్ హోటల్‌లా అన్ని సౌకర్యాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇందులో సౌకర్యవంతమైన బెడ్, సోఫా సెట్లు, బాత్‌రూమ్‌లు, వై-ఫై, హైటెక్ సౌకర్యాలు ఉన్నాయి. వ్యానిటీ వ్యాన్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది దీనిని డాంబిక,అనవసరమైన ఆడంబరంగా భావిస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ ఈ వ్యానిటీ వ్యాన్‌లో ఫ్రెష్‌అప్ అయ్యి, బట్టలు మార్చుకుని, మధ్యలో రెస్ట్ తీసుకుంటాడని, అర్ధరాత్రి ఈ వ్యాన్‌లోనే పడుకుంటాడని విమర్శిస్తున్నారు అధికారపక్ష నేతలు.
మరోవైపు ప్రశాంత్ కిషోర్ పనులు, ఆరోగ్యం చూసుకునేందుకు ఈ వ్యానిటీ వ్యాన్ వినియోగిస్తున్నట్లు జన్ సూరజ్ అభియాన్ చెబుతోంది. వ్యానిటీ వ్యాన్ అంశాన్ని లేవనెత్తడం కేవలం దృష్టి మళ్లించే ప్రయత్నమని జన్ సూరజ్ పార్టీ అధికార ప్రతినిధి వివేక్ అన్నారు. ఈ ఉద్యమం రాష్ట్రంలోని యువత భవిష్యత్తు కోసమని, కొంతమంది ప్రశాంత్ కిషోర్ పరువు తీసేందుకు ఇలాంటి సమస్యలను లేవనెత్తుతున్నారని ఆయన మండిపడ్డారు.

## అంతర్జాతీయ విద్యార్థులకు 2 ప్రత్యేక కేటగరీ వీసాలు

దీర్ఘ కాలిక లేదా స్వల్ప కాలిక కోర్సులు చదవాలని అభిలషించే అంతర్జాతీయ విద్యార్థుల ప్రవేశ ప్రక్రియకు ఎస్ఐఐ పోర్టల్ వీలు కల్పిస్తున్నది. విద్యార్థులు 'ఇండియన్‌వీసా ఆన్‌లైన్.గవ్.ఇన్' పోర్టల్‌పై ప్రత్యేకంగా వీసా కోసం దరఖాస్తు చేసుకోవలసిన అవసరం ఉంటుంది. అయితే, వారి దరఖాస్తు సాధికారతను ఎస్ఐఐ ఐడి ద్వారా తనిఖీ చేస్తారు. అందువల్ల ఎస్ఐఐ వెబ్‌సైట్ ద్వారా భారతీయ ఉన్నత విద్యా సంస్థలకు విద్యార్థులు దరఖాస్తు చేయడం తప్పనిసరి అవుతుందని అధికారులు తెలియజేశారు. ఎస్ఐఐ భాగస్వామ్య విద్యా సంస్థలు దేని నుంచైనా అడ్మిషన్ ఆఫర్ అందుకున్న తరువాత వీసా కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులు పేరు, దేశం, జనన తేదీ, మొబైల్ నంబర్, ఇమెయిల్ ఐడి వంటి వివరాలు రాయవలసి ఉంటుంది.

## గుండె కోతగా రైతు భరోసా - ఇది కాంగ్రెస్ నయ వంచన : హరీశ్ రావు

హైదరాబాద్ : రైతుబంధు కింద ఇచ్చే పెట్టుబడి సహాయాన్ని పెంచుతామని, రైతుభరోసా కింద ఏటా ఎకరానికి రూ.15,000 ఇస్తామని ఆశలు పెట్టి ఏడాది కిందట కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎన్నికల సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఇప్పుడైతే 10 వేలు, మాకు ఓటేస్తే 15వేలు ఇస్తం" అని ఊరించిండని తెలిపారు. అప్పుడు నమ్మించి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారని ఆరోపించారు. ఇప్పుడు గద్దల్లాగా మారి రైతులను దారుణంగా వంచిస్తున్నారని ఒక ప్రకటనలో మండిపడ్డారు.కేబినెట్ నిర్ణయంతో రైతుల ఆశలను అడియాసలు చేసిందని.. రైతు భరోసాను రైతు గుండెకోతగా మార్చారన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్లో రూ.7,500 చొప్పున ఇస్తామని చెప్పి.. రూ.6 వేలకు కుదించారని విమర్శించారు. వానకాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసాను కూడా యాసంగితోపాటు కలిపి ఎకరానికి రూ.15 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టడం ద్వారా అదొక చిల్లర నాటకంగా మార్చేశారని.. బోనస్ ఇస్తామన్న హామీ ఉత్త బోగస్గానే మిగిలిపోయిందని మండిపడ్డారు. పంటల బీమా పత్తా లేకుండా పోయిందని హరీశ్ రావు పేర్కొన్నారు.

## పెళ్లి కాని జంటలకు ఇకపై నో రూమ్.. ఓయో సంచలన నిర్ణయం..




ఓయో ఉండగా టెన్షన్ ఎందుకు దండగా.. ఇది ఒకప్పటి మాట.. ఇప్పుడు రూల్ మారింది.. ఇకపై ఎవరికి పడితే వారికి రూమ్ బుకింగ్స్ కుదరదంటూ ఓయో తేల్చిచెప్పింది.. పెళ్లికాని జంటలకు ఇకపై రూమ్ బుకింగ్ లేదంటూ దిగ్గజ ట్రావెల్ బుకింగ్ సంస్థ ఓయో షాక్ ఇచ్చింది.. వారికి ఇకపై నో ఎంట్రీ అంటూ తేల్చిచెప్పింది.ఓయో ఉండగా టెన్షన్ ఎందుకు దండగా.. ఇది ఒకప్పటి మాట.. ఇప్పుడు రూల్ మారింది.. ఇకపై ఎవరికి పడితే వారికి రూమ్ బుకింగ్స్ కుదరదంటూ ఓయో తేల్చిచెప్పింది.. పెళ్లికాని జంటలకు ఇకపై రూమ్ బుకింగ్ లేదంటూ దిగ్గజ ట్రావెల్ బుకింగ్ సంస్థ ఓయో షాక్ ఇచ్చింది.. ఈ మేరకు చెక్-ఇన్ పాలసీలో కీలక మార్పులు చేసింది. ఇకపై పెళ్లి కాని యువతీ యువకులను ఓయో హోటల్స్‌లో చెక్ ఇన్ చేసేటప్పుడు వారి రిలేషన్‌షిప్‌నకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే ప్రూఫ్ (ఐడీ కార్డులు లేదా ఫొటో ప్రూఫ్) అడగనుంది. ఇలాంటి ప్రూఫ్ లేకపోతే- స్థానిక సామాజిక సెన్సిబిలిటీకి అనుగుణంగా, బుకింగ్స్‌ను తిరస్కరించే అధికారాన్ని పార్టనర్ హోటళ్లకు ఇస్తున్నట్లు ఓయో చెప్పింది.ట్రావెల్ బుకింగ్ సంస్థ %ఞా% భాగస్వామి హోటల్‌ల కోసం కొత్త చెక్-ఇన్ పాలసీని మీరట్ నుంచి ప్రారంభించింది.. మీరట్‌లోని తన భాగస్వామ్య హోటళ్లకు దీన్ని తక్షణమే అమలులోకి తీసుకురావాలని నిర్దేశించింది. గ్రౌండ్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా, కంపెనీ దీన్ని మరిన్ని నగరాలకు విస్తరించనుందని.. పాలసీ మార్పు గురించి తెలిసిన వ్యక్తులు చెప్పారు. సురక్షిత, బాధ్యతాయుతమైన పద్ధతులకు కట్టుబడి ఉన్నట్లు ఓయో వివరించింది. %ఞా% ఈ సమస్యను పరిష్కరించడానికి మీరట్‌లోని పౌర సమాజ సమూహాల నుంచి గతంలో అభిప్రాయాన్ని స్వీకరించింది. అదనంగా, కొన్ని ఇతర నగరాల నివాసితులు పెళ్లికాని జంటలను హోటల్‌లలో చెక్-ఇన్ చేయడానికి అనుమతించకూడదని చాలా మంది చెప్పారని తెలిపింది.నార్త్ ఇండియా రీజియన్ హెడ్ పవాస్ శర్మ మాట్లాడుతూ.. సురక్షితమైన - బాధ్యతాయుతమైన ఆతిథ్య పద్ధతులను సమర్థించటానికి కట్టుబడి ఉంది. తాము వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తున్నామని.. అలాగే చట్ట అమలు, పౌరులతో కలిసి పని చేయడం, వినడం మా బాధ్యతగా గుర్తించామన్నారు..

## ఎడిటోరియల్

# విశ్వ మానవత!




విజ్ఞానం వికసించి కట్టుబాట్లను, అడ్డుగోడలను, కుల మతాల సంకెళ్లను బద్దలు కొట్టాల్సిన చోట, కులవివక్ష కాలకూట విషంలా, కరుడుకట్టిన ఉన్మాదంలా మరుగుతోంది. కుల వ్యవస్థ హిందూ సమాజంలో వేళ్లూనుకుని వున్న పెద్ద రుగ్మత. విజ్ఞానం పెరిగేకొద్దీ అజ్ఞానం, అసమానతలు, వివక్షతలు దూరం కావాలి. అనాగరిక భావజాలాన్ని దూరం చేయాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతతో పోటీ పడుతున్న కాలంలోనూ కుల వివక్ష వెంటాడుతోంది. ఇవి మనిషి శక్తియుక్తుల్ని, ఆత్మవిశ్వాసాన్ని నాశనంచేసే మారణాయుధాలు. అణగారిన కులాల ఉన్నతికి అతి పెద్ద అడ్డుగోడలు. 'నిమ్న జాతుల కన్నీటి నీరదములు/ పిడుగులై దేశమును కాల్చివేయున'ంటూ చాతుర్వర్ణ వ్యవస్థపై నిప్పులు చెరిగాడు జాషువా. దేశంలో కులగజ్జి నరనరానా జీర్ణించుకుపోయి వుంది. పేదరికం వెంటాడుతున్నాఔ% అరిసే ఆకల్ని, ఎగసే డొక్కల్ని తొక్కిపెట్టి, రేయింబవళ్లు కష్టపడి ఉన్నత విద్యా సంస్థల్లో సీటు సంపాదించే వరకూ ఎదిగినా.. పేరెన్నికగన్న ఉన్నత విశ్వవిద్యాలయాలు, ముంబాయి ఐఐటీ వంటి విద్యాసంస్థల్లోనూ కులం పేరుతో దూషణలు, అవమానాలు, వేధింపులు తప్పడంలేదు. చదువులో చూపే ఆత్మవిశ్వాసం, వివక్షను ఎదుర్కోవడంలో చూపలేక ఆత్మహత్యలకు పాల్పడే విషాద సంఘటనలు అనేకం. ఈ కులవివక్ష విద్యార్థులకే కాదుఔ%ప్రొఫెసర్ల స్థాయిలోనూ తప్పడంలేదు.'సత్యాలను వాస్తవాల నుంచి గ్రహించాలి' అంటారు మావో సేటుంగ్. కులం కేన్సర్‌లా పట్టణాల్లోని విద్యాధికుల్లోకీ పాకింది. ఈ కులం కేన్సర్ భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు అడుగుపెట్టిన ప్రతిచోటా వ్యాపించింది. ఈ జాడ్యం కులాల పేరుతో హాస్టళ్ల నుంచి కులసంఘాలు, మ్యాట్రిమోనియల్స్ నిర్వాహణ వరకూ వెళ్లింది. అభివృద్ధి చెందుతున్న ఆధునిక భారతదేశం ఎటువైపు పయనిస్తోంది? ఆముక్తమాల్యదలోని మాల దాసరి బతికిన మధ్యయుగాల్లోకా? శూద్ర శంభూకుని నరికివేసిన త్రేతాయుగం వైపా? ఏకలవ్యుని బొటన వేలును ఖండించుకునేలా చేసిన ద్వాపర యుగం వైపా? నిజాలు చెప్పిన లోకాయతుల గ్రంథాలను బూడిద కుప్పలుగా చేసిన రోజుల్లోకా? ఎటు పయనిస్తున్నాం? అన్నదే ప్రశ్న. మానవ వికాసం పరిఢవిల్లాల్సిన స్కూళ్లు, కాలేజీలు, యూనివర్శిటీల్లోనూ కులాల కుంపటి నిత్య అగ్నిహోత్రంలా రాజుకుంటూనే వుంది. తాజాగాఔ% దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను అంతమొందించేందుకు తీసుకున్న చర్యల గురించి, దేశంలోని అన్ని యూనివర్సిటీల నుంచి సమాచారాన్ని సేకరించి సమర్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)ని సుప్రీంకోర్టు ఆదేశించింది. కుల వివక్ష కారణంగా ఆత్మహత్య చేసుకున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి రోహిత్ వేముల కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. గతంలో జైళ్లలో ఖైదీలకు పనులు కేటాయించడంలోనూ కులవివక్ష చూపడం సరికాదని, రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం స్పష్టం చేసింది.సాంఘిక సమానత అన్న భావం మత రాజకీయాలకు పూర్తి వ్యతిరేకం. సామాజిక అసమానతలు సహజమైనవని ప్రజలను నమ్మించేందుకు మతోన్మాదులు అనేక రూపాల్లో ప్రయత్నిస్తున్నారు. వివక్ష అనేది నయం చేయవలసిన వ్యాధి. విద్య, అవగాహన మాత్రమే దానికి విరుగుడు. పోగొట్టుకున్న హక్కులను పోరాడి నిలబెట్టుకోవాలి. కుల మత మూఢ విశ్వాసాలతో కరుడుగట్టిన మానవ మెదళ్లలో అభ్యుదయకర ఆలోచనల విత్తనాలు మొలిపించాలి. 'రక్తధారలే ఉదయతారలై/ వికసించులే ఆత్మగౌరవం' అంటారు ఓ దళిత కవి. కుల నిర్మూలన జరగనిదే, కులతత్వం నాశనం గాదు. కులతత్వం నాశనం గానిదే, భారతజాతిలో ఐకమత్యం రాదు. అంటరానితనం మంట గలవనిదే, ఒక జాతిగా మనలేము. 'అంధ కుల మత విశ్వాసాలకు సమాధి/ మానవ మేధ వికాసానికి పునాది' అంటాడో కవి. కుల మత ధర్మాల పేరిట సృష్టించిన బొమ్మజెముళ్లు, మనువాదులు కట్టిన మట్టి గోడల సరిహద్దులు విధ్వంసం కావాలి. ఆ శిథిలాల నుంచి సరికొత్త నాగరికత, మానవీయత, సమానత ఉద్భవించాలి. అప్పుడే విశ్వమానవ సమానత వర్ధిల్లుతుంది.

# వేగంగా కుదుటపడుతున్న సిరియా



సిరియన్లలో అత్యధికులు సున్నీలు కాగా, షియాలు, కుర్దులకు సంబంధించి సమస్యలు తేలికగా పరిష్కారం కాకపోవచ్చు. అస్సాద్ షియా తెగకు చెందినవాడు. కనుక తమపై కక్ష సాధింపు చర్యలు ఉండవచ్చుననే భయంతో అస్సాద్ చెందిన అలావీ షియాలు, ఇతర షియాలు దేశం వదిలి పారిపోతున్నట్లు వార్తలు చెప్తున్నాయి. కనుక వారికి భరోసా కల్పించవలసి ఉంటుంది. మరొక వైపు ఈశాన్య ప్రాంతంలో విస్తారంగా గల కుర్దులను అమెరికా తన పలుకుబడితో ఉంచుకొనగా, వారితోపాటు తమ దేశంలోని కుర్దులు కలిసి టర్కీ సమగ్రతకు ముప్పు తెస్తున్నట్లు భావించే టర్కీ, రెండు వైపుల గల కుర్దులనూ అణచివేయజూస్తున్నది.సిరియాతో పాటు కుర్దులు, అమెరికా, టర్కీలను మధ్య రాజీ కుదిరితే తప్ప ఈ సమస్య తేలదు. అందువల్ల ఈ విషయం తగినంత సమయం తీసుకోవచ్చు. సిరియా కొత్త నాయ కత్వం ఎదుట గల మరొక రెండు సమస్యలు రష్యా, ఇరాన్‌తో ఎట్లా వ్యవహారిం చటమన్నది ఒకటైతే, ఇటీవలి పరిణామాలను అనువుగా చేసుకుంటున్న ఇజ్రా యెల్, సిరియాకు చెందిన గోలన్ కనుమల ప్రాంతాన్ని మరింతగా ఆక్రమించు కుంటూ తామిక అక్కడి నుంచి ఖాళీ చేయబోమని బాహాటంగా ప్రకటించటం.

నియంత అస్సాద్‌ను కూలదోసి ఈ నెల 8కి నెల రోజులు పూర్తి చేసుకోనున్న సిరియా మొదట భావించిన దాని కన్నా వేగంగా కుదుటపడుతుండటం గమనించదగ్గది. ఈ పరిణామం కొత్త ప్రభుత్వానికి, అక్కడి ప్రజలకే గాక మొత్తం పశ్చిమాసియాకు, ప్రపంచానికి కూడా సంతోషించవలసిన విషయమవుతున్నది. దీని అర్థం సిరియా ఎదుట గల సమస్యలన్నీ పరిష్కారం అయిపోయాయనో, ఆ పని త్వరగా జరిగిపోతుందనో కాదు. సమస్యలు తీవ్రమైనవి. అవి పరిష్కారం అయ్యేందుకు తగినంత సమయం అవసరం. బహుశా చాలా కాలమే తీసుకోవచ్చు. కాని, కొత్త నాయకత్వం తీసుకుంటున్న వైఖరి, అందుకు అనుగుణంగా చెప్తున్న మాటలు, చేస్తున్న చర్యలు మాత్రం ఆశాభావాన్ని కలిగిస్తున్నాయి.

అన్నింటి కన్నా ముందు గమనించవలసిన విషయాలు కొన్నున్నాయి. తిరుగుబాటుకు నాయకత్వం వహించిన హయాత్ తహరీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) గ్రూపు అధినేత అబూ మొహమ్మద్ అల్ జూలానీ తన ఈ విధమైన అజ్ఞాత యుద్ధ కాలపు మారు పేరును, తిరుగుబాటు విజయవంతమైన మరునాడే వదలుకుని, తన అసలు పేరు అహమద్ అల్ షరాకు వెంటనే మార్చుకున్నాడు. దేశంలోని అందరు ప్రజలు ఒకటేనని, తాము అన్ని జాతులు, తెగలు, మతాలు, వర్గాలకు ఒకటి చేసి అందరి మేలు కోసం పరిపాలించగలమని అదే రోజు ప్రకటించాడు. మహిళలపై ఎటువంటి వివక్ష ఉండదని కూడా స్పష్టం చేశాడు. ఈ కొద్ది పాటి మాటలతోనే ఆయనను సిరియన్ ప్రజలతోపాటు ప్రపంచంలో అనేకులు కొత్త దృష్టితో చూడటం మొదలైంది. ఆ విధంగా ఒక్క రోజులోనే సానుకూల దృష్టిని సంపాదించుకున్న అహమద్ అల్ షరా, అప్పటి నుంచి ఈ సరికి 25 రోజులు గడిచిన కాలంలోనూ అదే విధమైన వైఖరిని కొనసాగించాడు.ఆయనకు, హెచ్‌టిఎస్‌కు వారు 13 సంవత్సరాల క్రితం తిరుగుబాటు ప్రారంభించినపుడు ఐక్యరాజ్య సమితి, అమెరికా శిబిరంతోపాటు అనేక దేశాలు టెర్రరిస్టు ముద్ర వేశాయి. అందుకు తగినట్లు ఆ సంస్థకు అల్ కాయెదా, ఐఎస్ఐఎస్ వంటి సంస్థలతో ప్రత్యక్ష సంబంధాలుండేవి. అహమద్ షరాపై అమెరికా కోటి డాలర్ల బహుమతి కూడా ప్రకటించింది. సిరియా ఈశాన్య ప్రాంతంలోని కుర్దులను పోటీ దళాలుగా తయారు చేసి అన్ని విధాలుగా సహాయం చేసింది. టర్కీ తన గ్రూపును తాను నిర్మించింది. అస్సాద్ షియా అయినందున అరబ్ రాజ్యాలు సున్నీ గ్రూపులకు సహాయం చేశాయి. అస్సాద్ కాలంలో మరి కొన్ని తిరుగుబాటు గ్రూపులు ఏర్పడ్డాయి. ఇటువంటి అల్లకల్లోలపు పరిస్థితుల మధ్య ఇంచుమించు ఒక్క చేతితో అస్సాద్‌ను కూలదోసిన అహమద్ షరా, ఈ గ్రూపులన్నింటిని ఒకటి చేయచూడటం పెద్ద సవాలుగా మారింది. అదే విధంగా తమకు గల టెర్రరిస్టు ముద్రను తొలగింపజేసుకోవటం. ముందు గా ఇవి జరిగితే గాని, అస్సాద్ కాలంలో సిరియాపై ఐక్యరాజ్య సమితితో పాటు అమెరికా తదితర దేశాలు విధించిన ఆర్థిక ఆంక్షలు పోవటానికి, ఆ దరిమిలా దేశాభివృద్ధి కోసం చర్యలకు అవకాశం వుండదు. ఈ పాతిక రోజులుగా కొత్త నాయకుడు చేస్తూ వస్తున్నది అదే. తమ పట్ల సిరియన్లకు, బయటివారికి విశ్వాసం ఏర్పడేందుకు వెంటనే ఖైదీలందరినీ విడుదల చేయించాడు. మహిళల వస్త్రధారణ, విద్యాభ్యాసంపై ఆంక్షలు రద్దు చేశాడు. వివిధ రకాల పౌర స్వేచ్ఛలను పునరుద్ధరింప చేశాడు. అస్సాద్‌కు పూర్తి మద్దతుగా ఉండిన రష్యా, ఇరాన్‌లతో సహా అన్ని దేశాలతో సత్సంబంధాలు ఉండగలవని ప్రకటించాడు. ఈ పనులు చేస్తూ, సిరియాపై, వ్యక్తిగతంగా తనపై గల ఆంక్షలు ఎత్తివేయవలసిందిగా అందరినీ కోరాడు. సిరియా భౌగోళికంగా కీలక ప్రదేశంలో ఉంది. అందువల్ల పైన పేర్కొన్న ప్రకటనలు, చర్యలను గమనించటంతో అరబ్ రాజ్యాలు, పాశ్చాత్య దేశాలు తమ రాయబార కార్యాలయాలను ఒకదాని వెంట ఒకటి వేగంగా తెరిచాయి. వివిధ దేశాల దౌత్యప్రతినిధులు డమాస్కస్‌కు చేరి అహమద్ షరాతో సమావేశమయారు. అమెరికా ప్రతినిధి బృందం సైతం ఆయనను కలవటమే గాక తనపై గల కోటి డాలర్ల రివార్డును ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. ఆ ప్రకారం టెర్రరిస్టు ముద్ర కూడా తొలగిపోయింది.

ఈ సానుకూల పరిణామాలన్నీ ఇంత త్వరగా చోటు చేసుకోవటం సాధారణ విషయం కాదు. ఒకవైపు ఇవి జరుగుతుండగానే మరొక వైపు అహమద్ షరా, దేశంలోని అన్ని గ్రూపులను సమావేశపరచి, అన్ని ఒకటిగా విలీనం కావాలని, కొత్త సిరియా సైన్యంగా రూపొందాలని కోరాడు. అందుకు దాదాపు అన్ని గ్రూపులు అంగీకరించటం మారుతున్న పరిస్థితులను సూచిస్తున్నది. తమ హెచ్‌టిఎస్ గ్రూపును కూడా రద్దు చేయనున్నట్లు ఆయన అదే సమావేశంలో ప్రకటించాడు. ఈ క్రమం రానున్న కాలం లో పూర్తి కాగలదని భావించవచ్చు. అయితే, ఈ క్రమానికి సంబంధించి రెండు చిక్కు సమస్యలు కూడా ఉన్నాయి. సిరియన్లలో అత్యధికులు సున్నీలు కాగా, షియాలు, కుర్దులకు సంబంధించి సమస్యలు తేలికగా పరిష్కారం కాకపోవచ్చు. అస్సాద్ షియా తెగకు చెందినవాడు. కనుక తమపై కక్ష సాధింపు చర్యలు ఉండవచ్చుననే భయంతో అస్సాద్ చెందిన అలావీ షియాలు, ఇతర షియాలు దేశం వదిలి పారిపోతున్నట్లు వార్తలు చెప్తున్నాయి.

కనుక వారికి భరోసా కల్పించవలసి ఉంటుంది. మరొక వైపు ఈశాన్య ప్రాంతంలో విస్తారంగా గల కుర్దులను అమెరికా తన పలుకుబడితో ఉంచుకొనగా, వారితోపాటు తమ దేశంలోని కుర్దులు కలిసి టర్కీ సమగ్రతకు ముప్పు తెస్తున్నట్లు భావించే టర్కీ, రెండు వైపుల గల కుర్దులనూ అణచివేయజూస్తున్నది.

సిరియాతోపాటు కుర్దులు, అమెరికా, టర్కీలను మధ్య రాజీ కుదిరితే తప్ప ఈ సమస్య తేలదు. అందువల్ల ఈ విషయం తగినంత సమయం తీసుకోవచ్చు. సిరియా కొత్త నాయకత్వం ఎదుట గల మరొక రెండు సమస్యలు రష్యా, ఇరాన్‌తో ఎట్లా వ్యవహరించటమన్నది ఒకటైతే, ఇటీవలి పరిణామాలను అనువుగా చేసుకుంటున్న ఇజ్రాయెల్, సిరియాకు చెందిన గోలన్ కనుమల ప్రాంతాన్ని మరింతగా ఆక్రమించుకుంటూ తామిక అక్కడి నుంచి ఖాళీ చేయబోమని బాహాటంగా ప్రకటించటం. అదే విధంగా సిరియన్ సైనిక కేంద్రాలు, ఆయుధాగారాలపై వందలాది దాడులు జరుపుతూ వారి బలాన్ని ధ్వంసం చేయటమే లక్ష్మమని చెప్తూ, సిరియా సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించటం. ఇది తగదని ఐక్యరాజ్యసమితితో పాటు యూరోపియన్ దేశాలు ఖండించినా లెక్కచేయకపోవటం. సిరియా కొత్త ప్రభుత్వం ఈ చర్యలను ఎదుర్కొనే శక్తి లేక సాధారణ నిరసనలకు పరిమితమవుతున్నది. ఇది చివరకు ఏ విధంగా పరిణమించవచ్చునన్నది పెద్ద సవాలే.పోతే, అస్సాద్‌కు మద్దతునిచ్చిన రష్యాకు సిరియాలో మధ్యధరా సముద్ర తీరాన టార్టస్ వద్ద ఒక నౌకాస్థావరం, హెమెయితిమ్ వద్ద ఒక వైమానిక స్థావరం ఉన్నాయి. వాటిని మూసివేయవలసిందిగా కొత్త ప్రభుత్వం ఏమీ ఆదేశించలేదు గాని, రష్యా మాత్రం తన యుద్ధ విమానాలను మరొక మధ్యధరా సముద్ర తీర దేశమైన లిబియాకు తరలించటం మొదలుపెట్టింది. చివరకు ఏమి జరిగేదీ వేచిచూడవలసిన విషయం. కొత్త ప్రభుత్వంతో సంబంధాల కోసం ఇరాన్ ఆరంభించిన ప్రయత్నాలు ఏమయేదీ కూడా కొంత కాలానికి గాని స్పష్టత రాదు.చివరకు మిగిలే దీర్ఘకాలిక సమస్య ఆర్థికాభివృద్ధి, పేదరికం తగ్గింపు. సిరియాలో గల సహజ వనరులు ఇంత కాలం సరిగా వినియోగానికి రాకపోవటమో, దోపిడీకి గురి కావటమో జరిగింది. దేశంలో 80 శాతం పేదరికం ఉన్నట్లు అంచనా. ఈ పరిస్థితులు మారుటానికి అరబ్ దేశాలు, పాశ్చాత్య కూటమి తగు సహాయం దీర్ఘ కాలం పాటు చేస్తూపోవటంతో పాటు కొత్త ప్రభుత్వం సమర్థవంతంగా పాలించవలసి ఉంటుంది. అహమద్ షరా సూచించినట్లు రాజ్యాంగ రచన, ఎన్నికల నిర్వహణకు నాలుగేళ్ళు పట్టినా, ఈలోగా ఆయన ఇంత వరకు చూపిన వేగాన్నే పరిపాలనలోనూ చూపవలసి ఉంటుంది.

# ఐదు దశాబ్దాల యుటిఎఫ్ మహా ప్రస్థానం

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు జనవరి 5వ తేది నుండి 8వ తేది వరకు నాలుగు రోజులపాటు కాకినాడలో జరగనున్నాయి. ఎ.పి యు.టి.ఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ఈ విద్యా వైజ్ఞానిక మహాసభలు స్వర్ణోత్సవ మహాసభలుగా ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి. ఈ సందర్భంగా ఐదు దశాబ్దాల ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహాప్రస్థానం గురించి క్లుప్తంగా మననం చేసుకుందాం.

1974 ఆగస్టు 10న ఆవిర్భవించిన ఎ.పి యు.టి.ఎఫ్ తెలుగు నాట ఉపాధ్యాయ ఉద్యమంలో నూతన మార్గదర్శనం చేసింది. అప్పటి వరకు ప్రాంతాల వారీగా, మేనేజ్‌మెంట్ల వారీగా, కేడర్ల వారీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యమాన్ని సంఘటితం చేస్తూ అన్ని మేనేజ్‌మెంట్లు, క్యాడరు ఉపాధ్యాయులను సంఘటిత పరచి రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయ ఉద్యమ సంఘంగా యుటియఫ్ ఏర్పడింది. అధ్యయనం–అధ్యాపనం–సామాజిక స్పృహ కర్తవ్యాలుగా హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా పని చేయాలన్నది యుటియఫ్ ఆశయం. ఈ ఆశయాలు, లక్ష్యాలు రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికీ ఆదర్శమయ్యాయి. మార్గనిర్దేశం చేశాయి.తొలి తరం నాయకత్వం త్యాగాలు, క్రమశిక్షణ, పోరాటాలు, నిర్మాణ పద్ధతులు, మహాసభలు సాధించిన ఘన విజయాలు యువ కార్యకర్తలను, ఉపాధ్యాయులను ఉద్యమంలోకి ఆకర్షించాయి. ఏ ఏటికాయేడు సంఘ సభ్యత్వం గణనీయంగా పెరిగి పాతికేళ్ళ నాటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఇరవై వేల సభ్యత్వాన్నికి చేరుకొని 23 జిల్లాల్లో విస్తరించింది.

ఈ 5 దశాబ్దాల నాటికి తెలంగాణ రాష్ట్రంలోని ముప్పై వేలకు పైగా సభ్యత్వంతో కలుపుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో లక్షా యాభై వేలు పైగా సభ్యత్వం దాటింది.

2014 తర్వాత ఏర్పడిన ప్రస్తుత నవ్యాంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాలోనూ శాఖలు, లక్షకు పైగా సభ్యత్వంతో రాష్ట్రంలోనే అగ్రగామి ఉపాధ్యాయ సంఘంగా నిలిచింది. ఉపాధ్యాయ ఉద్యమంలో అతి పెద్ద ఉపాధ్యాయ సంఘంగా ఉపాధ్యాయ ఉద్యమానికే మార్గదర్శకంగా నిలిచింది.రాష్ట్రంలో నేడు ఉపాధ్యాయులకు ఉన్న అనేక సౌకర్యాలు ఉపాధ్యాయ ఉద్యమం పోరాడి సాధించుకున్నవే. ఈ పోరాటాలను ఎ.పి యుటియఫ్ స్వతంత్రంగాను, ఇతర సంఘాల తోను కలిసి నిర్వహించింది. అనేక ఉమ్మడి పోరాటాలను ముందుండి నడిపించింది. ఉపాధ్యాయులకు రీగ్రూపింగ్ స్కేళ్ళ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేళ్లు, ఎయిడెడ్ టీచర్లకు డైరెక్ట్ పేమెంట్, భాషా పండితులకు గ్రేడ్–1 స్కేలు, మున్సిపల్ టీచర్ల జీతాలు 010 పద్దుతో చెల్లింపు, ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, అప్రెంటీస్ విధానం రద్దు, బదిలీల కౌన్సిలింగ్ విధానం, ఉమ్మడి సర్వీసు రూల్సు సాధన కోసం యుటియఫ్ స్వతంత్రంగాను, సమైక్యంగాను ఉపాధ్యాయ ఉద్యమాలలో అగ్ర భాగాన నిలిచి పోరాడింది. రాష్ట్రంలో కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ యుటియఫ్ విభిన్న పద్ధతుల్లో ఉద్యమాలు నేటికి కొనసాగిస్తూనే ఉన్నది.

యుటియఫ్ ఆవిర్భావం నుండి నేటి వరకు ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించిన పదహారు విద్యా వైజ్ఞానిక మహాసభలు సంఘ విస్తరణకు తోడ్పడ్డాయి. ఈ మహాసభల్లో పాలక, ప్రతిపక్ష నేతల ప్రసంగాలు, ప్రముఖ వక్తలు, సంఘ నాయకత్వం స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఆహూతులైన యువ ఉపాధ్యాయులను ఆకర్షించి, అనేక ప్రాంతాల్లో ఉద్యమం విస్తరించడానికి దోహదపడింది. ఆశయ నిబద్ధత కలిగిన కార్యకర్తలు అధికంగా ఉన్నందున యుటియఫ్ దిన దిన ప్రవర్ధమానమైంది. యుటియఫ్ పుట్టుకకు, పెరుగుదలకు సుస్థిరతకు అవిశ్రాంత కృషి చేసిన, చేస్తున్న నాయకత్వం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ఉంది. సంఘ అభివృద్ధి, ఉపాధ్యాయ ఉద్యమ విస్తరణ లక్ష్యంగా స్వచ్ఛందంగా ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ చేసి సంఘంలో హోల్‌టైమర్లుగా పనిచేస్తున్న నాయకత్వం వుంది.

ఉపాధ్యాయులతో నిత్య సంబంధాలు కలిగి, నాయకత్వం కింద సుశిక్షుతులైన సైనికుల వలె పని చేస్తున్న జిల్లా, మండల, పట్టణ శాఖలు కార్యకర్తలే యుటియఫ్ అభివృద్ధికి ప్రధాన మూలం.

సంఘ అధికార పత్రికగా 'ఐక్య ఉపాధ్యాయ' 1975లో ప్రారంభించబడింది. ఇందులో ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలతో పాటుగా రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాల ద్వారా ఉపాధ్యాయులు చైతన్య వంతులయ్యారు. పత్రిక ద్వారా యుటియఫ్ చేసిన ఉద్యమాలు, పోరాటాలు, ప్రాతినిధ్యాలు సామాన్య ఉపాధ్యాయునికి సైతం చేరువయ్యాయి. సంఘ డైరీ తొలుత 1980లో ప్రారంభించబడింది. రాష్ట్రంలో వ్యాయామ ఉపాధ్యాయులకు వ్యాయామ అధ్యాపక దర్శిని ముద్రించబడింది. ఐక్య ఉపాధ్యాయ ప్రచురణల పేరుతో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల కోసం మోడల్ ప్రశ్నాపత్రాల పుస్తకాలు అందించబడుతున్నవి.

అవి ఉపాధ్యాయుల, విద్యార్థుల అభిమానాన్ని చూరగొంటున్నాయి. యుటియఫ్ ఆధ్వర్యంలో 'అకడమిక్ సెల్' స్థాపించి విద్యా రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల దృష్టికి తేవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు చేస్తున్నది.

ఉపాధ్యాయ సంక్షేమ పథకాన్ని ప్రకాశం, తూర్పుగోదావరి, నెల్లూరు తిరుపతి జిల్లాలలో ప్రారంభించి చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది.యుటియఫ్ స్థాపించిన నాటి నుండి విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తునే ఉన్నది.

సంఘ స్థాపన రోజుల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా అనేక రూపాలలో యుటియఫ్ నిరసన తెలిపింది. నిర్బంధ డిపాజిట్, నిర్బంధ రిటైర్మెంట్‌కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించింది. ఈ పోరాటాల్లో సంఘ కార్యకర్తలు అనేక నిర్బంధాలకు గురయ్యారు. ఇటీవల వరకు జరిగిన సిపిఎస్ రద్దు పోరాటాల్లో సైతం యుటియఫ్ నాయకత్వం, కార్యకర్తలు అనేకమార్లు అరెస్టయ్యారు. 1976 నుండి శాసనమండలిలో యుటియఫ్ బలపరచిన పలువురు ఉపాధ్యాయ అభ్యర్థులు శాసనమండలి సభ్యులుగా ఎన్నియ్యారు. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్)గా శాసనమండలిలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తూ యుటియఫ్ ఉద్యమానికి అండగా ఉన్నారు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా, ఉపాధ్యాయుల విరాళాలతో శాసన మండలికి ఎన్నికై అందరికి ఆదర్శంగా నిలిచారు.యుటియఫ్ కృషి ఫలితంగా 2000 సంవత్సరంలో జాతీయ స్థాయిలో ఆల్ ఇండియా స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్‌టిఎఫ్ఐ) ఏర్పాటైంది.

వివిధ రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలతో జాతీయ స్థాయి ఉద్యమాల్లో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అగ్ర భాగాన నిలిచింది. నాటి నుండి యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం ఎస్‌టిఎఫ్ఐ కీలక బాధ్యతలు నిర్వహిస్తూ జాతీయ స్థాయి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నది. ఇలా యుటియఫ్ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్ళు. ఇంతటి మహోన్నత ఉద్యమ చరిత్ర కలిగిన సంఘం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్. ఈ స్వర్ణోత్సవ విద్యా వైజ్ఞానిక మహాసభల స్ఫూర్తితోఔ%రాష్ట్రంలో భవిష్యత్ ఉపాధ్యాయ ఉద్యమ దిశా నిర్దేశం చేస్తూ మరింత చైతన్యంతో ముందుకు సాగనున్నది.

# ఎనిమిది కులాల పేర్లలో మార్పులు..!!

**-కులసంఘాల విజ్ఞప్తి మేరకు బీసీ కమిషన్ నోటిఫికేషన్**

**-ఈ నెల 18 వరకు అభ్యంతరాలు తెలిపేందుకు గడువు.**

**-తమ క్యాస్ట్ పేర్లను తిట్లకు ఉపయోగిస్తున్నారని ఆయా కులాల వారి ఆవేదన**



**సత్యమేవ జయతే -హైదరాబాద్** సమాజంలో చులకనభావంతో చూస్తూ, తిట్లకు ఉపయోగిస్తున్న తమ కులాల పేర్లను మార్చాలంటూ వచ్చిన అభ్యర్థనలను బీసీ కమిషన్ పరిగణనలోకి తీసుకున్నది. జిల్లాల్లో బీసీ కమిషన్చేపట్టిన పబ్లిక్ హియరింగ్కు పెద్ద సంఖ్యలో వినతులు వచ్చాయి. వీటిలో ప్రధానంగా దొమ్మర, పిచ్చకుంట్ల, తమ్మలి, బుడబుక్కల, కుమ్మర, చాకలి, చిప్పోలు, వీరముష్టి కులాలు ఉన్నాయి. ఈ పేర్లకు ప్రత్యామ్నాయంగా వేరే పేర్లను కూడా ఆయా కులసంఘాల ప్రతినిధులు సూచించడంతో కులాల పేర్లను మారుస్తూ శనివారం బీసీ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. మార్చిన పేర్లపై ఏమైనా అభ్యంతరాలుంటే శనివారం నుంచి ఈ నెల 18 వరకు ఖైరతాబాద్లోని బీసీ కమిషన్ ఆఫీస్లో సంప్రదించాలని బీసీ కమిషన్ మెంబర్ సెక్రటరీ, బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాలమాయ దేవి నోటిఫికేషన్లో పేర్కొన్నారు.

# అగ్రో సేవలు అభినందనీయం



**సత్యమే జయతే న్యూస్/నర్సాపూర్** నర్సాపూర్ మండల రెడ్డిపల్లి గ్రామంలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ మరియు నో వారిటీస్ సంస్థ ద్వారా గొల్ల కుంటలో నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు మట్టి పూడిత కార్యక్రమాన్ని ప్రారంభించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం మరియు అధిక దిగుబడినిచ్చే వివిధ రకాల విత్తనాల వాడకంతో సహా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడానికి ఆగ్రో ఫౌండేషన్ పని చేస్తుంది అన్నారు. నర్సాపూర్ మండలంలో 15 గ్రామపంచయతీలాల్లో ఆగ్రో ఫౌండేషన్ సంస్థ సేవలు అందించడానికి ముందుకు వచ్చింది.

భూసార పరీక్షలు నిర్వహించి రైతులు సేంద్రియ వ్యవసాయం ప్రోత్సహించడానికి సంస్థ తోడ్పడుతుంది. కుంటలలో మట్టి పూత తీయడం ద్వారా నీటి నిలువ పెరిగి రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. రైతులకు సెంటు లైన్ డిమానిస్ట్రేషన్ ద్వారా భూసార పరీక్ష చేసి శ్రీవారి సాగు పద్ధతిలో వరి నాటు, అగ్రి టెక్నాలజీ ద్వారా 20 మంది రైతులతో ఒక టీం గా ఏర్పాటుచేసి వ్యవసాయ సాగుబడి ఏ విధంగా చేశారని ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది. గ్రామంలో రైతులకు మహిళా సంస్థలకు అగ్రిగోర్ సంస్థ ద్వారా చిన్న వ్యాపారం చేసుకోవడానికి కూడా ఆర్థికంగా లోన్ ఇవ్వడం జరుగుతుంది. గ్రామాలలో రైతులకు మేలు చేయడానికి వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచే కొత్త ఉత్పత్తులు మరియు సాంకేతికతలను రూపొందించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, శివ ప్రసాద్ గౌడ్, జాతీయ మాల మహానాడు జిల్లా యువజన అధ్యక్షులు దాడిగా నరేష్,కిష్టాగౌడ్ ప్యాట రాజు గౌడ్ జామ్యా బుల్లి వెంకటయ్య నక్క లక్ష్మీనారాయణ పేట చిన్న రాజు గౌడ్ గుడ్డి మహేష్ గౌడ్ కట్ట లింగులు ఎర్ల భలేష్ నక్క విజయ్,అగ్రిగోల్డ్ సంస్థ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# కార్మిక,కర్షక,ప్రజా సమస్యలు పోరాటాలతోనే పరిష్కారం

**పటాన్ చెరులో 2కే**

**సిపిఎం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు**

**- టిఆర్ఎస్ పాలను తిరస్కరించి కాంగ్రెస్ కు పట్టం కట్టిన తీరని కార్మిక వర్గ కష్టాలు**

**- ఉద్యోగాలు కల్పించలేని స్థితిలో కేంద్రం**

**- కార్మిక శ్రమను కారు చౌకగా కొల్లగొట్టేందుకు ఆదాని, అంబానీలకు గ్రీన్ సిగ్నల్**

**- కార్మిక వర్గం పైనే ముప్పేట దాడి**

**- శ్రమ ఆధిపత్యం ఉండాలే తప్ప ... పెట్టుబడిదారీ ఆధిపత్యం కాదు**

**- శ్రామికుడే పాలకుడవ్వాలి.... శ్రామికుల రాజ్యం రావాలి**

**- శ్రమశక్తిని,శ్రమకు ఉన్న విలువను కాపాడుకుందాం**

**సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**

**సిపిఎం రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని పటాన్ చెరులో 2కే రన్**






**సత్యమేవ జయతే - సంగారెడ్డి బ్యూరో** :పటాన్ చెరు కార్మిక,కర్షక,ప్రజాసమస్యలు పరిష్కారం అవ్వాలంటే ఉద్యమాలు, పోరాటాలతోనే సాధ్యమని సిపిఎం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కా రాములు అన్నారు. సిపిఎం రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం పటాన్ చెరు పట్టణంలో జరిగిన 2కే రన్ లో మహాసభల వర్కింగ్ ప్రెసిడెంట్ జే మల్లికార్జున్ తో కలిసి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రామచంద్రపురం లోని అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన టూ 2కే రన్ ను ఆయన ప్రారంభించారు. రన్ లో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చుక్కారాములు మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలు పోరాటాలతోనే పరిష్కారం అవుతాయే తప్ప పాలకుల దయ దాక్షిణ్యాల పైన కాదని ఇప్పటికే అనుభవంలో రుజువైందన్నారు. 10 ఏండ్ల టిఆర్ఎస్ పాలను తిరస్కరించి మన కష్టాలు తీరుస్తారని కాంగ్రెస్ కు పట్టం కడితే ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా కార్మికుల కనీస వేతనాలు పెరగలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అంతకుముందున్న రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాలతో కొట్లాడడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నాయకత్వం కలిస్తే సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన సంవత్సరం దాటిపోతున్నప్పటికీ పరిష్కరించక పోగా, ఒక్క రూపాయి కూడా పెంచకుండా పాత బేసిక్ లోకీ పాత డీఏ ను కలిపి కొత్త బేసిక్ ను తయారు చేసిందని, ఒకరకంగా చెప్పాలంటే కార్మికుల శ్రమను అపహాస్యం చేయడమేనని, కోటి మందికి వర్తించేటువంటి కనీస వేతనాలను పరిష్కరించకుండా ఈ కార్మిక వర్గానికి ఏం మేలు చేసిండో చెప్పాలని ప్రశ్నించారు. మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఏకంగా కార్మిక వర్గం పైనే దాడి చేస్తుందని 49 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చిందని, గెజిట్ చేసే విధంగా ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇదే జరిగితే కార్మిక హక్కులు పోయి, సంఘం పెట్టుకునే హక్కు లేక పోతే, కనెక్టింగ్ భారిగనింగ్, కనీస వేతన ఒప్పందం జరగకపోతే, సమిష్టి వేరసాల హక్కులు లేకపోతే కార్మిక వర్గం పరిస్థితి ఏంటని అన్నారు. ఇప్పటికే పర్మినెంట్ ఉద్యోగాలు పోయాయని, కొంతకాలం కాంటాక్ట్ వ్యవస్థను నడిపారని, ఇప్పుడు అప్రెంటిస్ విధానం తీసుకొస్తున్నారని దీనికి సిల్క్ డెవలప్మెంట్ పేరు పెడుతున్నారని, ఎవరికి కావాలి ఈ సిల్క్ డెవలప్మెంట్ ఉపాధి. కార్మికుడికి కావాలి జీవనోపాధి, కుటుంబాలు బతకాలి, శాశ్వత ఉపాధి కావాలి, శాశ్వతం ఉద్యోగాలు కావాలి కానీ ఉద్యోగాలు కల్పించలేని స్థితిలో కేంద్రంలోని ప్రభుత్వం పరిపాలన చేస్తుందని మండిపడ్డారు. కార్మిక వర్గ శ్రమను కారు చౌకగా కొల్లగొట్టుకోండని ఆదాని, అంబానీలకు మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఆరోపించారు. కార్మిక వర్గం కోసం ఎవరు నిలబడుతున్నారో, కార్మికుల హక్కుల కోసం అహోరాత్రులు నిరంతరం కార్మిక వర్గ ప్రయోజనాలే తమ ప్రయోజనాలుగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఎం అని, అలాంటి పార్టీకే మీ అండదండలు ఉండాలన్నారు. శ్రమ శక్తిని, శ్రమకు ఉన్న విలువను కాపాడుకుందామని, శ్రమ ఆధిపత్యం ఉండాలే తప్ప.. పెట్టుబడి ఆధిపత్యం ఉండకూడదని, శ్రామికుడే పాలకుడు కావాలని, శ్రామికుల రాజ్యం రావాలని దీనికి ఎర్రజెండా తోనే సాధ్యమవుతుందన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలో తెలంగాణ సమగ్ర అభివృద్ధి కార్మిక కర్షక ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య అధ్యక్షతన సభ జరిగింది,

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాజిద్ అలీ, పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, ఎం శ్రీనివాస్, బంగారు రాజు, వెంకటేశ్వరరావు, సదాశివరెడ్డి, శ్రీనివాస్, నాగప్రసాద్, రాములు, రాజు ,మణిరాజ్, రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ ,చక్రధర్ సింగ్, రామకృష్ణ, నర్సింలు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# "విద్యార్థులకు రక్షణ ఎక్కడ ? షీ టీంలు ఎక్కడ పనిచేస్తున్నాయి?

**బాలికపై ఇద్దరు యువకుల అత్యాచారం**

**బేరం కుదరకపోతే నిందితులను పోలీసులకు అప్పగింత.**






**సత్యమేవ జయతే-చేగుంట** మెదక్ జిల్లా చేగుంట పోలీస్ స్టేషన్ శివారులోని ఓ గ్రామంలో బాలికపై ఇద్దరు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు ఎస్సై చైతన్యరెడ్డి తెలిపారు. శనివారం నమోదు చేసిన పోక్సో కేసు వివరాలను వెల్లడించారు. బాలిక (16) తల్లిదండ్రులు శుక్రవారం మనుమరాలు వర్గల్ మండలంలోని అనంతగిరిపల్లికి వెళ్లగా.. రోడ్డు ప్రమాదం బారిన పడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని.. బాలిక చిన్నాన్న, అన్న కలిసి తూప్రాన్ ఆసుపత్రికి, అక్కడి నుంచి సికింద్రాబాద్ గాంధీకి తీసుకె ళ్లారు. క్షతగాత్రులు తూప్రాన్ ఆసుపత్రిలో ఉండగా.. అదే గ్రామానికి చెందిన లకావత్ ప్రవీణ్.. బాలిక పిన్నిని ద్విచక్ర వాహనంపై ఆసుపత్రిలో దింపి వచ్చాడు. అప్పుడే బాలిక ఇంటి వద్ద ఒంటరిగా ఉందన్న విషయం గ్రహించాడు. సాయంత్రం బాలిక పొలం పనికి వెళ్లి వచ్చి గుడిసెలో నిద్రపోయింది ముందే ప్రణాళిక వేసుకున్న ప్రవీణ్.. మాసాయిపేట మండలం చెట్లతిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన రాజును పిలిపించాడు. ఇద్దరూ కలిసి రాత్రి గుడిసెలోకి దూరి ఒంటరిగా ఉన్న బాలికపై అత్యాచారానికి ఒడిగట్టారు. అర్ధరాత్రి బాలిక చిన్నాన్న రాగా.. గుడిసెలో నుంచి బాలిక ఏడుపు వినిపించింది. లోపలినుంచి తడికలు తీయకుండా ఎవరో అడ్డుపడుతున్నట్లు గమనించి.. బాలిక చిన్నాన్న అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చారు. అందరూ కలిసి నిందితులను పట్టు కొని చేగుంట పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. బాలికను చికిత్స కోసం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు."

## చనిపోయిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సత్యమేవ జయతే- కల్హేర్** కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన మేదరి సాయిలు గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ,గ్రామ టిఆర్ఎస్ కార్యకర్తలు కుమ్మరి శీను, దాడే వెంకటి శ్రీనివాస్ గౌడ్, కర్ణం రవీందర్రావు సింగర్ కుమార్ కుమ్మరి భూమయ్య ఎరుకల ఎల్లయ్య లేని సామెల్ గైని సాయిలు టిఆర్ఎస్ కార్యకర్తలు పలువురు పెద్దలు సాయిలు తదితరులు ఉన్నారు.

## చలి గుప్పిట్లో తెలుగు రాష్ట్రాలు





**సత్యమేవ జయతే- తెలంగాణ** తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు చలి గుప్పిట్లోకి చేరుకున్నాయి. వచ్చే 2 రోజుల పాటు పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, వృద్ధులు మంకీ క్యాప్లు, జెర్కిన్స్, చలి కోట్లు తప్పనిసరిగా ధరించాలని పేర్కొన్నారు. అవసరమైతే తప్ప ఉదయం బయటికెళ్లొద్దని తెలిపారు.

**-మరో ఐదు రోజులపాటు తీవ్రమైన చలి.**

ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాపై చలి పంజా విసురుతోంది. రెండు రోజులుగా కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఇవాళ జి.మాడుగులలో 5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. చింతపల్లి, డుంబ్రిగూడలో 7, పాడేరులో 9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం 10గంటలైనా మంచు కురుస్తూనే ఉంది. దీంతో చలిమంటలతో జనం ఉపశమనం పొందుతున్నారు. మరో 5 రోజుల పాటు తీవ్రమైన చలి ఉంటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు..



మిత్రమా...!!!
తులం బంగారం
అక్కాచెల్లెళ్ళను దూరం
చేస్తుంది..
గజం స్థలం
అన్నదమ్ములను విడదీస్తుంది..
మూడంగుళాల నోటు
ఆరడుగుల మనిషిని ఆడిస్తుంది..
అరంగుళం నాలుక
అందరి మనసులను గాయపరుస్తుంది.
బంధాలను తెంచుతున్నది.
ఇవి చిన్నవే కదా అని చులకనగా చూస్తే..!
మరిచిపోలేని బాధలను మిగులుస్తుంది..
అని తెలుసుకో....
సత్యమేవ జయతే

## ఇందిరానగర్ గ్రామంలో సామెల్ గారి తల్లి మరణించినందున వారి కుటుంబాన్ని పరిమాణచించిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



**సత్యమేవ జయతే-కల్హేర్** కల్హేర్ మండలం ఇంద్రానగర్ గ్రామానికి చెందిన సామెల్ సార్ గారి తల్లి గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మాజీ సర్పంచ్ రాములు నాయక్, ఉప సర్పంచ్ నాగనాథ్, నాయకులు సంఘన్న, ప్రకాష్,అంజన్న, నర్సింలు, తుకారం, సురేందర్, మల్లన్న, లక్ష్మణ్ నాయక్, సాయిలు, సత్తార్, మోహన్, బలరాం, చిన్న విట్టల్, సంజీవ్, నారాయణ, మాణిక్ తదితరులు ఉన్నారు.

## అదిలాబాద్ కలెక్టరేట్లో రేపటి ప్రజావాణి రద్దు



**సత్యమేవ జయతే -అదిలాబాద్** సోమవారం జనవరి 6 వ తేదీన జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మంత్రి సీతక్క జిల్లా పర్యటన లో భాగంగా పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని అన్నారు.ఈ సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, ప్రజలు దీనిని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని తెలిపారు .

## నిషేధిత చైనా మాంజా ను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

**పర్యావరణానికి ముప్పు పక్షుల కాళ్లకు మెడలకు తట్టుకొని చనిపోయే అవకాశం ఉంటుంది**

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారు**



**సత్యమేవ జయతే-గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి** సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ మేడమ్ గారు హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు.ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

## సీబీఐకి అనుమతులు అవసరం లేదు.. తెలంగాణ సహా 10 రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు




**సత్యమేవ జయతే- ఢిల్లీ**సుప్రీం కోర్ట్ సీబీఐ కేసులు, దర్యాప్తుల విషయంలో కేంద్ర ప్రభుత్వానికి.. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంటున్న విషయం తెలిసిందే. సీబీఐ అధికారులు నమోదు చేసిన కేసులో దర్యాప్తు చేసేందుకు తప్పనిసరిగా ఆ రాష్ట్ర ప్రభుత్వ సమ్మతి ఉండాల్సిందే. అయితే దీనిపై సుప్రీంకోర్టు తాజాగా కీలక ఉత్తర్వులు ఇచ్చింది. ఇక నుంచి సీబీఐ విచారణకు రాష్ట్రాల అనుమతి అవసరం లేదని తేల్చి చెప్పింది.

# పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.**

**ఈఎస్ఐ,పిఎఫ్, బోనస్ లాంటి కనీస సౌకర్యాలు ప్రతి కార్మికుడికి కల్పించాలి.**

**పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం నుండి ప్రజలను కాపాడాలి.**

**సిపిఎం మండల కార్యదర్శి కే రాజయ్య డిమాండ్**






**సత్యమేవ జయతే- కొండాపూర్**సిపిఎం పార్టీ రాష్ట్ర నాల్గవ మహాసభల జయప్రదానికి ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కే రాజయ్య పిలుపునిచ్చారు.
కొండాపూర్ మండలం లోని తేర్పూ లు గ్రామంలో మహాసభల జయప్రదానికి ఇల్లు,ఇల్లు తిరిగి విరాళాలు సేకరించడం జరిగింది.ఈ సందర్భంగా కే రాజయ్య మాట్లాడుతూ... కొండాపూర్ మండలంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పటికీ మండల ప్రజానీకానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పరిశ్రమల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని, స్థానికులకు వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి కనీస సౌకర్యాలు అయినటువంటి ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ లాంటివి కల్పించకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు వెదజల్లే కాలుష్య జలాల వలన చెరువులు కుంటలు చెడిపోయి పంటలు పండకుండా రైతాంగానికి నష్టం కలిగిస్తున్న పరిశ్రమలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించకుండా, కార్మిక హక్కులను కాలరాస్తున్న యాజమాన్యంపై రాబోయే రోజుల్లో ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వాడు నెంబర్ బి నరసింహారెడ్డి మండల కమిటీ సభ్యులు బాబురావు సిపిఎం నాయకులు పాండు పి శ్రీకాంత్ పి నర్సింలు కే మధు గౌడ్ బి శ్రీకాంత్ సుదర్శన్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పదవి కాలం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.










**సత్యమేవ జయతే -ఖమ్మం** అధినేత కెసిఆర్ గారి నాయకత్వంలో విజయవంతంగా ఎమ్మెల్సీగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న తాతా మధుసూదన్ గారికి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు మరియు నాయకులు, కార్యకర్తలు..ఖమ్మం జిల్లా యువజన నాయకులు బలుసు మురళీకృష్ణ గారు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గార్లు పాల్గొని కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా తాతా మధుసూదన్ గ మాట్లాడుతూ తనపై ఇంతగా ఆధార అభిమానాలు చాటుతున్న ప్రతి ఒక్కరికి వారు మొదటిగా కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆశీర్వాదంతో ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యుడిగా మరియు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించబడి పార్టీ బలోపేతం కోసం పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అధికారం ఉన్నా లేకున్నా కెసిఆర్ గారి మార్గదర్శనంలో ప్రజలకు సేవలు అందిస్తూ, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడమే తన తన లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య, తాళ్లూరి జీవన్ కుమార్, లీగల్ సెల్ బిచ్చాల తిరుమల రావు, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, కోడిరెక్క ఉమా శంకర్, నెమలికొండ వంశీ, పార్టీ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, బంక మల్లయ్య, శంకర్, బిక్షమయ్య, సద్దాం షేక్, చావా శ్రీనివాస్, మద్దెల విజయ్, యూత్ నాయకులు షారుక్, పోట్ల నితీష్, విద్యార్థి విభాగం మునాఫ్,

# యంత్రలక్ష్మి ఎక్కడ....?

**యంత్రలక్ష్మి ఎక్కడ....?**

**-జాడలేని వ్యవసాయ పనిముట్ల సబ్సిడీ**

**-అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అందిన పథకం**

**తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా రైతులకు ఈ పథకం కరువు.**

**-గతం లేక రైతులు సొంతంగానే కొనుకుంటున్నారు.**

**ఇప్పుడున్న రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యంత్ర లక్ష్మీ పథకం అమలయ్యే విధంగా చూడాలని కోరుతున్న తెలంగాణ రైతులు**





**సత్యమేవ జయతే- తెలంగాణ** రైతాంగానికి మరింత మేలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమల్లోకి తెస్తున్నాయి. అయితే వీటిలో కొన్ని కూడా రైతులకు అందుబాటులోకి రావడం లేదు. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం యంత్ర లక్ష్మి పథకం కింద ఎంతో మంది రైతులు సబ్సిడీ రాయితీ కింద ట్రాక్టర్లు తీసుకునేవారు. దీని ద్వారా రైతులకు ఎంతో మేలు జరిగింది. అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఈ పథకం జాడ లేకుండా వెళ్ళిపోయింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చింది. ఇది మన రాష్ట్రం మళ్లీ ఎంత లక్ష్మి పథకం ట్రాక్టర్లు సబ్సిడీ కింద ఇస్తారని ఎంతో మంది రైతులు ఎదురు చూశారు. కానీ వారి ఆశలు ఆవిరి అయిపోయినాయి. పదేళ్ల తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో యంత్ర లక్ష్మి జాడే లేదు. ఎదురు చూసి చూసి చూసి రైతన్న కన్నులు కాయలు కాసాయి. వ్యవసాయ కార్యాలయాల్లో చుట్టూ తిరిగి తిరిగి రైతన్నల చెప్పులు అరిగిపోయాయి. ఇప్పుడు మళ్లీ 2024 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తెలంగాణ ప్రజలు ఈసారైనా రేవంత్ ప్రభుత్వం యంత్ర లక్ష్మి పథకాన్ని అమలు చేస్తే బాగుండేది ఎంత లక్ష్మి పథకం ద్వారా రాయితీ ద్వారా సబ్సిడీ కింద ట్రాక్టర్లు ఇస్తే వ్యవసా యం సులభతరం అవుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కూడా యంత్ర లక్ష్మి పథకం పైన దృష్టి సారించి రైతులకు ఈ పథకం మళ్లీ తీసుకురావాలని కోరుతున్నారు.సాగులో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా రైతులకు వ్యవసాయ పరికరాలను 50శాతం సబ్సిడీపై అందించే విధంగా ప్రభుత్వం యంత్రలక్ష్మి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తేవాలని. దీని ద్వారా రైతులకు ట్రాక్టర్లు, ఇతర ఆధునిక వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై వచ్చే అవకాశాలు ఉంటాయని, ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి తద్వారా ఖర్చు తగ్గించి రైతుకు ఎక్కువ లాభాలు కలిగించే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలుచేస్తె బాగుంటుందని సాగు సామగ్రి (గొర్లు, నాగళ్లు, దమ్ముచక్రాలు, రోటోవేటర్లు, కేజీవీల్సు తదితరాలు) అలాగే హార్వెస్టర్లు, వరినాటే యంత్రాలను కూడా 50శాతం సబ్సిడీతో సరఫరా చేస్తే బాగుంటుందని తెలంగాణ రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో యంత్రలక్ష్మి పథకం కింద కేటాయించిన నిధుల్లో సగానికి పైగా ట్రాక్టర్లకే కేటాయించారు. దీంతో సన్న,చిన్నకారు రైతులకు సాగు సామగ్రి అందలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టి ఈ సారైనా యంత్రాలు అందుతాయా ? అందవా అని ఆశతో ఎదురు చూస్తున్నారు. రైతుల ఆశలు అడియాశలు కాకుండా రేవంత్ ప్రభుత్వం ఈ పథకం పైన ప్రత్యేక దృష్టి పెట్టి ఎంత్ర లక్ష్మి పథకం మళ్లీ ప్రారంభం చేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఒక ట్రాక్టర్ కొనాలంటే 8 లక్షల50 వేల నుండినుంచి 90 వేల వరకు ఉంది. ట్రాక్టర్ పరికరాలు మార్కెట్లో రోటోవేటర్ పూర్తి ధర రూ. 1 లక్ష 25 వేల రూపాయల వరకు ఉంది. అలాగే కేజీ వీల్సు 56000, కల్టివేటర్ రూ.36వేలు. ఫ్లవ్ రూ. 45వేలు ఉన్నాయి. గడ్డిని కట్టలు కట్టే బేలార్ కటింగ్ యంత్రం రూ. 4లక్షల వరకు ధర పలుకుతోంది. ఇవన్నీ గతంలో అనగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో సగం ధరకే తెలంగాణ ఏర్పడిన తర్వాత యంత్ర లక్ష్మి పథకం మొత్తం కరువైపోయింది. తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇస్తామని ఆశపెట్టడంతో రైతులు ఏళ్లతరబడి వీటి కోసం ఎదురుచూసారు కానీ ప్రభుత్వం విఫలం అవడంతో రైతులు నిర్లక్ష్యం చెందారు. ప్రభుత్వం ఇచ్చే సాయం కోసం ఎదురుచూసి ఇక గత్యంతరం లేక వీటిని సొంతంగానే కొనుగోలు చేస్తున్నారు. మరికొందరు అద్దెకు తెచ్చుకొని తమ వ్యవసాయ పనులుచేసుకుంటున్నారు. కాబట్టి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి రైతుల కోసం ప్రత్యేకంగా ఎంత యంత్రలక్ష్మి పథకాన్ని కూడా తీసుకువచ్చి ఇందులో 50 శాతం సబ్సిడీ కింద ట్రాక్టర్ మరియు దాని పరికరాలు ఇస్తే వ్యవసాయం సులభతరం అవుతుందని రైతులు కోరుతున్నారు.

# నిర్విఘ్నంగా జిల్లా వీరశైవ లింగాయత్ జిల్లా భవనానికి కృషి చేస్తా..

**సత్యమేవ జయతే -సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు...
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ లు హాజరయ్యారు...
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న వీరశైవ లింగాయత్ జిల్లా కార్యవర్గానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపి వారిని శాలువాతో సత్కరించారు...సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కామెంట్స్...మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చింటే జిల్లా వీరశైవ లింగాయాత్ జిల్లా భవనానికి కోటి రూపాయలు మంజూరు చేయిస్తుండే... గత ప్రభుత్వం అయంలోనే మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో జిల్లా భావానికి స్థలం నిధులు కేటాయించారు
ప్రభుత్వం మారిన జిల్లా వీరశైవ లింగాయత్ భావన నిర్మాణానికి కృషి చేస్తా ... ప్రతి ఎన్నికల్లో లింగయత్ సమాజం నా వెంట ఉండి నాకు పూర్తి మద్దతు తెలిపారు... లింగాయత్ సమాజానికి నా పూర్తి మద్దతు ఉంటుంది...



సత్యమేవ జయతే



# ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఎస్ఎన్ఎల్ / డాట్ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం












**సత్యమేవ జయతే-ఖమ్మం జనవరి 5 2025,:-** ఖమ్మం నగరంలోని స్థానిక మంచి కంటి మీటింగ్ హాలు నందు ఆదివారం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఎస్ఎన్ఎల్ / డాట్ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సుమారు 300 మందిని హాజరు కావడం జరిగిందని ఈ సందర్భంగ వారు తెలియజేసినారు బిఎస్ఎన్ఎల్ లో 1980 నుంచి 2024 వరకు పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ కలిసి ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేసినందుకు కమిటీ వాళ్లు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూలి గత జ్ఞాపకాలను - గుర్తు చేసుకోనే సంభరం. భావితరాలకు అందించే మంచి అవకాశమని కొనియాడారు, బిఎస్ఎన్ఎల్ సంస్థను కాపాడుకునేందుకు ప్రతి ఒక్క ఉద్యోగస్తుడు, కార్మికుడు ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు సంపత్ అన్నారు. ఈ కార్యక్రమంలో జె.సంపత్ రావు, జి. సాంబశివరావు, బిఎస్ఎన్ఎల్ ఈ యు ప్రెసిడెంట్ %డ% సెక్రటరీ, పి అదోకబాబు, సీనియర్ నాయకుడు, బిఆర్. వీరాస్వామి %డ% రామచంద్రుడు ఏఐ బీడీపీఏ సర్కిల్ అధ్యక్షుడు %డ% సెక్రటరీ, కె. గోపాలరావు, %డ% ఎం తిరుమలాచార్యులు, అధ్యక్షులు %డ% ప్రధాన కార్యదర్శి, %జప్త%. వనశ్రీ, పద్మావతి, వెంకటలక్ష్మి, మహిళా నాయుకులు, కె. రాజేంద్రప్రసాద్, చ. శ్రీనివాసరావు, వివి జె.నాగేశరావు.పి .అశోక్ బాబు, సిహెచ్. శ్రీనివాసరావు,టీ. శంకర్ రావు.

# పెద్దారెడ్డిపేట గ్రామ అభివృద్ధే లక్ష్యం.....







## కాంగ్రెస్ నాయకులు కుమ్మరి లింగయ్య

**పుల్కల్ జనవరి 05 సత్యమేవజాయతే న్యూస్** :-ఆదివారం పెద్ద రెడ్డి పేట గ్రామంలో క్యాలెండర్లు ఆవిష్కరణ చేసి గ్రామంలో ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కుమ్మరి లింగయ్య మాట్లాడుతూనేను పుట్టిన నా గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు కుమ్మరి లింగయ్య అన్నారు. పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామంలో ఆయన ఇంటి వద్ద కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో యువత ఎవ్వరికి బానిస కాకుండా గ్రామ అభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఉన్నతమైన ఉద్యోగాన్ని వదులుకొని గ్రామంలో సేవచేస్తున్నానని అన్నారు. మూడు నెలల్లో గ్రామంలో బోర్లు, రోడ్లు, మోరిలతో పాటు అనేక ఇండ్లకు మంచినీటి సౌకర్యం లాంటి పనులను తన స్వంత డబ్బులతో ఏర్పాటు చేశామన్నారు. గతంలో మా కుటుంబం పూట గడవని స్థితిలో మంచినీళ్లు తాగి బ్రతికిన రోజులు ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు ఎవ్వరికి రాకుండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆందోల్ నియోజకవర్గంలో ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దటానికి అందరూ సేకరించాలని కోరారు. తను కష్టపడి సంపాదించిన దాంట్లో నుండి గ్రామ అభివృద్ధికి ఖర్చు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దగొల్ల సుభాష్, ఎర్ర మల్లేశం, చోటేసాబ్, కునదొడ్డి ప్రభు, పట్నం ప్రవీన్, బండల్ల మల్లేశం తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో యువతీ యువకులకు అండగా నిలవాలన్న లక్ష్యంతో జాబ్ క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం





**సత్యమేవ జయతే -హైదరాబాద్**

మహాత్మ జ్యోతీరావు పూలే ప్రజాభవన్‌లో జరిగిన రాజీవ్ గాంధీ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా %ఖూాజ% సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారితో కలిసి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద సింగరేణి సౌజన్యంతో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కుల పంపిణీ చేశారు.

సివిల్స్ లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయలు ఆర్థిక సహాయం కాదని, ప్రోత్సాహకంగా భావించాలని ముఖ్యమంత్రి అన్నారు.

గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే స్వతంత్ర భారత చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా 55,143 ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని వివరించారు.

ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఉమ్మడి ఏపీ సహా తెలంగణ ఏర్పడిన 14 ఏళ్లుగా గ్రూప్ 1 నిర్వహించలేదని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందుకు ఉన్న అడ్డంకులు, కుట్రలను అధిగమించి 563 గ్రూప్ 1 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించామన్నారు. వచ్చే మార్చి 31 లోగా గ్రూప్ 1 ఉద్యోగాల నియామకాలను పూర్తి చేయబోతున్నామని చెప్పారు. సాధించాలన్న పట్టుదల ఉంటేనే




విజయం వరిస్తుందని, ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతి ఒక్కరూ సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. రేపటి భవిష్యత్తులో మీరు భాగస్వామ్యం కావాలని, అత్యధికంగా సివిల్ సర్వీసెస్ సాధించి తెలంగాణ ముందు భాగంలో నిలపాలని ఆకాంక్షించారు. సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులను ప్రభుత్వం అన్నిరకాలుగా ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని, సివిల్స్ సర్వీసెస్‌లో దేశంలోనే అత్యధికంగా ఎంపికవుతారని గర్వంగా చెప్పుకునే స్థాయికి తెలంగాణ చేరుకోవాలని ముఖ్యమంత్రి గారు ఆకాంక్షించారు. ఇదే వేదికగా సింగరేణి సిబ్బందికి ఆర్థిక భద్రత కల్పించడానికి ప్రతి కార్మికుడికి 1.25 కోట్ల ప్రమాద బీమా భద్రత కల్పించడానికి సంబంధించి సింగరేణి సంస్థకు బ్యాంక్ ఆఫ్ బరోడాకు మధ్య ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి సమయంలో సింగరేణి చైర్మన్, సీఎండీ బలరాం నాయక్ గారు, బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు గారితో పాటు కోల్ బెల్ట్ ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.



## తెల్లాపూర్ లో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఎకళ్యాణ మాసంలో పాల్గొని పూజలు నిర్వహించిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**సత్యమేవ జయతే-పటాన్ చెరువు** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం తెల్లాపూర్ లో ఆదివారం నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి . హాజరైన స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు.

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి



**సత్యమేవ జయతే-గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి** సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో కేశిరెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న తాటిపాముల కనకయ్య తండ్రి శ్రీశైలం, వయస్సు 60, వృత్తి, కూలి, జగదేవపూర్ గ్రామం గారిని ఏదో గుర్తు తెలియని వాహనం వెనకనుండి ఢీకొట్టగా, తలకి తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే చనిపోయాడు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు అని తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీసభ్యులు నాగాసీతారాములు





**సత్యమేవ జయతే- భద్రాద్రి కొత్తగూడెం** 1)వైరానియోజకవర్గం,జూలూరుపాడు మండలం,మాచినేనిపేట గ్రామం నందు లకావత్ గిరిబాబు గారి తల్లి గారు లకావత్ లక్ష్మీ గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. 1)కొత్తగూడెం నియోజక వర్గం,

సుజాతనగర్ గ్రామం నందు కుంచం.శ్రీను గారి దశదిన కార్యక్రమానికి హాజరయి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేయడం జరిగింది.

వీరితోపాటుగా ఈ కార్యక్రమాలలో %ూదీజ% కొత్తగూడెం పట్టణ ఉపాధ్యక్షులు జయప్రకాష్, బొబ్బాల.వెంకట్ యాదవ్, నాగాబిక్షం,హరి,రమేష్,రెడ్డి ,కృష్ణ, మరియు నాయకులు కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా బంగరి గారి విజయరావు ఉపాధ్యక్షులుగా రేండ్లపల్లి కృష్ణ ఏకగ్రీవ ఎన్నిక



**సత్యమేవ జయతే సదాశివపేట్** మాదిగలకు న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ ఒకటే మార్గమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆయిలాల శంకర్ మాదిగ అన్నారు. ఆదివారం సదాశివపేట్ మండల పరిధిలోని మద్దికుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. తధానంతరం ఎమ్మార్పీఎస్ సదాశివపేట మండల అధ్యక్షులుగా బంగరి గారి విజయరావు ఉపాధ్యక్షులుగా రేండ్లపల్లి కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శంకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు నోటిఫికేషన్లు వేయరాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు విజయరావు మాట్లాడుతూ మాదిగలు ఐక్యమత్యంతోకలిసి పోరాటం చేసి మన హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మాపై నమ్మకంతో ఇట్టి అవకాశం కల్పించిన జిల్లా నాయకులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యమ్మ జిల్లా ప్రచార కార్యదర్శి రమేష్ కొండాపూర్ మండల అధ్యక్షులు రాకేష్ దాసరి సంఘం నాయకులు దుర్గేష్ మద్దికుంట గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు గడ్డం ప్రేమానందం బంగారు గారి బాబు గంగిడి ప్రభు మర్పల్లి పరమయ్య బంగారు గారి ఏసు భాస్కర్ యేసు తదితరులు పాల్గొన్నారు

## "డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనలో అపశృతి....

## అదుపుతప్పి బోల్తా పడిన పోలీస్ వాహనం..



**సత్యమేవ జయతే : జనగామ :** వరంగల్ జిల్లా : తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. వరంగల్ వెళ్తున్న భట్టి విక్రమార్క కాన్వాయ్‌లోని పోలీస్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటన జనగామలోని పెంబర్తి కళాతోరణం వద్ద చోటు చేసుకుంది. అయితే వాహనంలో ఉన్న ఎస్ఐ చెన్నకేశవులు, డ్రైవర్లకు స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రాణాపాయం తప్పడంతో ఇటు పోలీసులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

సత్యమేవ జయతే



## ఇంటి ఇంటికి నేరుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు



**సత్యమేవ జయతే- సత్తుపల్లి** ఇంటింటికి నేరుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న సందర్భం లో సత్తుపల్లి పట్టణ ప్రజలు పలు సమస్యలు చెప్పగా, నేరుగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజిని మరియు అపరి శుభ్రం గా వున్న ప్రదేశాల ను చుసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వెంటనే సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ గారి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని, డ్రైనేజి, ప్రాంతాల పరిశుభ్రత పాటించాలి అని ఆదేశించారు.. సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ గారి నిర్లక్ష్య వైఖరిపై ఫోన్ లో పండిపడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్ .. అన్ని వార్డ్ లో సమస్యలను పరిశీలస్తాను అని ఎమ్మెల్యే తెలిపారు...

## ఆదివారం కూకట్పల్లి రామాలయంలో అంగరంగ వైభవంగా గోదాదేవి సారే ఉత్సవ కార్యక్రమాలు



**సత్యమేవ జయతే- కూకట్పల్లి** ఆదివారం కూకట్పల్లి రామాలయంలో అంగరంగ వైభవంగా గోదాదేవి సారే ఉత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారి మనవరాలు ఐరా మరియు అభిరా అమ్మవారి అలంకరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు..

## అక్బరుద్దీన్ ఓవైసీను కలిసిన ఖేడ్ ఎంఐఎం నాయకులు



**సత్యమేవ జయతే - నారాయణఖేడ్:**ఎంఐఎం పార్టీ శాసనసభా పక్షనేత, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని హైదరాబాద్ దారుస్సలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆదివారం నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ కలిశారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ప్రజా సమస్యలపై, తాజా రాజకీయ పరిస్థితులపై అక్బరుద్దీన్ ఒవైసీతో చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ అంజద్,మజ్హార్, జబ్బార్,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రూ.15 వేలు ఒకే దఫాలో అందజేయాలి

### - ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి



**సత్యమేవ జయతే - నారాయణఖేడ్:**ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రైతుల పంట సాగుకు ఖరీఫ్ లో రూ,7,500లు రబీలో రూ,7,500లు రెండు పంటలకు సంవత్సరానికి రూ.15 వేలు రైతు భరోసా కింద అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం సరికాదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఒకే దఫాలో రైతు భరోసా రూ.15 వేలు వెంటనే విడుదల చేయాలని, నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో అసంపూర్తిగా ఉన్న బసవేశ్వర ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, అన్ని పంటల సాగుకు బోనస్ ఇవ్వాలని, సంవత్సరానికి వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు సైతం అందించే విధంగా సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి నరసింహారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాదల్గామ నగేష్, మాజీ వైస్ చైర్మన్ పరశురాం, నాయకులు సంగప్ప,మల్గొండ్డ, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజ నిర్మాణంలో సిసి కెమెరాల







### ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం

### ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి

**సత్యమేవ జయతే-మెదక్** మెదక్ జిల్లా ఎస్.పి..డి.ఉదయ్ కుమార్ రెడ్డి మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిదిలోని జీడిపల్లి గ్రామంలో దోమకొండ అనిత వెంకటరమణ సహకారంతో (68) సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి..డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని గ్రామాల మరియు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒకవేళ దొంగతనం జరిగినా సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో నేరాలు అరికట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అన్ని గ్రామాలలో,పట్టణాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేసే విధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని, మరియు ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. నేరాలను అదుపు చేయడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఎన్నో దొంగతనాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకొని కేసులు చేధించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని అందువల్ల సిసి కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలని కోరారు. అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో ప్రదాన కూడల్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తూప్రాన్ డి.ఎస్.పి .ఎస్.వెంకట్ రెడ్డి , తూప్రాన్ సి.ఐ..రంగకృష్ణ, మనోహరాబాద్ ఎస్.ఐ.సుభాష్ గౌడ్ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు తెలంగాణ రైతుల అభివృద్ధి కి అద్భుత అవకాశం!







### -తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా

**సత్యమేవ జయతే-ఖమ్మం** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జంగ్గా క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆయిల్ పామ్ హబ్ మార్చాలని అన్నారు.ఖమ్మం జిల్లా రైతుల అనుభవాలతో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ పెంచాలి.ఆయిల్ ఫెడ్ సిబ్బంది తో సమీక్షా సమావేశంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆదేశం. ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రెండు రోజులు గా (శనివారం,ఆదివారం) తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆయిల్సిబ్బంది తో పర్యటించారు. -ఖమ్మం జిల్లా సత్తు పల్లి మండలం సత్యనారాయణ పురం గ్రామంలో ఆదివారం ఉదయం ఆయిల్ పామ్ సాగు లో భాగమైన అంతర్ పంటలు కోకో, వక్కాప్రాసెంగ్ యూనిట్, నర్సరీలను తెలంగాణ ఆయిల్ ఫెడ్ అధికారులతో కలసి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సందర్శించారు.

ఆయిల్ పామ్ లో ఏయే పంటలు అంతర్ పంటలు వేసుకోవచ్చు... లాభదయకంగ ఉండి రైతులకు నష్టం రాని పంటలు యేవేవి ఉన్నాయో తెలుసుకున్నార -ఆయిల్ పామ్ సాగు లో అంతర్ పంటగా వేసే వక్కా. మొక్కలు ఎకరానికి 220 మొక్కలను వేసుకోవచ్చునని ఆయిల్ పామ్ సాగు నిపుణులు రాజశేఖర్ రెడ్డి చైర్మన్ రాఘవ రెడ్డి కి వివరించారు.

ప్రారంభ దశలో మునగ వేసుకోవచ్చని దానిని పెంచే విధానం పై కూడా అవగహన తెలంగాణ లోని ఇతర జిల్లాల ఆయిల్ పామ్ సాగు రైతులకు వివరించాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తన వెంట ఉన్న ఆయిల్ ఫెడ్ అధికారులకు సూచించారు.

-రైతును రాజు చేసేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకోని పనిచేస్తోందని చైర్మన్ రాఘవ రెడ్డి పెర్కొన్నారు.దానిలో భాగంగానే వ్యవసాయరంగం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి ఎకకాలంలో 2 లక్షల రుణ మాఫీ,ఇపుడు రైతు భరోసా,కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద 12 వేలు అందిస్తూ రైతన్న నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆచరణ లో చూపిస్తుందని రాఘవ రెడ్డి అన్నారు. -ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన రైతు బిడ్డ వ్యవసాయ రంగం విశేష అనుభవం ఉన్న గౌరవనీయులు తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయ మంత్రిగా ఉండడం కూడా తెలంగాణ రైతాంగం కు మేలు జరుగుతున్న విషయం తెలిసేందేనన్నారు.

రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు పెరుగుతోందని నేడు ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ ద్వారా 8 లక్షలకు పైగా పామాయిల్ మొక్కలు అందుబాటులోకి తెచ్చామని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వివరించారు. -రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెంచేందుకు ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ స్పెషల్ డ్రైవ్ చెపట్టిందని అందులో భాగంగానే క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నామని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పెర్కొన్నారు.

అంతర్ పంటలలో కోకో, దాసిన చక్కా. లవంగం,మునగ ఇవి ఆంధ్ర బార్డర్ జిల్లా అయిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేస్తున్నారని ఇవే పంటలు తెలంగాణ ఇతర జిల్లాల్లో నేలలకు అనుకూలమా కాద అన్నది కూడా భూసార పరిక్షలు,ఇతర విషయాలు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ తెలుసుకోని రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వివరించారు. పామాయిల్ రైతులకు ఆయిల్ ఫెడ్ సిబ్బంది క్షేత్రస్థాయితో అందుబాటులో వుండి రైతుల సమస్యలు, అనుమానాలను తొలగించి సాగు విస్తారణ పెంచాలని సూచించారు. ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులు రైతులకు కావాల్సిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆదేశించారు.-ఆయిల్ పామ్‌లో అంతర్ పంటగా వేరుశనగ,కోకో,పత్తి,నాటుకోళ్ల పెంపకం,ఇతర అంతర్ పంటలను వేసుకొని అధిక ఆదాయం ఎలా పొందవచ్చునో ఖమ్మం రైతుల అనుభావాలను తెలంగాణ ఇతర జిల్లాల పామాయిల్ రైతులకు అవగాహన కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి,అశ్వారావు పేట ప్రాజెక్ట్ మేనేజర్ నాగాబాబు,మేనేజర్ కళ్యాన్ బాబు.. డి.వో బాలక్రిష్ణ,రాజశేఖర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా వాసికి పండగ సాయన్న అవార్డు



**సత్యమేవ జయతే :మెదక్** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన పోచమ్మల అశ్విని ముదిరాజ్ కు పండగ సాయన్న అవార్డు లభించింది.ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో పండగ సాయన్న సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం,ట్రస్ట్ ఫౌండర్ శివ ల చేతుల మీదుగా అశ్విని అవార్డు అందుకుంది. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల చేతిలో భారతీయులు అల్లాడిపోతున్న సమయంలో పెద్దదారి వ్యవస్థను కూకటివేళ్లతో సహా కదిలించిన మహాత్ముడు పండగ సాయన్న అని వారు కొనియాడారు.తనను జైలులో నిర్బంధించగా జైలు గోడలను బద్దలు కొట్టుకొని వచ్చిన మహాబలవంతుడన్నారు. పెద్దోళ్లను దోచి పేదోళ్లకు పంచిపెట్టేవాడని గుర్తుచేశారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి పండగ సాయన్న అని, అయన గొప్పతనం గురించి ఎంత చెప్పిన తక్కువేనన్నారు. అనంతరం అవార్డు గ్రహిత అశ్విని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు నేను చేస్తున్న సేవలను గుర్తించి నాకు మహనీయుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న ముదిరాజ్ గారి రాష్ట్రస్థాయి సేవా అవార్డు ఇవ్వడం తో సంతోషం గా ఉందన్నారు.తనకు వచ్చిన అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, మహిపాల్ యాదవ్ , నిజ్జన రమేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా ఎన్నికలకు వెళితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ను ఇంటి బాట పట్టించడమే లక్ష్యంగా పనిచేస్తాం

**సత్యమేవ జయతే- వరంగల్** స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా ఎన్నికలకు వెళితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ను ఇంటి బాట పట్టించడమే లక్ష్యంగా పనిచేస్తాం అని ఉద్యమిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ సాధనకై త్వరలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట కేంద్రంగా వికలాంగుల రాజ్యాధికార మహాసభ నిర్వహిస్తున్నట్లు ప్రకటన



స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు వెళితే రేవంత్ రెడ్డి సర్కారు ను ఇంటి బాట పట్టించడమే లక్ష్యంగా ఉద్యమిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు ఆదివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో సంఘం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్వతంత్ర భారతావనిలో ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల జీవితాలతో సకలాంగుల పాలకులు చెలగాటం ఆడుతూ వికలాంగుల ఓట్లతోని గద్దెనెక్కుతూ అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తు వికలాంగుల సమాజాన్ని రాజ్యాధికారానికి దూరం చేస్తూ వస్తున్నారని ఇక వికలాంగులపై సకలాంగుల పెత్తనం సాగనిచ్చేందుకు వికలాంగుల సమాజం సిద్దంగా లేదని విద్య ఉద్యోగ రంగాల్లో వికలాంగుల సమాజానికి రిజర్వేషన్ సాధించుకున్న మాదిరిగానే చట్టసభల్లోను రిజర్వేషన్ సాధించుకునేందుకు వికలాంగుల సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చి చట్టసభల్లో రాజ్యాధికారం సాధించుకోవడమే లక్ష్యంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తుందని త్వరలోనే రాజస్థాన్ చతిస్గడ్ రాష్ట్రాల తరహాలోనే తెలంగాణలోని వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా వద్దన్నపేట కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం నాయకులు జాదవ్ పందరి లకావత్ మోహన్ ఎస్టీ సెల్ మహిళా నాయకురాలు సుజాత బీసీ సంఘం నాయకులు బ్రహ్మం మైనార్టీ సెల్ నాయకులు షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే
సోమవారం 06 జనవరి 2025

# ఆత్మ రక్షణకు క్రమశిక్షణకు కరాటే దోహదం..







## -నీలం మధు ముదిరాజ్..

## ఎసక్సెస్ శోటోకాన్ కరాటే 8 వ రాష్ట్రస్థాయి

## పోటీల ప్రారంభోత్సవంలో టీజీ ఐఏఎస్ చైర్మన్

## నిర్మల జగ్గారెడ్డి మరియు నీలం మధు

**సత్యమేవ జయతే- కంది**స్వీయ ఆత్మరక్షణకు క్రమశిక్షణకు కరాటే విద్య దోహదం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.
ఆదివారం సంగారెడ్డి నియోజకవర్గం కంది మండలం ఎద్దుమైలారం గ్రామ పరిధిలోని ఓడిఎఫ్ సారత్ కమ్యూనిటీ హాల్లో నిర్వాహకులు శ్రీనివాస్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8 వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే పోటీలను సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. నిర్మలా జగ్గారెడ్డి, నీలం మధు మాట్లాడుతూ యుద్ధకళగా ప్రచారంలోకి వచ్చిన కరాటే వ్యక్తిగత ఆత్మ రక్షణతో పాటు వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ రక్షణ కోసం కరాటే ను నేర్చుకోవాలని వారు సూచించారు. కరాటే శిక్షణ అందిస్తూ ఎంతోమంది కరాటే సాధకులను తయారు చేస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులను నీలం అభినందించారు. భవిష్యత్తులో కరాటే యోధులకు పూర్తిస్థాయిలో తన సహాయ సహకారాలు అందిస్తానని నీలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి రాజు, తలారి ఈశ్వర్, తాజా మాజీ సర్పంచ్ మల్లారెడ్డి,మోకిలా వెంకటేష్, రాజు గౌడ్,బాలు,సతీష్, పాండు,గోపాల్, నిర్వాహకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా ఎన్నికలకు వెళితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ను ఇంటి బాట పట్టించడమే లక్ష్యంగా పనిచేస్తాం

**సత్యమేవ జయతే- వరంగల్** స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా ఎన్నికలకు వెళితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ను ఇంటి బాట పట్టించడమే లక్ష్యంగా పనిచేస్తాం అని ఉద్యమిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ సాధనకై త్వరలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట కేంద్రంగా వికలాంగుల రాజ్యాధికార మహాసభ నిర్వహిస్తున్నట్లు ప్రకటన
స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు వెళితే రేవంత్ రెడ్డి సర్కారు ను ఇంటి బాట పట్టించడమే లక్ష్యంగా ఉద్యమిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు ఆదివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో సంఘం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె



భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్వతంత్ర భారతావనిలో ఏండ్ల తరబడి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల జీవితాలతో సకలాంగుల పాలకులు చెలగాటం ఆడుతూ వికలాంగుల ఓట్లతోని గద్దెనెక్కుతూ అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తు వికలాంగుల సమాజాన్ని రాజ్యాధికారానికి దూరం చేస్తూ వస్తున్నారని ఇక వికలాంగులపై సకలాంగుల పెత్తనం సాగనిచ్చేందుకు వికలాంగుల సమాజం సిద్దంగా లేదని విద్య ఉద్యోగ రంగాల్లో వికలాంగుల సమాజానికి రిజర్వేషన్ సాధించుకున్న మాదిరిగానే చట్టసభల్లోను రిజర్వేషన్ సాధించుకునేందుకు వికలాంగుల సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చి చట్టసభల్లో రాజ్యాధికారం సాధించుకోవడమే లక్ష్యంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తుందని త్వరలోనే రాజస్థాన్ చతిస్గడ్ రాష్ట్రాల తరహాలోనే తెలంగాణలోని వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా వర్ధన్నపేట కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం నాయకులు జాదవ్ పండరి లకావత్ మోహన్ ఎస్టీ సెల్ మహిళా నాయకురాలు సుజాత బీసీ సంఘం నాయకులు బ్రహ్మం మైనార్టీ సెల్ నాయకులు షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఉన్న (క్రైట్స్) పతంగుల దుకాణాలలో చైనా మాంజ గురించి తనిఖీలు చేసిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్



**సత్యమేవ జయతే -సిద్దిపేట్** సిద్దిపేట పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఉన్న (క్రైట్స్) పతంగుల దుకాణాలలో చైనా మాంజ గురించి తనిఖీలు చేసిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్



ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం క్రైట్స్ పతంగుల షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఎవరైనా కలిగి ఉన్నా ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాల్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరం రోడ్లపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా అది చూడకుండా మెడకు కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు కూడా జరిగాయి. మరియు పర్యవరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది.ఏవరైన చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజేశం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యప్ప సొసైటీలో ఐదంస్థుల భవనం కూల్చివేస్తున్న హైడ్రా

## గతేడాదే యజమానికి నోటీసులు జారీచేసిన జీహెచ్ఎంసీ

## ప్రధాన రహదారికి పక్కనే అక్రమంగా నిర్మించినట్లు తేల్చిన హైడ్రా

## ఆదివారం ఉదయం బుల్డోజర్లతో బిల్డింగ్ కూల్చివేత షురూ

**సత్యమేవ జయతే-మాదాపూర్** మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీలో




అక్రమంగా నిర్మించిన ఐదంస్థుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. శనివారం ఈ భవనాన్ని పరిశీలించిన హైడ్రా చీఫ్ రంగనాథ్, ఇతర అధికారులు.. ఆదివారం ఉదయం భారీ బుల్డోజర్లతో వచ్చి కూల్చివేత పనులు ప్రారంభించారు. అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్ కు ఆనుకుని ఉన్న ఈ భవనం అక్రమ కట్టడమని హైడ్రాతో పాటు హైకోర్టు కూడా ఇప్పటికే నిర్ధారించింది. బిల్డింగ్ యజమానికి గతేడాదే నోటీసులు జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే హైడ్రా అధికారులు ఆదివారం ఉదయం బిల్డింగ్ కూల్చివేత పనులు మొదలు పెట్టారు.
మరోవైపు, సోమవారం నుంచి హైడ్రాలోప్రజావాణి కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రతి సోమవారం బుద్ధ భవన్ లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వహించనున్నారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణలపై ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఫిర్యాదుదారులు ఆధారాలతో రావాలని హైడ్రా సూచించింది. ముందుగా వచ్చిన 50 మందికి టోకెన్స్ ఇచ్చి.. దాని ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

# విద్యార్థి పై చదువుల కొరకు ఆర్థిక సహాయం

## - సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**సత్యమేవ జయతే-గుమ్మడిదల** గుమ్మడిదల గ్రామానికి చెందిన దేవర్ల ప్రభాకర్ కుమారుడు దేవర్ల కార్తీక్.. చదువుల్లో బాగా రాణించేవారు. అయినప్పటికీ కుటుంబ పరిస్థితి ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని సంప్రదించారు. ఈ మేరకు విద్యార్థి దేవర్ల కార్తీక్ పై చదువుల కొరకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చదువుల్లో బాగా రాణించి గ్రామానికి జిల్లానికి మంచి పేరు తీసుకురావాల్సిందిగా కోరారు. ఇందుక75: జుఅస

# తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**సత్యమేవ జయతే- హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సలహాదారులు శ్రీ వెం నరేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నియోజకావర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# 6న ఖేడ్ ఏరియా ఆసుపత్రికి ఎమ్మెల్యే రాక



**సత్యమేవ జయతే నారాయణఖేడ్:**నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న సమావేశానికి ముఖ్య అతిథిగా ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రానున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ అన్నారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ..ఈ నెల అనగా 6 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధిపై జరుగనున్న సమావేశానికి ఆసుపత్రి డెవలప్మెంట్ సొసైటీ కమిటీ చైర్మన్,ఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవరెడ్డితో పాటు జిల్లా డిసిహెచ్ఎస్ కమిటీ సభ్యులు ఆర్డీఓ,మున్సిపల్ కమిషనర్, చైర్మన్,వార్డు కౌన్సిలర్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు, మహిళాసమాఖ్య సభ్యులు హాజరు కానున్నారన్నారు.

# కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి - నున్నా నాగేశ్వరరావు





**సత్యమేవ జయతే- ఖమ్మం** తెలంగాణ రాష్ట్రంలో కేరళ హెల్త్ పాలసీ తీసుకొని రావడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బోడిపూడి విజ్ఞాన కేంద్రం, మరియు %జూవీ% పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో
ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సందర్భంలో అయినా లేదా మరే వేరే కొత్త వైరస్ రోగాలు వచ్చినా వాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టడంలో గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ లెఫ్ట్ ప్రభుత్వం ముందు వుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని, జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో వుంటాయని తద్వారా పేదలకు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని, ప్రధానంగా వైద్యుల కొరత, మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్ రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. ప్రయివేటు ఆసుపత్రి ఆధిక బిల్లులపై కూడా ప్రభుత్వం దృష్టి సారించి వైద్యం అనేది ప్రజలకు అందరికీ ఒక హక్కుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ తదితర అనారోగ్య సమస్యలకు డాక్టర్ లు పరిక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపులో బిపి షుగర్ వచ్చినప్పుడు వచ్చే హెల్త్ సమస్యలపై ప్రముఖ డాక్టర్ అనిల్ కుమార్ ఫిజియోథెరపీ సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ రావళ్ళ రంజిత్, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ రేష్మా దుర్గా , డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పి రాజేష్, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, పి ఝాన్సీ, పారుపల్లి అరుణ, ఎం. సుబ్బారావు , ఎస్.కె అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్, నర్రా రమేష్, శివనారాయణ, కళ్యాణం నాగేశ్వరరావు , పి కృష్ణ రావు, పి వాసు , స్వామి, జె వెంకన్న బాబు, సిహెచ్ భద్రం, పి.నాగేశ్వరరావు , పి గుమ్మడి బిక్షం, తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ కాలేజ్ హాస్టల్ ఘటన.. ఇద్దరు అరెస్ట్




**సత్యమేవ జయతే- మేడ్చల్**
బాత్రూం వీడియోల కేసులో బీహార్ రాష్ట్రానికి చెందిన కిశోర్, గోవింద్ అనే ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ ఇద్దరూ దురుద్దేశపూర్వకంగా బాత్రూంలోకి తొంగిచూసినట్లు, అమ్మాయిల గురించి అసభ్యకర వ్యాఖ్యలు చేసినట్టు గుర్తింపు

కాలేజ్ చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి, వార్డెన్ ప్రీతితో సహా మరో ఏడుగురిపై కేసు నమోదు

# ప్రాచీన కళలను కాపాడుకుందాం ప్రజానాట్యమండలి







**సత్యమేవ జయతే – సంగారెడ్డి బ్యూరో :** 23 24 25. ప్రజానాట్యమండలి వీధి నాటకోత్సవాలను జయప్రదం చేయాలంటూ మహిళా కోలాటం శిక్షణ శిబిరంలో మహిళలకు ఆటపాట శిక్షణ శిబిరం కోలాటం ముందుకు రావాలని మన కలల్ని వెలికి తీసేందుకు ప్రజానాట్యమండలి కృషి చేస్తుంది ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి శంకర్ గారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి ఆంజనేయులు ఏ నాగభూషణం జిల్లా నాయకులు దవులప్ప రాజు ఏసు సత్యనారాయణ కృష్ణ శ్రీలత పాల్గొన్నారు.

# పరిమళించిన మానవత్వం

**-బ్రెయిన్ డెడ్ అయిన కానిస్టేబుల్ పెద్దోళ్ల ప్రశాంత్ రెడ్డి అవయవ దానానికి సహకరించిన కుటుంబ సభ్యులు**

**అవయవదానం ద్వారా మరొక మనిషికి ప్రాణం పోయడం ఎంతో గొప్ప విషయం: సీపీ సుధీర్ బాబు**



**సత్యమేవ జయతే -రాచకొండ** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కందుకూరు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మరణించిన పెద్దోళ్ల ప్రశాంత్ రెడ్డి శరీర అవయవాలను కుటుంబ సభ్యులు మానవతా దృక్పథంతో దానం చేశారు. తమ కుటుంబ సభ్యుడు ఇక లేరనే బాధలో ఉన్నప్పటికీ ఆపదలో ఉన్న ఇతర ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చారు. డిసెంబర్ 28 వ తేదీన డ్యూటీ ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా రాత్రి పది గంటలకు గుర్తు తెలియని వాహనం ఢీకొనగా తలకు బలమైన గాయాలు తగిలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే చికిత్స నిమిత్తం మలక్ పేట యశోద ఆసుపత్రి తీసుకెళ్ళగా చికిత్స పొందుచూ శనివారం మరణించారు.ప్రశాంత్ రెడ్డి అవయవాలను తండ్రి రిటైర్డ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నాగిరెడ్డి, భార్య సౌమ్య జీవన్ దాన్ కు కిడ్నీలు, కాలేయం అప్పగించారు. తమ బిడ్డ ప్రాణం పోయిన బాధను తమ గుండెల్లో దాచుకుని కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు రావడాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు ఐపిఎస్ అభినందించారు. మృతుని కుటుంబాన్ని శాఖాపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఆర్గాన్ డొనేషన్ చేసిన వారు భౌతికంగా మరణించినప్పటికి జీవించి ఉన్నట్లేనని, అవయవదానం ద్వారా మరొక మనిషికి ప్రాణం పోయడం ఎంతో గొప్ప విషయం అని కమిషనర్ పేర్కొన్నారు. ఉప్పల్ లో ఆదివారం జరిగిన కానిస్టేబుల్ ప్రశాంత్ రెడ్డి అంత్యక్రియల ఖర్చులకు కమిషనర్ 90 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీ తరపున మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత రెడ్డి హాజరై ప్రశాంత్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈ కార్యక్రమంలో కందుకూరు ఇన్స్పెక్టర్ సీతారాం, రాచకొండ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్ భద్రారెడ్డి, రాచకొండ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ సువర్ణ, బ్యాచ్ మెట్స్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సంక్రాంతికి వారం రోజులు సెలవులు




**సత్యమేవ జయతే- హైదరాబాద్** తెలంగాణలో సంక్రాంతి సెలవులపై ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది స్కూళ్లకు జనవరి 11 నుంచి 17 వరకు, జూనియర్ కాలేజీలకు 11 నుంచి 16 వరకు హాలిడేస్ ప్రకటించింది. పాఠశాలలు తిరిగి జనవరి 18న (శనివారం) తెరుచుకోనున్నాయికాగా, అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జనవరి 13 నుంచి సెలవులు ఉండగా తాజాగా రెండు రోజులు ముందుగానే సెలువలు ప్రకటించింది.

# బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా యువజన నాయకులు బులుసు మురళీకృష్ణ, యువజన నాయకుడు షారుక్ అర్షత్ గార్ల ఆధ్వర్యంలో బాలింతలకు, వృద్ధులకు పండ్ల పంపిణీ..







**సత్యమేవ జయతే- ఖమ్మం** బిఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కెసిఆర్ గారి ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్, మాజీ మంత్రి శ్రీ తన్నీరు హరీష్ రావు గారి ప్రోత్సలంతో ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మరియు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీ తాతా మధుసూదన్ గారు బాధ్యతలు స్వీకరించి నేటికీ మూడు సంవత్సరాలు పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ నాయకులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు బాలింతలకు, ఎన్ఎస్పి క్యాంపు లోని జీవన సంధ్య వృద్ధాశ్రమం లో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యుడిగా పదవి బాధ్యతలు చేపట్టి మరియు ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించబడి విజయవంతంగా 3 సంవత్సరాల పదవి బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తున్న తాతా మధుసూదన్ గారు విజయవంతంగా వారి రాజకీయ ప్రస్తావన కొనసాగించాలని ఆకాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా యువజన నాయకులు బులుసు మురళీకృష్ణ, షారుక్ అర్షత్ గార్లతోపాటు పార్టీ నాయకులు సద్దాం షేక్ మరియు యూత్ విభాగం సభ్యులు మునఫ్, గుత్తా ప్రణయ్, కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, పసునూటి సురేష్, కంచర్ల సాయికుమార్, అభినవ్, నాని, కోనపర్తి గోపీనాథ్, విష్ణు, భరత్ చౌదరి, మనోజ్, ప్రజ్ఞాపూరం గణేష్, అయుబు ఛాయా, రాజు, శ్రీధర్, సన్నీ, అజిత్, చాణిక్య, గోపి, సోహెల్, హిమం, నిజాముద్దీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొండాయి గ్రామ కాంగ్రెస్ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ నాయకులు...

**కొండాయి గ్రామ కాంగ్రెస్ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ నాయకులు...**

**కార్యకర్తలకు నిత్యం అండగా ఉంటాం...**

**కొండాయి గ్రామ సమస్యలకు మంత్రి సీతక్క గారు త్వరలో పరిష్కారం చూపెట్టనున్నారు....**





**సత్యమేవ జయతే- ములుగు**
ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో మండల అధ్యక్షులు చిటమట రఘు గారి అధ్యక్షతన సమావేశమై పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలని కోరారు.ఈ రోజు కొండాయి గ్రామంలో ముఖ్య నాయకులతో సమావేశమై కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడి పని చేయాలని అదేవిధంగా ప్రజలందరికీ నాయకులు అందుబాటులోఉండాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందే, ఏమైనా లోటుపాటులు ఉంటే అధికారులతో మాట్లాడి సరిచేసి పేదలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అన్నారు.గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కష్టపడి పని చేయాలని కోరారు.రానున్న స్థానిక ఎలక్షన్లో వార్డు నెంబర్లనుండి సర్పంచ్, ఎంపీటీసీలు జడ్పిటిసి ల వరకు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని చేసుకోవాలని అందుకే ప్రజలందరికీ కూడా అందుబాటులో ఉండి సేవ చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు ప్రయాణము,500 రూపాయలకే గ్యాస్ పంపిణీ కార్యక్రమం,ఉచిత కరెంటు 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీ,రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ, సంవత్సరంలోనే 45438 ఉద్యోగాల భర్తీ,రైతులకు పండించిన పంటకు రైతు భరోసా కింద 500 రూపాయల బోనస్,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు. అందించడం జరిగింది
ఈ కార్యక్రమంల జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఖలీల్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, యూత్ జిల్లా కార్యదర్శి %వీణ% గౌస్ యూత్ బ్లాక్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, జిల్లా ఎస్పీ సెల్ నాయకులు దెబ్బకట్ల సత్యనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆలం నాగార్జున్ మాజీ ఉప సర్పంచ్ కురుసం మహేష్, కమలక్క , బొచ్చు ప్రకాష్, రేగుచెట్టు బాబు,మహేందర్ ,రాఘవయ్య సార్, తాటి పార్వతి,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటికి నేరుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు



**సత్యమేవ జయతే- సత్తుపల్లి** ఇంటింటికి నేరుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న సందర్భం లో సత్తుపల్లి పట్టణ ప్రజలు పలు సమస్యలు చెప్పగా, నేరుగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజిని మరియు అపరి శుభ్రం గా వున్న ప్రదేశాల ను చుసిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వెంటనే సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ గారి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని, డ్రైనేజి, ప్రాంతాల పరిశుభ్రత పాటించాలి అని ఆదేశించారు.. సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ గారి నిర్లక్ష్య వైఖరిపై ఫోన్ లో పండిపడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దయానంద్ .. అన్ని వార్డ్ లో సమస్యలను పరిశీలస్తాను అని ఎమ్మెల్యే తెలిపారు...

# మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు... ప్రభుత్వానికి ఆయన పేరు గుర్తుకురాలేదా?: డీకే అరుణ

**పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు ఎందుకన్న డీకే అరుణ**

**ప్రాజెక్టు కోసం జైపాల్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్న**

**జిల్లా కోసం తన తండ్రి, సోదరుడు ప్రాణాలు అర్పించారని వెల్లడి**



పాలమూరు ప్రాజెక్టుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం జైపాల్ రెడ్డి పేరు పెట్టడాన్ని ఖండిస్తున్నామని బీజేపీ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టు కోసం జైపాల్ రెడ్డి చేసింది ఏముందని ప్రశ్నించారు. కావాలంటే, నల్గొండ జిల్లాలో ప్రాజెక్టులకు జైపాల్ రెడ్డి పేరు పెట్టుకోవాలని సూచించారు. "పాలమూరును సస్యశ్యామలం చేసేందుకు మా నాన్న నర్సిరెడ్డి ఎన్నో పోరాటాలు చేశారు. చిట్టెం నర్సిరెడ్డి పేరు ప్రభుత్వానికి గుర్తుకురాలేదా? సీఎం రేవంత్ రెడ్డికి చరిత్ర తెలియకపోయినా, మా నాన్న సేవలు సీనియర్ మంత్రులకు గుర్తులేవా? జిల్లా కోసం మా నాన్న, సోదరుడు ప్రాణాలు అర్పించారు" అని డీకే అరుణ పేర్కొన్నారు.

# పాము కాటుకు శనగ మంత్రం..! గింజ చేతిపై పెడితే నురగలు కక్కుతున్న బాధితులు..!

85 శాతం పాములుల్లో విషం ఉండదు.. అలాంటి కాటు వేసినా.. ప్రాణానికి ప్రమాదం ఉండదు. కానీ, నిజంగా పాము కుట్టిందనే.. నమ్ముతూ ఇక్కడికి వస్తున్నారు. శనగ గింజకు.. విషం తీసే శక్తి ఉండదంటున్నారు వైద్యులు. సొమ్ము సిల్లిపడిపోవడానికి.. హిప్నాటిజం కారణమంటున్నారు డాక్టర్లు. ఈ నాటు వైద్యంతో ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందనే చెబుతున్నారు.ఇక్కడికి.. ప్రతి ఆదివారం.. 500 మందికి పైగా బాధితులు వస్తుంటారు.. పాము కాటు, తేలు కాటు.. కుక్క కాటు.. ఇతర క్రిమి కీటకాలకు గురైన బాధితులు క్యూకడుతున్నారు. వైద్యం ఆధునికంగా మార్పులు వస్తున్నా.. ఇక్కడ మాత్రం నాటు వైద్యం వైపు మొగ్గు చూపుతున్నారు. పాము కాటుకు గురైన వారు.. సొమ్మసిల్లిపడిపోతున్నారు. అంతేకాదు నోటి నుంచి నురుసులు కక్కుతున్నారు. శనగ గింజ చేతిలో పెడుతే.. ఏ జంతువు కాటు వేసినా తగ్గుతుందని జనం నమ్ముతున్నారు. మరోవైపు, శనగ గింజ నాటు వైద్యంపై పలు విమర్శలు వస్తున్నాయి.రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గత 40 ఏళ్లుగా.. ఈ శనగ గింజ నాటు వైద్యం కొనసాగుతుంది. పాము గానీ.. ఇతర జంతువులు కాటు వేస్తే, లక్ష్మయ్య అనే వ్యక్తి పేరు మీద ముడుపు కట్టుకుంటారు. ఆయన పేరు తలుచుకుని.. ముడుపు తీర్చుకుంటారు. తరువాత.. ఆదివారం కట్టిన ముడుపును గంభీరావుపేటలో విప్పుతారు. ఈ సందర్భంగా లక్ష్మయ్యకు సంబంధించిన వంశీయులు.శనగ గింజతో వైద్యం చేస్తారు లక్ష్మయ్య కుటుంబసభ్యులు. అందరిని లైన్‌లో కూర్చోబెడుతారు. తరువాత.. చేతిలో శనగ గింజలు చేతిలో పట్టుకుని.. మంత్రాలు చదువుతూ తిరుగుతుంటారు. ఇలా%ా% మంత్రులు చదువుతూ.. ఇక్కడికి వచ్చిన బాధితులకు శనగ గింజలు చేతిలో పెడుతుంటారు. ఎవరికైనా పాము కరుస్తే, వెంటనే కింద పడిపోతున్నారు. పది నిమిషాలు.. స్పృహ లేకుండా నేలపై పడిపోతున్నారు. మరి కొంత మంది నోటి నుంచి నురుగులు వస్తున్నాయి. పాము కాటు వేసిన వాళ్లే.. ఈ విధంగా కింద పడిపోతున్నారు.. దీంతో%ా% బాధితులందరూ శనగ గింజతో వైద్యం చేయించుకుంటున్నారు. మరికొందరికి శనగ గింజ.. ఇలాంటి నాటు వైద్యాన్ని నమ్మకూడదని జన జ్ఞాన వేదిక సభ్యులు చెబుతున్నారు. శనగ గింజ, ఇతర మంత్రాలు ఏం పని చేయవని తెలుపుతున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఇలాంటి మూఢ వైద్యం చేస్తున్నారని చెబుతున్నారు.వైద్యరంగంలో అనేక మార్పులు వచ్చినా.. ఇంకా ఇలాంటి నాటు వైద్యం నమ్మడం ఆశ్చర్యకరంగా ఉందని డాక్టర్లు అంటున్నారు. హిప్నాటిజంతో కింద పడిపోయి.. సొమ్మసిల్లిపడిపోతున్నారని తెలుపుతున్నారు. ఇలాంటి నాటు వైద్యం చేసకోవద్దని కోరుతున్నారు. 40 యేళ్లుగా ఈ వైద్యం చేస్తున్నామని నిర్వహకులు చెబుతున్నారు. లస్మయ్య పేరుతో ముడుపు కట్టుకుంటే%ా% ఎలాంటి విష పురుగు కాటు వేసినా ఏం కాదని తెలుపుతున్నారు.. తాము ఎవరిని మోసం చేయడం లేదని స్పష్టం చేస్తున్నారు.

# పిట్ట కొంచెం కూత ఘనం.. అద్భుతమైన జ్ఞాపకశక్తిలో అబ్బుర పరుస్తున్న చిన్నారి..!

పుట్టగానే పూవు పరిమళిస్తుంది అనడానికి ఈ చిన్నారి ఉదాహరణ ఉపాసన. చిన్ననాటి నుంచే మహనీయుల పేర్లు వారి చిత్ర పటాలను గుర్తించుకోవడం, దేశ రాజధానులు, ప్రపంచ రాజధానుల వంటి అనేక అంశాలను గుర్తు పెట్టుకంది. చిన్నారికి ఉన్న గ్రహణ శక్తిని గమనించిన తల్లి అనూష.. ఇండియా, వరల్డ్ మ్యాప్స్, ఇతర అంశాలకు సంబంధించి 100 పజిల్స్‌ను వేగంగా కలిపి చిత్రపటాలను తయారు చేయడం నేర్పించింది.సాధారణంగా బుడి బుడి అడుగులు వేస్తూ.. వచ్చి రాని మాటలతో అల్లరి చేష్టలతో ముద్దొస్తుంటారు. కానీ ఈ చిన్నారి మాత్రం చిన్న వయసులోనే అద్భుత ప్రతిభ పాటవాలతో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. మహనీయుల పేర్లు వారి చిత్రపటాలను గుర్తించుకోవడం, రాష్ట్రాల రాజధానులు, ప్రపంచ దేశాల రాజధానుల వంటి అంశాల్లో అద్భుతమైన జ్ఞాపకశక్తితో ప్రతిష్టాత్మకమైన సంస్థల నుంచి ప్రశంసలు పొందింది. మరి ఆ చిచ్చరపిడుగు గురించి తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!సూర్యాపేట జిల్లా నేరేడుచర్లకు చెందిన శ్రీరంగం శివప్రసాద్, అనూష దంపతులు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. ఈ దంపతులకు ఉపాసన అనే రెండున్నరేళ్ళ పాప ఉంది. చిన్నారి ఏడాదిన్నర వయస్సులో ఇండియాకు వచ్చి ఇక్కడే నేరేడుచర్లలో ఉంటోంది. అయితే చిన్నారి మొబైల్ ఫోన్ కు బానిస కాకుండా ఉండేందుకు తల్లి అనూష.. ఖాళీ సమయాల్లో పక్షులు, జంతువులు, దేవుళ్ళు, కూరగాయలు, పండ్లు, రంగు రంగుల వివిధ దేశాల జెండాలు కార్డులు చూపించి గుర్తుపట్టేలా నేర్పించారు.

# మరో చరిత్ర సృష్టించిన భారత్ మెట్రో..!



**న్యూఢిల్లీ:** ఢిల్లీ, జైపూర్, హైదరాబాద్, పాట్నా, లక్నో సహా ప్రధాన నగరాల్లో మెట్రో ప్రాజెక్టులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చురుకుగా పని చేస్తున్నాయి. ఢిల్లీ మెట్రో, భారతదేశం ప్రధాన మెట్రో వ్యవస్థ, ఇతర నగరాల్లో అర్బన్ మొబిలిటీ సొల్యూషన్స్ కోసం ఒక ఉదాహరణగా కొనసాగుతోంది. చిన్న పట్టణ కేంద్రాలలో రాబోయే మెట్రో ప్రాజెక్ట్‌లు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని, ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని, నివాసితులకు అందుబాటులోకి రావడాన్ని మెరుగుపరుస్తాయని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌తో దేశంగా అవతరించేందుకు భారతదేశం సిద్ధమవుతోంది. అర్బన్ మొబిలిటీలో ప్రధాన మైలురాయిని సాధించడానికి సిద్ధంగా ఉంది. భారత్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్ 1000 కి.మీలకు పెరిగింది. ఇంత పెద్ద నెట్‌వర్క్‌తో, చైనా, అమెరికా తర్వాత ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద మెట్రో రైలు నెట్‌వర్క్ కలిగిన దేశంగా భారతదేశం అవతరించింది. ఈ క్రమంలోనే మెట్రో సేవలను మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఢిల్లీ మెట్రో మెజెంటా లైన్ పొడిగింపును ప్రధాని నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నిర్మించిన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల పొడవైన సెక్షన్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు. సాహిబాబాద్, న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ కారిడార్‌లోని 13 కిలోమీటర్ల అదనపు ఢిల్లీ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. కొత్తగా ప్రారంభించే 13 కి.మీ విభాగంలో, ఆరు కి.మీ భూగర్భంలో ఉంది. కారిడార్‌లోని ఆనంద్ విహార్‌లోని ప్రముఖ స్టేషన్‌ను కలిగి ఉంది. భూగర్భంలో నమో భారత్ రైళ్లు నడపడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. ఇక వేగవంతమైన పట్టణీకరణ ద్వారా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో అర్బన్ మొబిలిటీ ప్రాముఖ్యత పెరుగుతోంది. ప్రస్తుతం, భారతదేశంలోని 23 నగరాల్లో 993 కిలోమీటర్ల మెట్రో రైలు పరుగులు పెడుతోంది. అదనంగా, మరో 28 నగరాల్లో మరో 997 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ నిర్మాణంలో ఉంది. మెట్రో ప్రాజెక్ట్‌లతో పాటు, భారతదేశం ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్స్‌లో కూడా పెట్టుబడి పెడుతోంది. ఇది ప్రధాన నగరాలు, పట్టణ కేంద్రాలను కలుపుతూ ఏకీకృత పట్టణ చలనశీలత పర్యావరణ వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాంతీయ కనెక్టివిటీలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని భావిస్తోంది భారతదేశంలోని పట్టణీకరణలో ఒక సంచలనాత్మక ఆవిష్కరణ 'వన్ నేషన్ వన్ కార్డ్' కార్యక్రమం. మార్చి 2019లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ (%చీజవీజ%) ఒకే కార్డుతో మెట్రో, రైలు, బస్సు, ఇతర ప్రజా రవాణా వ్యవస్థల్లో అతుకులు లేని ప్రయాణాన్ని అనుమతిస్తుంది. ఈ చొరవ లక్షలాది మంది ప్రయాణికులకు ప్రజా రవాణాను సులభతరం చేయడం, ఏకీకృతం చేయాలనే ప్రభుత్వ దృక్పథానికి ఉదాహరణ. మెట్రో నెట్‌వర్క్, పట్టణ రవాణా వ్యవస్థలను విస్తరించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలు స్థిరమైన, సమర్థవంతమైన పట్టణ చలనశీలతను ప్రోత్సహించడానికి ఒక పెద్ద దృష్టిలో భాగం. 2025 నాటికి, దాదాపు 2,000 కిలోమీటర్ల మెట్రో రైలు 51 నగరాల్లో పని చేయడం లేదా నిర్మాణంలో ఉండటంతో, భారతదేశం అర్బన్ మొబిలిటీ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్‌గా స్థిరపడుతుంది. పట్టణ వాసులకు వేగవంతమైన రవాణాకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. భారతదేశం వేగంగా విస్తరిస్తున్న మెట్రో నెట్‌వర్క్, వినూత్న అర్బన్ మొబిలిటీ సొల్యూషన్‌లు నగరాల పనితీరును మారుస్తున్నాయి. సమర్థవంతమైన రవాణా వ్యవస్థను రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించడం పట్టణ నివాసితులకు ఉజ్వల భవిష్యత్తును హామీ ఇస్తుంది. ప్రయాణాన్ని వేగంగా, మరింత అందుబాటులోకి తీసుకువస్తుంది. ప్రపంచంలోని రెండవ అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్ పట్టణ చైతన్యాన్ని పునర్నిర్వచించే దిశగా భారతదేశం ప్రతిష్టాత్మక ప్రయాణం ప్రారంభం మాత్రమే.

# పదేళ్లల్లో ఎంతో మార్పు..
# బొమ్మల తయారీ రంగంలో 239 శాతం వృద్ధి



భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ చర్యలతో తయారీ రంగం వేగంగా వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా తయారీ రంగంలో రారాజుగా ఉన్న చైనా భారతదేశ చర్యలకు భయపడుతుందంటే భారతదేశ తయారీ రంగ వృద్ధిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటిదాకా చైనా గుత్తాధిపత్యంలో ఉన్న బొమ్మల తయారీ రంగంలో కూడా భారత్ తన హవా చూపుతుంది. అయితే ఈ రంగంలో కూడా భారత అభివృద్ధి ఆశ్చర్యపరుస్తుంది. భారతీయ మార్కెట్లలో లభించే బొమ్మల మొత్తం నాణ్యత అభివృద్ధి చెందడంతో ఈ రంగం వృద్ధి చెందుతుంది.

2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతీయ బొమ్మల పరిశ్రమ దిగుమతుల్లో 52 శాతం క్షీణతతో పాటు 239 శాతం ఎగుమతులు పెరిగాయని ఒక అధ్యయనం వెల్లడించింది. 2015 ఆర్థిక సంవత్సరంతో పోలిసతే పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం ఆదేశానుసారం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లక్నో నిర్వహించిన "సక్సెస్ స్టోరీ ఆఫ్ మేడ్ ఇన్ ఇండియా టాయ్స్" అనే కేస్ స్టడీలో ఈ విషయం వెల్లడైంది. భారతీయ బొమ్మల పరిశ్రమకు మరింత అనుకూలమైన ఉత్పాదక పర్యావరణ వ్యవస్థను రూపొందించడంలో ప్రభుత్వ ప్రయత్నాలు ప్రారంభించాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. 2014 నుంచి 2020 వరకు ఆరేళ్ల వ్యవధిలో తయారీ యూనిట్ల సంఖ్య రెట్టింపు కావడంతో దిగుమతి చేసుకున్న ఇన్‌పుట్‌లపై ఆధారపడటాన్ని 33 శాతం నుంచి 12 శాతానికి తగ్గింది. ముఖ్యంగా స్థూల అమ్మకాల విలువ పెరుగుదల నమోదైందని నివేదికలో వెల్లడైంది. 10 శాతం వార్షిక వృద్ధి రేటుతో పాటు కార్మిక ఉత్పాదకతలో మొత్తం పెరుగుదల కారణంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), ఆస్ట్రేలియాతో సహా దేశాల్లో దేశీయంగా తయారు చేసిన బొమ్మలకు జీరో-డ్యూటీ మార్కెట్ యాక్సెస్‌తో పాటు గ్లోబల్ టాయ్ వాల్యూ చైన్‌లో దేశం ఏకీకృతం కావడం వల్ల భారతదేశం కూడా అగ్ర ఎగుమతి దేశంగా ఎదుగుతోందని నివేదిక విశ్లేషించింది. చైనా, వియత్నాం వంటి ప్రపంచంలోని ప్రస్తుత టాయ్ హబ్‌లకు భారతదేశాన్ని ఆచరణీయ ప్రత్యామ్నాయంగా ఉంచడానికి బొమ్మల పరిశ్రమ, ప్రభుత్వం స్థిరమైన సహకార ప్రయత్నాలు అవసరమని నివేదిక పేర్కొంది. సాంకేతికతలో పురోగతి, ఈ-కామర్స్ వృద్ధి, భాగస్వామ్యాలు, ఎగుమతులను ప్రోత్సహించడం, బ్రాండ్-బిల్డింగ్‌లో పెట్టుబడి పెట్టడం కీలకమని నివేదికలో నిపుణులు సూచించారు. పిల్లలతో కమ్యూనికేట్ చేయడానికి అధ్యాపకులు, తల్లిదండ్రులతో నిమగ్నమవ్వడం, సాంస్కృతిక వైవిధ్యానికి విలువ ఇవ్వడం, ప్రాంతీయ కళాకారులతో కలిసి పనిచేయడం చాలా ముఖ్య పాత్ర పోషిస్తాయని విశ్లేషించారు.

## పదేళ్లల్లో ఎంతో మార్పు.. బొమ్మల తయారీ రంగంలో 239 శాతం వృద్ధి




భారతదేశంలో కేంద్ర ప్రభుత్వ చర్యలతో తయారీ రంగం వేగంగా వృద్ధి చెందుతుంది. ముఖ్యంగా తయారీ రంగంలో రారాజుగా ఉన్న చైనా భారతదేశ చర్యలకు భయపడుతుందంటే భారతదేశ తయారీ రంగ వృద్ధిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటిదాకా చైనా గుత్తాధిపత్యంలో ఉన్న బొమ్మల తయారీ రంగంలో కూడా భారత్ తన హవా చూపుతుంది. అయితే ఈ రంగంలో కూడా భారత అభివృద్ధి ఆశ్చర్యపరుస్తుంది. భారతీయ మార్కెట్లలో లభించే బొమ్మల మొత్తం నాణ్యత అభివృద్ధి చెందడంతో ఈ రంగం వృద్ధి చెందుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో భారతీయ బొమ్మల పరిశ్రమ దిగుమతుల్లో 52 శాతం క్షీణతతో పాటు 239 శాతం ఎగుమతులు పెరిగాయని ఒక అధ్యయనం వెల్లడించింది. 2015 ఆర్థిక సంవత్సరంతో పోలిసతే పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం ఆదేశానుసారం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లక్నో నిర్వహించిన "సక్సెస్ స్టోరీ ఆఫ్ మేడ్ ఇన్ ఇండియా టాయ్స్" అనే కేస్ స్టడీలో ఈ విషయం వెల్లడైంది. భారతీయ బొమ్మల పరిశ్రమకు మరింత అనుకూలమైన ఉత్పాదక పర్యావరణ వ్యవస్థను రూపొందించడంలో ప్రభుత్వ ప్రయత్నాలు ప్రారంభించాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. 2014 నుంచి 2020 వరకు ఆరేళ్ల వ్యవధిలో తయారీ యూనిట్ల సంఖ్య రెట్టింపు కావడంతో దిగుమతి చేసుకున్న ఇన్‌పుట్‌లపై ఆధారపడటాన్ని 33 శాతం నుంచి 12 శాతానికి తగ్గింది. ముఖ్యంగా స్థూల అమ్మకాల విలువ పెరుగుదల నమోదైందని నివేదికలో వెల్లడైంది. 10 శాతం వార్షిక వృద్ధి రేటుతో పాటు కార్మిక ఉత్పాదకతలో మొత్తం పెరుగుదల కారణంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), ఆస్ట్రేలియాతో సహా దేశాల్లో దేశీయంగా తయారు చేసిన బొమ్మలకు జీరో-డ్యూటీ మార్కెట్ యాక్సెస్‌తో పాటు గ్లోబల్ టాయ్ వాల్యూ చైన్‌లో దేశం ఏకీకృతం కావడం వల్ల భారతదేశం కూడా అగ్ర ఎగుమతి దేశంగా ఎదుగుతోందని నివేదిక విశ్లేషించింది. చైనా, వియత్నాం వంటి ప్రపంచంలోని ప్రస్తుత టాయ్ హబ్‌లకు భారతదేశాన్ని ఆచరణీయ ప్రత్యామ్నాయంగా ఉంచడానికి బొమ్మల పరిశ్రమ, ప్రభుత్వం స్థిరమైన సహకార ప్రయత్నాలు అవసరమని నివేదిక పేర్కొంది. సాంకేతికతలో పురోగతి, ఈ-కామర్స్ వృద్ధి, భాగస్వామ్యాలు, ఎగుమతులను ప్రోత్సహించడం, బ్రాండ్-బిల్డింగ్‌లో పెట్టుబడి పెట్టడం కీలకమని నివేదికలో నిపుణులు సూచించారు. పిల్లలతో కమ్యూనికేట్ చేయడానికి అధ్యాపకులు, తల్లిదండ్రులతో నిమగ్నమవ్వడం, సాంస్కృతిక వైవిధ్యానికి విలువ ఇవ్వడం, ప్రాంతీయ కళాకారులతో కలిసి పనిచేయడం చాలా ముఖ్య పాత్ర పోషిస్తాయని విశ్లేషించారు.

## అంతరిక్షంలో ఇస్రో అద్భుతం.. మొలకెత్తిన అలసంద



అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ అమెరికా, రష్యా, చైనా కంటే ఆలస్యంగా అడుగుపెట్టినా ఇంతింతై వటుడింతై అన్నట్లుగా ఇస్రో తన ప్రతిభను చాటుతోంది. గడిచిన దశాబ్ద కాలంగా కీలకమైన ప్రయోగాల్లో విజయం సాధిస్తూ ప్రపంచ దేశాలను అబ్బురుపరుస్తోంది. తాజాగా గత నెల 30న చేపట్టిన పీఎస్ఎల్వీసీ 60 ప్రయోగం ద్వారా స్పాడెక్స్ అనే రెండు జంట ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించి కీలకమైన ప్రయోగాన్ని విజయవంతం చేసి చూపించింది. %సూర్యుడు చంద్రుడు అంగారక గ్రహాలపై కీలకమైన ప్రయోగాలను చేపట్టి.. అంతరిక్ష ప్రయోగాల్లో మేమే సాటి అని చెప్పుకుంటున్న దేశాలకు సైతం సాధ్యం కానీ ఎన్నో రహస్యాలను ఇస్రో బయట పెట్టగలిగింది. తాజాగా గత నెల 30న చేపట్టిన పీఎస్ఎల్వీసీ 60 ప్రయోగం ద్వారా స్పాడెక్స్ అనే రెండు జంట ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించి కీలకమైన ప్రయోగాన్ని విజయవంతం చేసి చూపించింది. అంతరిక్షంలో డాకింగ్ అన్ డాకింగ్ టెక్నాలజీ అనేది ఇప్పటివరకు అమెరికా రష్యా చైనా లాంటి దేశాలకు మాత్రమే సాధ్యం అయ్యే టెక్నాలజీ కాగా భారత్ తాజా ప్రయోగం విజయవంతంతో ఆ దేశాల సరసన చేరింది. అదే ప్రయోగంలో మరో కీలకమైన ప్రయత్నంలో కూడా ఇస్రో సక్సెస్ అయ్యింది. అంతరిక్షంలో విత్తనాలను మొలకెత్తించే ప్రయత్నంలో సక్సెస్ అయిన విషయాన్ని ఇస్రో ప్రకటించింది. ఇస్రో చేపట్టే రాకెట్ ప్రయోగంలో ఇంధనం నాలుగు దశల్లో ఉంటుంది. నాలుగు దిశలు విజయవంతం అవుతూ దశలో ఉన్న పరికరాలన్నీ కిందకు పడిపోతూ ఉంటాయి. ఆ తర్వాత మాత్రమే ప్రయోగంలో కీలకమైన ఉపగ్రహం అనేది కక్షలోకి వెళుతుంది. అయితే తాజాగా చేపట్టిన ప్రయోగంలో నాలుగో దశను కీలకమైన ప్రయోగాలకు వేదికగా మార్చుకుంది. ఆర్బిటల్ ప్లాంట్ స్టడీస్ అంటే క్రాప్స్ అనే సాధనాన్ని పొందుపరిచింది. కేరళలోని తిరువనంతపురంలో ఉన్న విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రాల్లో ఈ ప్రక్రియను డెవలప్ చేశారు. ఇందులో 8 అలసంద గింజలను ఉంచారు. మైక్రో గ్రావిటీ వాతావరణంలో మొక్కల ఎదుగుదల ఏ విధంగా ఉంటుంది అన్నదానిపై పరిశోధన కోసం ఇది దోహదపడుతుంది. భవిష్యత్తులో అంతరిక్ష యానంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుంది. సుదీర్ఘంగా అంతరిక్ష ప్రయోగాలు చేపట్టే క్రమంలో వ్యోమగాములు ఆహారాన్ని రోదసిలోని పండించుకునే పరిస్థితి ఉంటుంది. అలాంటి సందర్భంలో ఇస్రో చేపట్టిన తాజా ప్రయోగం ఎంతో ఉపయోగపడుతుంది.

## బాబోయ్ పిజ్జాలో పవర్ ఫుల్ నైఫ్.. నోట్లో పెట్టుకోగానే షాకైన కస్టమర్



అతను తన పిజ్జాను తినడం స్టార్ట్ చేశాడు. ఇంతలో నోటిలో ఏదో పళ్ల కింద పదునైన వస్తువు తగిలినట్లుగా అనిపించింది. వెంటనే అదేంటా అని తీసి చూశాడు. అది చూసిన అతడు ఒక్కసారిగా బిత్తర పోయాడు. అతడు ఆర్డర్ పెట్టిన పిజ్జాలో పదునైన చిన్న కత్తిముక్క దొరికింది. దాంతో అతను వెంటనే డోమినోస్ వాళ్లకుఫోన్ చేశాడు. డోమినోస్‌కి కాల్ చేసిన బాధిత వ్యక్తి తనకు ఎదురైన అనుభవాన్ని వారికి చెప్పాడు. కాగా, దానికి వారు అదేంలేదని కొట్టిపారేశారు. %గత కొద్ది రోజులుగా హొటళ్లు, రెస్టారెంట్లలలో తయారు చేస్తున్న ఆహారం ఎంత నాసిరకంగా ఉంటుందో అనేక వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. కొన్నిసార్లు ఆహారంలో బొద్దింకలు, కప్పలు, కీటకాలు బయటపడటం కనిపించింది. మరి కొన్నిసార్లు హొటళ్లు, రెస్టారెంట్లలో పరిశుభ్రత కూడా ప్రజల్లో ఆందోళన కలిగించేదిగా ఉంటుంది. కలుషిత ఆహారంపై వివాదాలు తలెత్తినప్పుడు ఇలాంటి ఉదంతాలు అనేకం వెలుగులోకి వచ్చాయి. ఈ క్రమంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఓ కంపెనీకి చెందిన దుకాణంలో ఆహార పదార్థంలో కత్తి దొరకడంతో ఇప్పుడు మరోసారి కలకలం రేపింది. ఈ వ్యవహారం మహారాష్ట్రలోని పూణెకు చెందింది. మహారాష్ట్రలోని పూణెలో ఒక షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. డోమినోస్‌లో పిజ్జా ఆర్డర్ చేయగా, అందులో కత్తి ముక్క దొరికిందని పూణెకు చెందిన ఓ వ్యక్తికి సోషల్ మీడియాలో వేదికగా ప్రజలతో తన ఆవేదన పంచుకున్నాడు. సదరు వ్యక్తి డొమినోస్ పిజ్జా నుంచి మంచి టెస్టీ పిజ్జా ఆర్డర్ చేసుకున్నాడు. ఆర్డర్ వచ్చింది. అతను తన పిజ్జాను తినడం స్టార్ట్ చేశాడు. ఇంతలో నోటిలో ఏదో పళ్ల కింద పదునైన వస్తువు తగిలినట్లుగా అనిపించింది. వెంటనే అదేంటా అని తీసి చూశాడు. అది చూసిన అతడు ఒక్కసారిగా బిత్తర పోయాడు. అతడు ఆర్డర్ పెట్టిన పిజ్జాలో పదునైన చిన్న కత్తిముక్క దొరికింది. దాంతో అతను వెంటనే డోమినోస్ వాళ్లకుఫోన్ చేశాడు. డోమినోస్‌కి కాల్ చేసిన బాధిత వ్యక్తి తనకు ఎదురైన అనుభవాన్ని వారికి చెప్పాడు. కాగా, దానికి వారు అదేంలేదని కొట్టిపారేశారు. దాంతో అతడు పిజ్జాలో వచ్చిన కత్తిని వీడియో, ఫోటో తీసి వారికి పంపించాడు. దెబ్బకు డోమినోస్ సిబ్బంది దిగొచ్చినట్లుగా తెలిసింది. డోమినోస్ మేనేజర్ తప్పును అంగీకరించాడని, ఈ సంఘటనను సోషల్ మీడియాలో పంచుకోకుండా ఆపడానికి ప్రయత్నించాడని బాధిత వ్యక్తి చెప్పాడు. అయితే ఇది కేవలం అజాగ్రత్త మాత్రమే కాదు.. ప్రాణాలకు చాలా ప్రమాదకరం అంటున్నారు. ఆ అవుట్‌లెట్ నుండి పిజ్జా కొనడం మానుకోవాలని తాను అందరినీ కోరుతున్నాను అంటూ పోస్ట్‌లో వివరించారు.

## జంప్డ్ డిపాజిట్ స్కామ్ అంటే ఏంటి? ఇదో కొత్త రకం మోసం.. బ్యాలెన్స్ చెక్ చేశారంటే అంతే సంగతి




ఈ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఇటువంటి మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు నిరంతరం నమోదు అవుతున్నాయని చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి డబ్బులు అందితే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు..ఆన్‌లైన్ స్కామ్‌లో రోజురోజుకు కొత్త పద్ధతులు పుట్టుకొస్తున్నాయి. ఈ క్రమంలో జంప్డ్ డిపాజిట్ స్కామ్ అనే మరో కొత్త ఆన్‌లైన్ స్కామ్ బయటపడింది. ఆన్‌లైన్ మోసపూరిత నేరస్థులు ప్రజల బ్యాంకు ఖాతాల నుండి డబ్బును దొంగిలించడానికి నిరంతరం కొత్త మార్గాలను రూపొందిస్తున్నారు. యూపీఐ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని కొత్త 'జంప్డ్ డిపాజిట్ స్కామ్' బయటపడింది. ఇందులో సైబర్ నేరగాళ్లు తెలివిగా ప్రజలను మోసం చేసి వారి ఖాతాల నుండి డబ్బును విత్‌డ్రా చేస్తున్నారు. ఈ స్కామ్‌లో నేరస్థులు ముందుగా యూపీఐ ద్వారా బాధితుల బ్యాంకు ఖాతాలో చిన్న మొత్తాన్ని జమ చేస్తారు. దీని తర్వాత వారు ఫోన్ చేసి పొరపాటున ఈ యూపీఐ నంబర్‌కు అమౌంట్ వచ్చిందని, ఆ మొత్తాన్ని తిరిగి పంపాలని అభ్యర్థిస్తుంటారు. వెంటనే బాధితులు తమ ఖాతాకు డబ్బు వచ్చిందో లేదు తెలుసుకునేందుకు తరచుగా %ఖూ×% యాప్‌ని తెరిచి, వారి బ్యాలెన్స్‌ని తనిఖీ చేయడానికి %లూ×చీ%ని నమోదు చేస్తారు. ఈ సమయంలో మోసగాళ్లు ఇప్పటికే నకిలీ లావాదేవీ అభ్యర్థనను పంపి ఉంటారు. బాధితుడు వారి పిన్‌ను నమోదు చేసిన వెంటనే, అభ్యర్థన అంగీకరించబడుతుంది. వారి ఖాతా నుండి డబ్బు ఉపసంహరించుకుంటారు. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా చాలా జరుగుతున్నాయి. తాజాగా పృధ్వీ అనే ఉద్యోగికి స్కామర్లు రూ.11 వేల రూపాయలు పంపించారు. వెంటనే ఆ వ్యక్తికి ఫోన్ చేసి పొరపాటున మీ బ్యాంకు అకౌంట్‌కు డబ్బు పంపించామని, తిరిగి పంపాలని కోరగా, వెంటనే సదరు వ్యక్తి అప్రమత్తమై తాను ఆన్‌లైన్ చేయలేనని, తన వద్దకు వస్తే నగదును ఇచ్చేస్తానని బదులిచ్చాడు. ఫోన్ పెట్టేసిన స్కామర్లు ఓ అర గంట తర్వాత మళ్లీ ఫోన్ చేసి పృధ్వీని బెదిరించడం మొదలు పెట్టారు. అమౌంట్ ఇవ్వకుంటే నీ ఫోటోలను అసభ్యకరంగా చిత్రీకరించి మీ మొబైల్‌లో కాంటాక్ట్ నంబర్లందరికి పంపిస్తామని బెదిరించాడు. వెంటనే బాధితుడు ఆన్‌లైన్‌లో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఖాతాలో డబ్బు జమ అయినట్లు ఒక నోటిఫికేషన్ రూపంలో వస్తుంది. ఆ సమయంలో బాధితుడు బ్యాలెన్స్ చెక్ చేయడానికి యూపీఐ ఓపెన్ చేసి.. పిన్ నెంబర్ ఎంటర్ చేస్తే, నేరగాడికి యాక్సెస్ లభిస్తుంది. ఇంకేముంది మీ అకౌంట్‌లో ఉన్న డబ్బంతా నేరగాళ్లకు వెళ్లిపోతుంది. ఈ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఇటువంటి మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు నిరంతరం నమోదు అవుతున్నాయని చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి డబ్బులు అందితే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. బ్యాలెన్స్‌ని వెంటనే చెక్ చేయవద్దు: ఏదైనా తెలియని డబ్బు మీ ఖాతాలోకి వస్తే, 15-30 నిమిషాలు వేచి ఉండండి. ఈ సమయంలో ఏదైనా మోసపూరిత అభ్యర్థనలు గడువు ముగిసిపోతాయి. స్కామర్‌లు మీ పిన్‌ని ఉపయోగించే అవకాశం పొందలేరు. తప్పు పిన్‌ని నమోదు చేయండి: బ్యాలెన్స్‌ని వెంటనే చెక్ చేయాల్సిన అవసరం ఉంటే, ఉద్దేశపూర్వకంగా తప్పు పిన్‌ని నమోదు చేయండి. ఇలా చేయడం ద్వారా ఏదైనా పెండింగ్ అభ్యర్థన తిరస్కరించబడుతుంది. మీ డబ్బు సురక్షితంగా ఉంటుంది. అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో నమోదైన అనేక ఫిర్యాదుల నేపథ్యంలో తెలియని వారి నుంచి వచ్చిన యూపీఐ చెల్లింపుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తమిళనాడు పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఏదైనా తెలియని వ్యక్తి నుండి వచ్చే డబ్బు, అభ్యర్థనల గురించి జాగ్రత్తగా ఉండండి. మోసపూరిత లావాదేవీలను నివారించడానికి, ఎల్లప్పుడూ తెలివిగా వ్యవహరించండి. మీ పిన్‌ను గోప్యంగా ఉంచండి. ఇలాంటి సంఘటనలపై వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి.

# కార్ లోన్ కోసం మీ కనీస క్రెడిట్ స్కోర్ ఎంత ఉండాలి?




కార్ లోన్ కోసం మీ కనీస క్రెడిట్ స్కోర్ ఎంత ఉండాలి?

రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల ఆర్థిక విషయాలను తనిఖీ చేయడం జరుగుతుంది. బ్యాంక్ లేదా మరే ఇతర ఆర్థిక సంస్థ క్రెడిట్ స్కోర్ మొదలైనవాటిని పరిగణనలోకి తీసుకోదు. క్రెడిట్ స్కోర్ అనేది ఏ వ్యక్తి మనీ మేనేజ్‌మెంట్‌కు అద్దం లాంటిది. అందువల్ల, మంచి క్రెడిట్ స్కోర్‌ను నిర్వహించడం చాలా ముఖ్యం. ఏదైనా లోన్ తీసుకునేటప్పుడు క్రెడిట్ స్కోర్ చూస్తారు. కారు రుణం పొందేటప్పుడు ఇది కూడా..

రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల ఆర్థిక విషయాలను తనిఖీ చేయడం జరుగుతుంది. బ్యాంక్ లేదా మరే ఇతర ఆర్థిక సంస్థ క్రెడిట్ స్కోర్ మొదలైనవాటిని పరిగణనలోకి తీసుకోదు. క్రెడిట్ స్కోర్ అనేది ఏ వ్యక్తి మనీ మేనేజ్‌మెంట్‌కు అద్దం లాంటిది. అందువల్ల, మంచి క్రెడిట్ స్కోర్‌ను నిర్వహించడం చాలా ముఖ్యం. ఏదైనా లోన్ తీసుకునేటప్పుడు క్రెడిట్ స్కోర్ చూస్తారు. కారు రుణం పొందేటప్పుడు ఇది కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రుణం ఇవ్వడానికి క్రెడిట్ స్కోర్ మాత్రమే ప్రమాణం కాదని గమనించడం ముఖ్యం. ఇది మీ గత, ప్రస్తుత ఆర్థిక స్థితిని పరిశీలిస్తుంది. అంటే మీకు స్థిరమైన కనీస ఆదాయం ముఖ్యం. దాని కోసం చాలా బ్యాంకులు మీ జీతం స్లిప్ లేదా బ్యాంక్ స్టేట్‌మెంట్‌లతో పాటు మీ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. మీ ఆదాయం బాగానే ఉన్నా మీ క్రెడిట్ స్కోర్ తప్పనిసరిగా ఉండాలనే నియమం లేదు. మీరు గతంలో మీ వాయిదాలను సకాలంలో చెల్లించకపోతే, మీ క్రెడిట్ స్కోర్ తగ్గవచ్చు. క్రెడిట్ స్కోర్ అనేది మీ ఆర్థిక బాధ్యతకు ప్రతిబింబం. క్రెడిట్ స్కోర్ 300 నుండి 900 పాయింట్ల వరకు ఉంటుంది. 300 కనిష్టం అయితే 900 గరిష్టం. క్రెడిట్ స్కోర్ 700 కంటే ఎక్కువ ఉంటే ఆ వ్యక్తికి రుణం సులభంగా లభిస్తుంది. తక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే మీకు రుణం లభించదని కాదు. బ్యాంకులు రుణాన్ని ప్రమాదకరమని భావిస్తాయి. ఈ ప్రమాద కారకాన్ని తగ్గించడానికి, వారు ఎక్కువ వడ్డీని వసూలు చేస్తారు. ఉదాహరణకు క్రెడిట్ స్కోర్ సరిగ్గా లేకుంటే తక్కువ వడ్డీ వసూలు చేస్తారు. లేదంటే 14% నుంచి 18 శాతం లేదా అంతకంటే ఎక్కువ వడ్డీ వసూలు చేయవచ్చు.

%పన్ను ఆదా కోసం ఈ 5 తప్పులు చేయకండి.. లేదంటే ఎక్కువ పన్ను..

బ్యాంకుల నుంచి తీసుకున్న రుణ వాయిదాలను సకాలంలో చెల్లించాలి.

క్రెడిట్ కార్డ్ బిల్లులను గడువు తేదీలో చెల్లించాలి.

క్రెడిట్ కార్డ్ పరిమితికి మించి ఖర్చు చేయవద్దు.

చివరి పాయింట్‌కి ఉదాహరణగా చెప్పాలంటే మీ క్రెడిట్ కార్డ్ పరిమితి రూ. 75,000 అయితే మీరు దానిపై రూ. 50,000 కంటే ఎక్కువ ఖర్చు చేయకూడదు.

# వ్యాపారం

## సిప్' చేస్తున్నారా? అయితే 7-5-3-1 నియమం గురించి తెలుసుకోండి..




మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టే ముందు 7-5-3-1 నియమం గురించి తెలుసుకోవడం అవసరం. దీని ఆధారంగా విభిన్న భాగాలలో నిధులను కేటాయించడం సులభతరం అవుతుంది. ఇది మీ పెట్టుబడికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది. వైవిధ్యతను మెరుగుపరచడం, అవకాశాలను ఉపయోగించుకోవడం దీని లక్ష్యంగా చెప్పవచ్చు.

మ్యూచువల్ ఫండ్స్ గురించి ఈ మధ్య తరచూ వింటున్నాం. వీటిలో పెట్టుబడి పెట్టడం ద్వారా అధిక ఆదాయం వస్తుందని అందరికీ తెలుసు. అయితే కొంచెం రిస్క్ కూడా ఉంటుంది. వీటిలో ఆలోచించి పెట్టుబడి పెట్టాలని నిపుణులు సలహా ఇస్తుంటారు. అయితే సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడం అనేది చాలా ఉత్తమ మైన విధానం. దీని ద్వారా కాలక్రమేణా క్రమపద్ధతిలో సంపదను పెంచుకోవచ్చు. అయితే దీనిలో కూడా పెట్టుబడి పెట్టేముందు సరైన అవగాహన కలిగి ఉండాలి. లేకుంటే ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా 7-5-3-1 నియమం గురించి తెలుసి ఉండాలి. ఈ నేపథ్యంలో 7-5-3-1 నియమం అంటే ఏమిటి? మ్యూచువల్ ఫండ్స్‌లో ఇది ఎలా ఉపయోగపడుతుంది? పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

7-5-3-1 నియమం అంటే..

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టే ముందు 7-5-3-1 నియమం గురించి తెలుసుకోవడం అవసరం. దీని ఆధారంగా విభిన్న భాగాలలో నిధులను కేటాయించడం సులభతరం అవుతుంది. ఇది మీ పెట్టుబడికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది. వైవిధ్యతను మెరుగుపరచడం, అవకాశాలను ఉపయోగించుకోవడం దీని లక్ష్యంగా చెప్పవచ్చు.

(7) వార్షిక ఆదాయం ఏడు రెట్లు : 7-5-3-1 నియమంలో మొదటి దశ మీ వార్షిక ఆదాయం ఆధారంగా మీ లక్ష్యాన్ని నిర్ణయించడం. ఎస్ఐపీని సాధారణంగా మీ వార్షిక ఆదాయానికి ఏడు రెట్ల మొత్తంతో ప్రారంభించాలి. ఇది మీ పెట్టుబడి వ్యూహానికి మంచి పునాదిని ఏర్పరుస్తుంది. మీ సంపద నిర్మాణ ప్రయాణాన్ని

(5) ఐదు దశల్లో డివర్సిఫికేషన్: ప్రారంభ పెట్టుబడి మొత్తాన్ని నిర్ణయించిన తర్వాత, తదుపరి దశ దానిని ఐదు వేర్వేరు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లుగా విభజించాలి. ప్రతి సిప్ విభిన్న మ్యూచువల్ ఫండ్ స్కీమ్ లేదా వర్గాన్ని సూచిస్తుంది.

# ఆసీస్‌టూర్‌లో వైఫల్యం..

## ఈ ఐదుగురు ఆటగాళ్లు ఇక టెస్టు జట్టులో కనిపించరు!



సుమారు పదేళ్ల తర్వాత ప్రతిష్ఠాత్మక బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియ సొంతం చేసుకుంది. సిరీస్ లో భాగంగా సిడ్నీలో జరిగిన ఆఖరి టెస్ట్ మ్యాచ్ లోనూ టీమిండియా పరాజయం పాలైంది. దీంతో 3-1 తేడాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ కోల్పోయింది. సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని 3-1తో గెలుచుకుంది. ఈ పరాజయంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్ చేరే అవకాశాన్ని టీమిండియా కోల్పోయింది. కాగా ఈ సిరీస్ లో టీమిండియా ఓటమి కంటే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లాంటి ఆటగాళ్ల ఆటతీరు గురించే ఎక్కువగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఈ సిరీస్‌లో వీరిద్దరూ చెప్పుకోదగ్గ రీతిలో ఆకట్టుకోలేకపోయారు. కాబట్టి వీరు తదుపరి టెస్టు సిరీస్‌లో ఆడడం కష్టమే. ఆస్ట్రేలియా పర్యటన అనంతరం జూన్‌లో టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఇంగ్లండ్‌లో భారత జట్టు ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇది కొత్త డబ్ల్యూటీసీ వెర్షన్ కు ఓపెనింగ్ సిరీస్. దీంతో వచ్చే 6 నెలల్లోపు టీమిండియాలో ఏమైనా మార్పు వస్తుందా లేదా అనే దానిపైనే అందరి చూపు పడింది. విరాట్ రోహిత్ పాటు ప్రస్తుత జట్టులో ఉన్న ఈ ఆటగాళ్లు ఇంగ్లండ్ తో సిరీస్‌కు దూరంగా ఉండవచ్చు.

కేవలం 6 నెలల క్రితం టీమ్ ఇండియాను %u%20 ప్రపంచ ఛాంపియన్‌గా మార్చిన రోహిత్ వరుస వైఫల్యాలు ఎదుర్కొంటున్నాడు. బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాపై వరుసగా 3 టెస్ట్ సిరీస్‌లలో, అతను కేవలం ఒక అర్ధ సెంచరీ మాత్రమే చేయగలిగాడు. ఆస్ట్రేలియాతో సిరీస్ లో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో పాటు చివరి టెస్టుకు దూరమైన రోహిత్ టెస్టు కెరీర్ దాదాపు ముగిసిపోయినట్టేనని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెంచరీ సాధించాడు. కానీ ఆ తర్వాత అతను సిరీస్‌లోని మిగిలిన 8 ఇన్నింగ్స్‌ల్లో 90 పరుగులు మాత్రమే చేయగలిగాడు. దీంతో కోహ్లీ తన ఆటతీరును మెరుగుపరుచుకోకపోతే ఇంగ్లండ్ వెళ్లడం కష్టమే.

# క్రీడలు

## 22 బంతుల్లోనే 106 పరుగులు.

## . 17 ఏళ్ల కుర్రాడి వైల్డ్ ఫైర్ ఇన్నింగ్స్



క్రికెట్ లో ఆదివారం (జనవరి 05) పెను సంచలనం నమోదైంది. ప్రత్యర్థి బౌలర్లను చీల్చి చెండాడుతూ ఓ 17 ఏళ్ల కుర్రాడు మెరుపు సెంచరీతో చెలరేగాడు. భారీ టార్గెట్ ముందున్నా ఆరంభం నుంచే ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించి తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. %ముంబై యువ ఆల్ రౌండర్ ఆయుష్ మ్హాత్రే నూతన సంవత్సరాన్ని అట్టహాసంగా ప్రారంభించాడు. విజయ్ హజారే ట్రోఫీ రౌండ్ 7లో ఆయుష్ మ్హాత్రే అద్భుతమైన సెంచరీని సాధించాడు. సౌరాష్ట్రపై భారీ సెంచరీతో చెలరేగాడు. తన మెరుపు ఇన్నింగ్స్‌తో ముంబై విజయానికి బాటలు వేశాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో సౌరాష్ట్రతో జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ ఈ ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌కు గానూ క్రికెట్ అభిమానుల నుంచి ఆయుష్ మ్హాత్రే అభినందనలు అందుతున్నాయి. ఈ మ్యాచ్ లో సౌరాష్ట్ర ముందు బ్యాటింగ్ చేసి ముంబైకు 290 పరుగుల టార్గెట్ ను అందించింది. ఈ విన్నింగ్ ఛాలెంజ్‌ను ఛేదించేందుకు ముంబై నుంచి ఓపెనింగ్ జోడీ ఆయుష్ మ్హాత్రే, జై బిష్టా బరిలోకి దిగారు. ఈ ఓపెనింగ్ జోడీ ముంబైకి మెరుపు ఆరంభాన్ని అందించింది. మొదట ఆయుష్ 38 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వీరిద్దరూ 141 పరుగుల సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే 18వ ఓవర్ నాలుగో బంతికి జై 45 పరుగుల వద్ద ఔటయ్యాడు.జై ఔట్ అయిన తర్వాత కూడా ఆయుష్ అవతలి వైపు నుంచి బ్యాటింగ్ కొనసాగించాడు. ఆయుష్ టోర్నీలో తన మూడో మ్యాచ్‌లో రెండో సెంచరీని కూడా సాధించాడు. అర్ధ సెంచరీ తర్వాత, ఆయుష్ కేవలం 29 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. 67 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో ఆయుష్ ఈ సెంచరీ పూర్తి చేశాడు. సెంచరీ తర్వాత కూడా ఆయుష్ దూకుడు కొనసాగించాడు. చివరకు 148 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఓవరాల్ గా ఆయుష్ 93 బంతుల్లో 9 సిక్సర్లు, 13 ఫోర్ల సాయంతో 159.14 స్ట్రైక్ రేట్‌తో 148 పరుగులు చేశాడు. ఇందులో 13 ఫోర్లు, 9 సిక్సర్లు ఉన్నాయి. అంటే కేవలం వీటితోనే 106 పరుగులు చేశాడన్నమాట.

# గ్రిమ్సే : 20 మంది మనుషులు, లక్షల్లో పక్షులు ఉండే ఈ దీవి





ఐస్‌లాండ్ ఉత్తర తీరానికి 40 కిలోమీటర్ల దూరంలో, భూమి నుంచి దూరంగా, హోరున వీచే గాలులతో ప్రత్యేకంగా కనిపించే యూరప్‌లోని మారుమూల ప్రాంతం ఈ గ్రిమ్సే దీవి. లక్షల సంఖ్యలో పక్షులకు ఇది నిలయం.గ్రిమ్సే ద్వీపంలో వీచే గాలులు నీటి పొరలను చీల్చుకుంటూ చాలా వేగంగా వస్తున్నాయి. ఆ గాలుల వేగం ఎలా ఉందంటే, అవి ప్రపంచ పటం నుంచి ఈ ప్రాంతాన్ని తుడిచి పెట్టేస్తాయా అన్నట్లుగా ఉంది. నా భర్త, నేను అందమైన ఈ గ్రిమ్సే ద్వీపానికి వచ్చాం.తీరపు అంచుల మీద కర్రల సాయంతో నడుస్తున్నాం. ఆ కర్రలు మేం పట్టు తప్పకుండా ఉండటానికి మాత్రమే కాదు, తీరంలో ఏటవాలుగా ఉన్న బండరాళ్ల మీద ఏర్పాటు చేసుకున్న తమ గూళ్లకు దగ్గరగా వచ్చే పర్యటకులపై దాడి చేసే ఆర్కిటిక్ టెర్న్ పక్షుల నుంచి కాపాడుకోవడానికి కూడా పనికొస్తాయి.ద్వీపంలోని రాళ్ల అంచుల దగ్గర నెమ్మదిగా నడుస్తున్నప్పుడు, సముద్రంలోకి వలస వెళ్లే కొన్ని పఫిన్ పక్షులు అక్కడ ఉండటాన్ని మేము గమనించాం.ఐస్‌లాండ్ ఉత్తర తీరానికి 40 కిలోమీటర్ల దూరంలో 6.5 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది గ్రిమ్సే ద్వీపం. ఐస్‌లాండ్‌కు ఉత్తరాన నివాసానికి అనుకూలంగా ప్రదేశం ఇది. అంతే కాదు, అర్కిటిక్ సర్కిల్‌లో ఏకాంతంగా ఉన్న భూభాగం కూడా ఇదే.,ఐస్‌లాండ్ ఉత్తర తీరానికి 40 కిలోమీటర్ల దూరంలో 6.5 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన ద్వీపం 1931వరకు, గ్రిమ్సే చేరుకోవాలంటే ఏడాదికి రెండుసార్లు ఈ ద్వీపానికి ఉత్తరాలు ఇవ్వడానికి వచ్చే చిన్న పడవ ఒక్కటే ఆధారం. అయితే ప్రస్తుతం అకురెరి నుంచి విమానంలో అయితే 20 నిముషాల్లోనే వచ్చేయవచ్చు.సాహసాలు చేయాలనుకునేవారు దాల్విక్ గ్రామంలో ఫెర్రీ ఎక్కితే మూడున్నర గంటల్లో ఈ ఏకాంత ద్వీపానికి చేరుకోవచ్చు.మాలాంటి వాళ్లు అనేకమంది ఈ ద్వీపంలో సుదూరంగా ఉన్న జనావాసాలను, ఇక్కడున్న వివిధ రకాల పక్షులను, వన్య ప్రాణుల్ని చూసేందుకు వస్తున్నారు.దీనికి తోడు పురాతన యుద్ధ విమానాలను తలపించే ఆర్కిటిక్ టెర్న్ పక్షులు, విస్తృతంగా ఉన్న పఫిన్ పక్షులు, నల్లటి కాళ్లున్న కిట్టీ వేక్స్, రేజర్‌బిల్స్, గిల్లేమాట్స్, ఇంకా స్వేచ్ఛగా తిరిగే గుర్రాలు, గొర్రెలకు కూడా ఈ ద్వీపం ఆవాసం.ఇక్కడ నివసించే స్థానికుల జనాభాతో పోల్చి చూసినప్పుడు ఒక్కో మనిషికి 50వేల పక్షులు ఉన్నాయని అంచనా."మీరు నమ్మరుగానీ, ఇక్కడ చాలా ఏళ్లుగా ఉంటున్నది మేం 20మందిమే" అని ఆర్కిటిక్ ట్రిప్ అనే సంస్థకు చెందిన టూర్ గైడ్ హల్లా ఇంగోల్ఫ్‌డాట్టిర్ చెప్పారు.రెక్జావిక్‌లో జన్మించిన ఆమె, ఆగ్నేయ ఐస్‌లాండ్‌లో పెరిగారు. తన సోదరిని చూసేందుకు గ్రిమ్సే వచ్చిన తర్వాత ఎక్కువ సమయం అక్కడే గడిపారు.గ్రిమ్సేలో ఒక మత్స్యకారుడితో పరిచయం తర్వాత ఆయన్ను వివాహం చేసుకుని అక్కడే స్థిరపడ్డారు. 20 ఏళ్ల పాటు పార్ట్ టైమర్‌గా జీవించిన తర్వాత అక్కడే స్థిరపడాలని 2019లో నిర్ణయించుకున్నట్లు ఆమె చెప్పారు. ఆ తర్వాత ఆమె వెనక్కి రాలేదు."నేను ప్రేమలో పడటం వల్ల ఇక్కడకు వచ్చానని అందరు అనుకుంటారు. అయితే నేను ఈ దీవితో ప్రేమలో పడ్డాను. ఇక్కడ ఏదో మేజిక్ ఉంది. ఇక్కడ ప్రజలు జీవించే విధానం నాకు బాగా నచ్చింది. శీతాకాలంలో ఉత్తరం నుంచి వచ్చే వెలుగు, చీకటి, నక్షత్రాలు, తుపానులు, వసంత కాలంలో వెలుగులు, పక్షులు.. ఇక్కడ ప్రతి రుతువు ప్రత్యేకమే" అని ఆమె చెప్పారు. పర్యటక సంస్థను నడపడంతో పాటు, ఆమె తన ఇంటి పక్కనే ఉన్న 9 గదులున్న గెస్ట్‌హౌస్‌ను నిర్వహిస్తున్నారు. ఐస్‌లాండ్ తన విద్యుత్ అవసరాల కోసం ఎక్కువగా జల విద్యుత్, పునరుత్పాదక ఇంధన వనరుల మీద ఆధారపడుతోంది.గ్రిమ్సే చాలా దూరంగా ఉండటంతో ఈ ప్రాంతాన్ని సెంట్రల్ గ్రిడ్‌తో అనుసంధానిచడం వీలుకాలేదు."మీకు బోర్ కొడితే ఏం చేస్తారని పర్యటకులు తరచు అడుగుతుంటారు. నేను చేయాల్సింది చాలా ఉంది. ప్రధాన భూభాగం మీద ఉండేవాళ్లు చేసేవన్నీ మేం కూడా చేస్తాం. పని, వ్యాయామం...ఇంకా చాలా ఉన్నాయి. అయితే నన్ను ఇక్కడే ఉండేలా చేస్తున్నది మాత్రం ఈ ప్రకృతే" అని ఇంగోల్ఫ్‌డాట్టిర్ చెప్పారు.గ్రిమ్సేలో ఆసుపత్రి లేదు. డాక్టర్ లేదా పోలీస్ స్టేషన్ లేదు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు స్పందించేలా ద్వీపవాసులకు తీర రక్షక దళం, ఎమర్జెన్సీ సేవల బృందాలు శిక్షణ ఇచ్చాయి."మీరు ఇక్కడ జీవిస్తున్నప్పుడు, వివిధ రకాల పరిస్థితులు, అనూహ్య సంఘటనలను ఎదుర్కొనేందుకు వీలుగా మిమ్మల్ని మీరు మార్చుకోవాలి" అని ఇంగోల్ఫ్‌డాట్టిర్ చెప్పారు."మేము అన్నింటికీ సిద్ధంగా ఉన్నాం. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు ఎలా ఎదుర్కోవాలో వాళ్లు మాకు శిక్షణ ఇచ్చారు. ప్రతీ మూడు వారాలకు ఒకసారి డాక్టర్ విమానంలో ఈ ప్రాంతానికి వచ్చి వెళతారు" అని ఆమె చెప్పారు.ఈ ద్వీపంలో నైరుతి వైపున కొన్ని ఇళ్లు ఉన్నాయి. వీటిలో ఎక్కువ శాతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, మరి కొన్ని పర్యటకుల కోసం ఏర్పాటు చేసిన గెస్ట్‌హౌస్‌లు. ఇళ్లున్న ప్రాంతాన్ని శాండిక్ అని పిలుస్తారు. ఇందులో ఒక స్కూలు కూడా ఉంది.స్థానికులు ఈ స్కూలు హౌస్‌ను కమ్యూనిటీ సెంటర్‌గా కూడా ఉపయోగించుకుంటున్నారు. ఈ కమ్యూనిటీ సెంటర్‌లో హస్తకళల కేంద్రం, కెఫే ఉన్నాయి. ఇందులో స్థానికులు ఇంట్లోనే తయారు చేసిన వస్తువులు, అల్లికలు, చిన్న చిన్న కళాకృతులను ప్రదర్శిస్తున్నారు.అంతే కాకుండా ఇక్కడ ఒక చిన్న కిరాణ దుకాణం ఉంది. దీన్ని ప్రతీరోజూ గంట పాటు తెరిచి ఉంచుతారు. అలాగే రెస్టారెంట్, బార్, స్విమ్మింగ్ పూల్, లైబ్రరీ, చర్చి, ఎయిర్ స్ట్రిప్ ఉన్నాయి. ఎయిర్ స్ట్రిప్ చుట్టు పక్కల పక్షులు వేల సంఖ్యలో కనిపిస్తాయి.ఐస్‌లాండ్‌లోని చాలా చిన్న పట్టణాలు, గ్రామాల మాదిరిగానే గ్రిమ్సేకు కూడా స్థానిక గాథలలో స్థానం ఉంది. పశ్చిమ నార్వేలోని సోగ్న్ జిల్లా నుంచి వచ్చిన గ్రిమర్ అనే పేరు గల నోర్స్ సెటిలర్‌తో ఈ ద్వీపం పేరు ముడిపడి ఉందని ఒక కథ ఉంది.గ్రిమ్సే గురించి మొట్టమొదటిసారి ప్రస్తావన 1024ల్లోనే ఉంది. ఇది పురాతన ఐస్‌లాండిక్ కథలకు చెందిన హిమ్‌స్క్రింగ్లాలో రికార్డు అయి ఉంది. హిమ్‌స్క్రింగ్లా అనేది స్వీడన్, నార్వే రాజులకు చెందిన కథల సంపుటి.దీనిలో నార్వే రాజు ఒలాఫర్ స్నేహానికి చిహ్నంగా గ్రిమ్సేను ఇవ్వాలని అభ్యర్థించాడు. అయితే, చేపలు, పక్షులు ఎక్కువగా ఉన్న ఈ ద్వీపాన్ని వదులుకునేందుకు అప్పటి స్థానిక నేతల నిరాకరించారు అని దానిలో ఉంది. 18వ శతాబ్దం చివరిలో, న్యూమోనియా, చేపల పట్టే సమయంలో నెలకొన్న ప్రమాదాల వల్ల గ్రిమ్సే జనాభా దారుణంగా పడిపోయింది. చిన్న పడవలు, ప్రతికూల వాతావరణం, సహజ నౌకాశ్రయం లేకపోవడం వల్ల ఇక్కడ ప్రజల జీవనాన్ని ప్రమాదకరంగా మార్చింది.అయినప్పటికీ, ప్రధాన భూభాగం నుంచి నిరంతరం అక్కడికి మత్స్యకారులు వెళ్లడం వల్ల, ఐస్‌లాండ్ ఉత్తర తీరంలో ఉన్న హుసావిక్‌లోని సమీప స్థావరంతో వాణిజ్యం కోసం వచ్చిన వారితో అక్కడ కొంత జనాభా మిగిలింది. 2009లో గ్రిమ్సే అకురెరి మున్సిపాలిటీలో భాగమైంది. "ప్రస్తుతం గ్రిమ్సే భూమి అకురెరి పట్టణానికి చెందిన స్థానికుల చేతిలో ఉంది. ఈ ద్వీప వారసత్వంగా అక్కడున్న సహజ నిధిని, కమ్యూనిటీని కాపాడేందుకు ఈ ఐస్‌లాండ్ రాష్ట్రం కృషి చేస్తోంది" అని పర్యటకం కోసం గ్రిమ్సే ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేస్తోన్న మారియా హెచ్ ట్రైగ్వాడాట్టిర్ చెప్పారు.ఈ ద్వీపంతో తనకున్న ప్రత్యేక అనుభవాన్ని పంచుకున్నారు మారియా. "మారుమూలన ప్రాంతంలో ఈ ద్వీపం ఉండటం, ప్రత్యేకమైన కాంతి, అద్భుతమైన పక్షి జీవితం గ్రిమ్సేలో నన్ను బాగా ఆకర్షిస్తాయి" అని మారియా చెప్పారు.పఫిన్స్‌కు తోడు ఈ ద్వీపంలో మరో పర్యటక ఆకర్షణ దీని భౌగోళికంగా ఇది ఉన్న ప్రాంతం. 66 డిగ్రీల ఉత్తర అక్షాంశం, ఐస్‌లాండ్‌కు సంబంధించి ఆర్కిటిక్ సర్కిల్‌లో ఉన్న ఒకే ఒక్క భూభాగం ఇది. 2017లో ఇక్కడ 3,447 కేజీల కాంక్రీట్ భూగోళాన్ని నిర్మించారు. దీన్ని ఈ ద్వీపంలో ఎత్తైన ప్రాంతంలో ఏర్పాటు చేశారు. ఐస్‌లాండ్ ఉత్తర ప్రాంతంలో ఆర్కిటిక్ సర్కిల్ గ్రిమ్సే ఊహాత్మక రేఖ వెళ్లే ప్రాంతంలో ఈ భూగోళాన్ని ఏర్పాటు చేశారు."ఐలండ్ పర్యటకాన్ని మార్కెటింగ్ చేసుకోవడానికి ఇదొక మంచి అంశం. అయితే దీన్ని ఇక్కడ నుంచి తరలించడం అసాధ్యం. దీన్ని ప్రధాన భూభాగానికి తరలించడానికి ప్రత్యేక సామగ్రి అవసరం. ఆర్కిటిక్ సర్కిల్‌లో మరో పురాతన కట్టడం ఉంది. అది ఇక్కడ 1970 నుంచి ఉంది. మీరు దాన్ని సందర్శిస్తారని అనుకుంటున్నాను" అని ఇంగోల్ఫ్‌డాట్టిర్ అన్నారు. గ్రిమ్సే భౌగోళికంగా ఉత్తరం వైపు ఉండటంతో ఈ ద్వీపంలో ఉన్న వారు ఎన్నో పోలార్ నైట్స్‌ను అనుభవించగలరు. డిసెంబర్ ప్రారంభం నుంచి ఫిబ్రవరి మధ్య వరకుండే చలికాలంలో నెలల తరబడి చీకటి ఉంటుంది."నాకు చీకటి విషయంలో పెద్దగా భయం, బాధ అనిపించదు. కానీ, కొందరు ఇబ్బంది పడతారు. వెలుగు మళ్లీ వస్తుందని మాకు తెలుసు" అని ఇంగోల్ఫ్‌డాట్టిర్ చెప్పారు. ఇక్కడున్న ద్వీప ప్రజలు ఈ చీకటి బారి నుంచి భయపడేందుకు సొంతంగా లైట్లను తయారు చేసుకుంటారు.
"మేం క్రిస్మస్‌కు ముందుగానే లైట్లను డెకరేట్ చేసుకుంటాం. ఈ చీకటిని లైట్లతో తరిమికొట్టాలనుకుంటాం. ఇక్కడొక చిన్న క్రిస్మస్ టౌన్ కనిపిస్తుంది. ఫిబ్రవరి వరకు ఈ లైట్లను మేం వెలిగిస్తూనే ఉంటాం" అని ఇంగోల్ఫ్‌డాట్టిర్ తెలిపారు.గ్రిమ్సే భవిష్యత్ విషయానికొస్తే, వచ్చే వేసవిలో కొన్ని కొత్త అభివృద్ధి మొదలు కానున్నాయని ఇంగోల్ఫ్‌డాట్టిర్ చెప్పారు. వాటిల్లో, రచయితలు, ఇతర క్రియేటివ్ ఆర్టిస్టులు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే, ఈ ద్వీపంలో మాస్ టూరిజాన్ని తాము అనుమతించాలనుకోవడం లేదని తెలిపారు.

# అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడిని అరెస్ట్ చేయడం ఎందుకంత కష్టమవుతోంది?

దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను అరెస్ట్ చేసే ప్రయత్నాలు విఫలం కావడం చర్చనీయాంశమయ్యాయి.అరెస్ట్ వారెంట్‌తో అధ్యక్షుడు యూన్ ఇంటిని చుట్టుముట్టిన సుమారు 100 మంది పోలీసులు ఆరు గంటలు ప్రయత్నించినా కూడా అరెస్ట్ చేయలేకపోయారు.యూన్ భద్రతా సిబ్బంది ఆయన ఇంటి చుట్టూ ఒక మానవ హారంగా ఏర్పడి పోలీసుల్ని అడ్డుకున్నారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం వాహనాలను అడ్డుపెట్టి, అరెస్ట్ చేయడానికి వచ్చిన టీమ్‌ను యూన్ భద్రతా సిబ్బంది అడ్డుకున్నట్టు తెలిసింది. దీంతో ఆయన ఇంటి ముందు తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సౌత్ కొరియా రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి.
అధ్యక్షుడు యూన్ దేశంలో మార్షల్ లా ప్రకటించిన తరువాత తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ వ్యతిరేకత దృష్ట్యా వెంటనే ఆయన తన నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు.ఫలితంగా అభిశంసన ఎదుర్కొన్నారు యూన్. మరోవైపు ఆయనపై దర్యాప్తు కూడా మొదలైంది. అయితే, విచారణకు హాజరయ్యేందుకు యూన్ నిరాకరిస్తున్నారు. గతవారం ఆయన అరెస్టుకు వారెంట్ జారీ అయ్యింది.అయితే, యూన్‌కు భారీ సంఖ్యలో మద్దతుదారులు ఉన్నారు. ఆయన అరెస్టును అడ్డుకునేందుకు వేలాదిగా ఆయన ఇంటి ముందు శుక్రవారంనాడు గుమిగూడారు.పార్లమెంట్లో అభిశంసన ఎదుర్కొని, అధ్యక్ష పదవి పోగొట్టుకున్న ఆయన తన పదవి విషయమై రాజ్యాంగ ధర్మాసనం తీర్పు కోసం ఎదురుచూస్తున్నారు.ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ, యూన్‌ను అరెస్ట్ చేయడం ఎందుకింత కష్టంగా మారింది? దీనికి అనేక కారణాలు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.



అభిశంసనతో యూన్ తన అధ్యక్ష పదవి ద్వారా వచ్చే అధికారాలు కోల్పోయినప్పటికీ, భద్రతను కొనసాగించేందుకు అర్హులే.శుక్రవారం యూన్ అరెస్టును అడ్డుకోవడంలో ఆయనకు కేటాయించిన భద్రతా సిబ్బంది కీలక పాత్ర పోషించారు.యూన్ పట్ల తమకున్న విశ్వాసం వల్లనో లేదా తమ రాజ్యాంగ బాధ్యత గురించి సరైన అవగాహన లేకనో ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ (పీఎస్ఎస్) సిబ్బంది అలా ప్రవర్తించి ఉంటారని సోల్‌కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ మేసన్ రిచే అన్నారు.యూన్ తన పదవి నుంచి తొలగిపోయారు కాబట్టి, తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సంగ్ మాక్ ఆదేశాలను ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీసెస్ సిబ్బంది పాటించాల్సి ఉంటుంది.అయితే, అడ్డుకునే ప్రయత్నాలు చేయవద్దని తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సంగ్ మాక్ ఆదేశాలు ఇచ్చి ఉండకపోవచ్చు లేదంటే ఆయన ఆదేశాలు ఇచ్చినా వారు పాటించి ఉండకపోవచ్చని ప్రొఫెసర్ రిచే అన్నారు.భద్రతా సిబ్బంది విశ్వాసమంతా యూన్ పట్ల ఉంది తప్ప అధ్యక్ష పదవి పట్ల కాకపోవచ్చని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీసెస్‌కు నాయకత్వం వహిస్తున్న పార్క్ జోంగ్‌ను గత సెప్టెంబర్‌లో యూన్ నియమించిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. యూన్‌కు మార్షల్‌లా ప్రకటించాల్సిందిగా సూచించింది కూడా హ్యాన్ అనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలోనే యూన్ పై జరుగుతున్న దర్యాప్తులో భాగంగా హ్యాన్‌ను కూడా పోలీసులు విచారిస్తున్నారు.తనపై కేసులను, అరెస్టులను ఊహించిన యూన్, తన భద్రతా సిబ్బందిలో విశ్వాస పాత్రులను పెట్టుకుని ఉంటారని యూఎస్‌కు చెందిన న్యాయవాది, కొరియా నిపుణులు క్రిస్టఫర్ జుమీన్ లీ అన్నారు.పరిస్థితులు అదుపులోకి వచ్చే వరకు ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీసెస్ కాస్త సంయమనం పాటించాల్సిందిగా సూచించడమే ఇప్పుడు తాత్కాలిక అధ్యక్షుడి ముందున్న మార్గమని జుమీన్ లీ అన్నారు.ఒకవేళ ఈ ఆదేశాలు జారీ చేయడానికి చోయ్ సిద్ధంగా లేకపోతే, ఆయన కూడా నేషనల్ అసెంబ్లీలో అభిశంసన ఎదుర్కోవలసి రావచ్చని జుమీన్ లీ అభిప్రాయపడ్డారు.యూన్ అధ్యక్షత పదవి నుంచి తొలగిపోయాక, హాన్ డక్ సూ తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన కూడా అభిశంసన ఎదుర్కొని పదవి నుంచి తొలగిపోవడంతో, ఆర్థిక మంత్రి చోయ్ తాత్కాలిక అధ్యక్షుడయ్యారు.ఈ ప్రతిష్టంభన సౌత్ కొరియా రాజకీయాలను యూన్ అనుకూలురు, వ్యతిరేకులు అనే రెండు వర్గాలుగా చీల్చింది

## డార్క్ ఆక్సిజన్ అంటే ఏంటి? సముద్ర గర్భం నుంచి దీనిని బయటికి తీసుకొస్తే ఏమవుతుంది?



సముద్రపు గర్భంలో "డార్క్ ఆక్సిజన్" ఉత్పత్తి అవుతోందని శాస్త్రవేత్తలు కనిపెట్టారు. సముద్రం అడుగు భాగంలో లోహపు ముద్దల నుంచి ఇది తయారవుతోందని గుర్తించారు.మనం పీల్చే ఆక్సిజన్‌లో సగం సముద్రం నుంచే వస్తుంది. అయితే సముద్ర గర్భంలో డార్క్ ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుందని గుర్తించడానికి ముందు, సముద్రపు మొక్కల కిరణజన్య సంయోగక్రియ నుంచి ఇది ఉత్పత్తి అవుతుందని భావించేవారు. ఈ ప్రక్రియకు సూర్యరశ్మి అవసరమవుతుంది.అయితే ఇప్పుడు కనుక్కొన్నదాని ప్రకారం సముద్రం లోపల ఐదు కిలోమీటర్ల లోతున, సూర్య కిరణాలు పడే అవకాశం లేని చోట ఆక్సిజన్ ఉత్పత్తి అవుతోంది. సముద్రం అడుగున సహజంగా ఏర్పడే నాడ్యుల్స్ ఈ ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి.
ఈ నాడ్యుల్స్ సముద్రం నీటిలోని అణువులను హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విడదీస్తాయి. సముద్రం అడుగు భాగంలో చిన్న చిన్న బండరాళ్ల తరహాలో బంగాళదుంపల పరిమాణంలో ఈ నాడ్యుల్స్ కనిపిస్తాయి.
చాలా మైనింగ్ కంపెనీలు ఈ నాడ్యుల్స్‌ను సేకరించాలని ప్రణాళికలు వేస్తున్నాయి. మైనింగ్ కంపెనీల ఆలోచన సముద్ర లోతుల్లో ఆక్సిజన్ ఉత్పత్తిపై జరుగుతున్న పరిశోధనలకు ఆటంకంగా మారుతుందని శాస్త్రవేత్తలు భయపడుతున్నారు.ఆక్సిజన్ ఆధారంగా జీవించే సముద్ర జీవులకు కూడా ఇది ప్రమాదకరంగా మారుతుందన్న ఆందోళన నెలకొంది."సముద్రం అడుగు భాగంలో పూర్తిగా చీకట్లు నిండిన చోట భారీ స్థాయిలో ఆక్సిజన్ ఉత్పత్తి కావడం నేను మొదటిసారి 2013లో చూశాను. అయితే అప్పుడు దానిని నేను పట్టించుకోలేదు. ఎందుకంటే, అప్పటి దాకా కిరణజన్య సంయోగక్రియ ద్వారా మాత్రమే ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుందని నాకు తెలుసు. అందుకే దాని గురించి పట్టించుకోలేదు" అని మెరైన్ సైన్స్ స్కాటిష్ అసోసియేషన్‌కు చెందిన పరిశోధకులు ప్రొఫెసర్ ఆండ్రూ స్వీట్‌మాన్ వివరించారు."నేను కనుక్కున్న అతిపెద్ద విషయాన్ని చాలా సంవత్సరాల నుంచి పట్టించుకోవడం లేదన్నది ఎట్టకేలకు గ్రహించాను" హవాయి, మెక్సికో మధ్య లోతైన సముద్రం ఉన్న ప్రాంతంలో ఆయన, ఆయన సహచరులు పరిశోధనలు కొనసాగించారు. అక్కడ సముద్ర అడుగు భాగం చాలా వరకు ఇనుప నాడ్యుల్స్‌తో నిండి ఉంటుంది.గవ్వలు, నత్తగుల్లలతో పాటు ఇతర శిథిలాలు సముద్రపు నీటిలో కరిగిన మెటల్స్ నుంచి ఈ నాడ్యుల్స్ ఏర్పడ్డాయి. ఈ ప్రక్రియకు వేల సంవత్సరాలు పడుతుంది. నాడ్యుల్స్‌లో లిథియం, కోబాల్ట్, కాపర్ వంటి మెటల్స్ ఉంటాయి. ఇవన్నీ బ్యాటరీలు తయారు చేయడానికి అవసరం. ఈ మెటల్స్ సేకరించి సముద్రం పైభాగంలోకి తీసుకొచ్చేందుకు చాలా కంపెనీలు సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నాయి.సముద్రం అడుగుభాగంలో జీవజాలానికి కూడా డార్క్ ఆక్సిజన్ ఉపయోగపడుతోంది. నేచర్ జియో సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైన ప్రొఫెసర్ స్వీట్‌మాన్ ఆవిష్కరణ కథనంలో సముద్రపు లోతుల్లో మైనింగ్ జరిగే ప్రమాదముందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.బ్యాటరీల్లా పనిచేయగల మెటల్ నాడ్యుల్స్ ఆక్సిజన్‌ను కచ్చితంగా ఉత్పత్తి చేయగలవని శాస్త్రవేత్తలు గుర్తించారు."సముద్రపు నీటిలో బ్యాటరీ పెడితే కొద్దికొద్దిగా నురగ వస్తుంది. ఎలక్ట్రిక్ కరెంట్ సముద్రపు నీటిని ఆక్సిజన్, హైడ్రోజన్‌గా విడగొట్టడం వల్ల ఆ బుడగలు కనిపిస్తాయి. నాడ్యుల్స్ తమ సహజస్థితిలో ఉన్నప్పుడే ఇలాంటిది జరుగుతుందన్నది మా ఆలోచన" అని ప్రొఫెసర్ స్వీట్‌మాన్ చెప్పారు."ఇది మనం టార్చ్‌లో వేసే బ్యాటరీ తరహాలో ఉంటుంది. ఒక బ్యాటరీ పెడితే లైటు వెలగదు. రెండు బ్యాటరీలు పెడితేనే టార్చ్ వెలగడానికి సరిపడా వోల్టేజ్ అందుతుంది. సముద్రం అడుగు భాగంలో ఉండే నాడ్యుల్స్ ఒకదానితో ఒకటి అనుసంధానించుకుని కలిసికట్టుగా బ్యాటరీల తరహాలో పనిచేస్తాయి" అని ఆయన వివరించారు.పరిశోధకులు బంగాళదుంప పరిమాణంలోని మెటల్ నాడ్యుల్స్ సేకరించి, వాటిపై ల్యాబ్‌లో అధ్యయనం జరిపేందుకు ఈ సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకుంటున్నారు. నాడ్యుల్స్ ఉపరితలంపై ఉండే వోల్టేజ్‌ను ముఖ్యంగా ఎలక్ట్రిక్ ప్రవాహ శక్తిని లెక్కించే ప్రయోగాలు నిర్వహిస్తున్నారు. పరిమాణంలోని బ్యాటరీ వోల్టేజ్‌కు సమానంగా ఇది ఉందని వారు గుర్తించారు.
ముద్రం ఉపరితలంలో ఉండే నాడ్యుల్స్ నీటి అణువులను విభజించడానికి, విద్యుద్విశ్లేషణ చేయడానికి సరిపడా విద్యుత్ ప్రవాహాలను ఉత్పత్తి చేయగలవని దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.సూర్యరశ్మి, కిరణజన్య సంయోగక్రియ అవసరంలేని ఈ తరహా బ్యాటరీ ఆధారిత ఆక్సిజన్ ఉత్పత్తి ఇతర గ్రహాలపైనా చేయవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.దీంతో ఇతర గ్రహాలపై మనిషి జీవించడానికి అనుకూల పరిస్థితులను సృష్టించుకోవచ్చని, కావల్సిన ఆక్సిజన్ ఉత్పత్తి చేసుకోవచ్చని పరిశోధకుల ఆలోచన. నాడ్యుల్స్‌ను సేకరించి ఓడలో సముద్ర ఉపరితలంపై తెచ్చే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తున్న అనేక సముద్రగర్భ మైనింగ్ కంపెనీలు ఇప్పటికే డార్క్ ఆక్సిజన్‌ను కనుగొన్న ప్రాంతం ద క్లారియన్-క్లిప్పర్టన్ జోన్‌లో అన్వేషణ సాగిస్తున్నాయి.సముద్రగర్భంలో మైనింగ్ వల్ల సముద్రజీవులకు హాని కలగడం, ఆ ప్రాంతం దెబ్బతినడం వంటి ప్రమాదముందని యూఎస్ నేషనల్ ఓషనిక్ అట్మాస్పియరిక్ అడ్మినిస్ట్రేషన్ హెచ్చరించింది.పర్యావరణానికి ప్రమాదముందని హెచ్చరిస్తూ, మైనింగ్ కార్యకలాపాలను నిలిపివేయాలని కోరుతూ రూపొందిన పిటిషన్‌పై 44 దేశాలకు చెందిన 800 మందికి పైగా సముద్ర శాస్త్రవేత్తలు సంతకం చేశారు.లోతైన సముద్రంలో ఎప్పుడూ కొత్త కొత్త జాతులు కనుగొంటుంటారు. లోతైన సముద్రం గురించి తెలిసిన దానికన్నా చంద్రుని ఉపరితలం గురించి మనకు ఎక్కువ తెలుసన్నది అందరూ తరచూ చెప్పే మాట.ఇప్పుడు కనుక్కున్నదానివల్ల నాడ్యుల్స్ అక్కడ జీవజాలానికి ఆధారమైన ఆక్సిజన్ ఉత్పత్తి చేయవచ్చని తెలిసింది.నాడ్యుల్స్ కోసం సముద్రపు లోతుల్లో చేస్తున్న మైనింగ్ వల్ల ఊహించలేని స్థాయిలో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నట్టుగా ఇప్పటికే చాలా ఆధారాలు లభించాయని ఎడిన్‌బర్గ్ యూనివర్శిటీ మెరైన్ బయాలజిస్ట్ ప్రొఫెసర్ ముర్రే రాబర్ట్స్ బీబీసీ న్యూస్‌తో చెప్పారు.సముద్రగర్భ మైనింగ్‌కు వ్యతిరేకంగా రూపొందించిన పిటిషన్‌పై సంతకం చేసిన శాస్త్రవేత్తల్లో ఆయన కూడా ఒకరు.భారీస్థాయిలో ఆక్సిజన్ ఉత్పత్తి జరుగుతుందని తెలిసి కూడా అంత విస్తృత ప్రాంతంలో మైనింగ్ నిర్వహించాలనుకోవడం సరైన ఆలోచన కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఇప్పుడు చెప్పే విషయాలతో మైనింగ్ ఆగిపోతుందని నేను భావించడం లేదు. మనం దీనిపై మరింతగా పరిశోధనలు చేయాలి. ఈ సమాచారాన్ని, లోతైన సముద్రం గురించి భవిష్యత్తులో తెలుసుకునే విషయాలను పర్యావరణానికి అత్యంత అనుకూలమైన విధానంలో ఉపయోగించుకోవాలి" అని ప్రొఫెసర్ స్వీట్‌మాన్ అన్నారు.

## చైనాలో పిల్లులకు ప్రాణాంతక వైరల్ వ్యాధి.. కొవిడ్ టాబ్లెట్లు వేస్తున్న చైనీయులు

**ఫీలైన్ ఇన్ఫెక్షియస్ పెర్టోనిటిస్ అనే వైరల్ వ్యాధి బారినపడుతున్న పిల్లులు**

**చికిత్స కోసం పెంపుడు పిల్లులకు కొవిడ్ మందులు వేస్తున్న యజమానులు**

**రేటు తక్కువగా ఉండడమే కారణమంటున్న మీడియా కథనాలు**



ప్రాణాంతక వైరస్‌లు, వ్యాధులకు పుట్టినిల్లు అయిన చైనాలో ప్రస్తుతం పిల్లులు ప్రాణాంతకమైన 'ఫీలైన్ ఇన్ఫెక్షియస్ పెర్టోనిటిస్' అనే వైరల్ వ్యాధి బారినపడుతున్నాయి. ఫీలైన్ కరోనా వైరస్ అని కూడా పిలిచే ఈ వైరల్ ఇన్ఫెక్షన్ పిల్లులకు మాత్రమే సోకుతుంది. ఈ వైరస్ శరీరం అంతటా వ్యాపిస్తుంది. క్రమక్రమంగా తెల్ల రక్త కణాలకు సోకి ప్రాణాంతకంగా మారుతుంది.పిల్లులకు సంక్రమిస్తున్న ఈ వైరస్ పట్ల పెంపకందార్లు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యాధి సోకకుండా, సోకిన తర్వాత చికిత్సలో చాలామంది యజమానులు కొవిడ్ వైద్యంలో వినియోగించే మందులను పిల్లులకు వేస్తున్నారని స్థానిక మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. సాధారణంగా 'ఫీలైన్ ఇన్ఫెక్షియస్ పెర్టోనిటిస్' చికిత్సకు వాడే మెడిసిన్స్ ధరలు చాలా ఎక్కువుగా ఉంటాయి. అందుకే కొవిడ్ మందుల వినియోగానికి చైనీయులు ప్రాధాన్యత ఇస్తున్నారు.కొవిడ్ యాంటీ వైరల్ మందులు కూడా 'ఫీలైన్ ఇన్ఫెక్షియస్ పెర్టోనిటిస్' వ్యాధి చికిత్సలో ప్రభావం చూపుతాయని అధ్యయనాలు చెబుతుండడంతో కొవిడ్ మందుల వైపే యజమానులు మొగ్గుచూపుతున్నారు. దీంతో, కొవిడ్ మందుల అమ్మకాలు అక్కడ జోరుగా సాగుతున్నాయి. కొవిడ్ మందులతో పిల్లులు కోలుకుంటున్నాయని చైనీయులు చెబుతున్నారు. మరోపక్క, చైనాలో హెచ్ఎంపీవీ అనే మరో కొత్త వైరస్ కలకలం రేపుతున్న విషయం తెలిసిందే.